28-7Pg1exHMNWJQE.qxd:28-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 179 పేజీలు: 12 వెల: 8.00

హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు

రాష్ట్రానికి ఐపిఎస్‌లు 174కు పెంపు

2లో

## పోలవరం మొదటి దశకు
# రూ.12,500కోట్లు ఇవ్వండి

నీతి ఆయోగ్ సమావేశంలో కోరిన సిఎం చంద్రబాబు

అన్ని శాఖల్లోను గత ఐదేళ్లలో ఎంతో వెనుకబడిన రాష్ట్రం

కేంద్రజలశక్తిమంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ


శనివారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు మొదటి దశ నిర్మాణానికి రూ.12,500కోట్లు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కోరారు. పోలవరం ప్రాజెక్ట్ నూతన డయాఫ్రం వాల్ నిర్మాణానికి అనుమతినివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించి ఏపీ మంత్రిమండలి చేసిన తీర్మానాన్ని ఆయన నీతి ఆయోగ్ సమావేశంలో కేంద్రం దృష్టికి తీసుకని వచ్చారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నీతి ఆయోగ్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన శనివారం తొమ్మిదవ నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం అయింది. రాష్ట్ర పతిభవన్ లోని కల్చరల్ సెంటర్ లో సమావేశం అయింది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు వికసిత్ 2047 అజెండాగా జరిగే నీతి అయోగ్ భేటీలో ఏపీ అభివృద్ధిపై ప్రస్తావించారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికసిత్ ఏపీ 2047లో ని అంశాలను నీతి అయోగ్ భేటీలో ప్రస్తావించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్యసాధనకు అమరావతి, పోలవరం >>2



## ఎపి అభివృద్ధికి రూ.50,474 కోట్లు

బడ్జెట్‌లో కేటాయించిన కేంద్రం

ప్రకాశం జిల్లాకు వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు

వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు కేంద్ర సమాచార శాఖా సహాయ మంత్రి మురుగన్ తెలిపారు. కేంద్ర ఆర్థిక ప్రణాళికపై మేధావలు, వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు కేంద్రమంత్రి మురగన్ విజయవాడ వచ్చారు. ఈ సందర్భంగా ఒక హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక ప్రణాళికలో ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి కీలకంగా నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 2040 లక్ష్యంగా బడ్జెట్ కేటాయించారన్నారు. ఆయా ప్రాంతాల్లో 8.2శాతం ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల నిబంధనలు సరళతరం చేయడంతో పాటు ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేసే దిశగా బడ్జెట్‌లో తగిన ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. తాజా బడ్జెట్‌లో ఏపీ అభివృద్ధికి రూ.50,474 కోట్లు కేటాయించారన్నారు. పోలవరం ప్రాజెక్టునను సత్వరమే పూర్తి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. విశాఖ-చెన్నయి. హైదరాబాద్-బెంగుళూరు పారిశ్రామిక కారిడార్‌లకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. ప్రతిష్టాత్మక పూర్వోదయ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. దీని >>2


వేలేరుపాడు మండలంలో వరద బాధితులకు సహాయం అందిస్తున్న మంత్రులు


చింతూరు ప్రాంతంలో గోదావరి వరదలో మునిగిన ఇళ్లు

# గోదావరి వరద ఉధృతం

భద్రాచలం వద్ద మూడో హెచ్చరిక, ధవళేశ్వరం వద్ద రెండవ హెచ్చరిక

ఏటిగట్లపై అధికారులు అప్రమత్తం, 9 రోజులుగా ముంపులోనే 50 గ్రామాలు

ఒడిశా, చత్తీస్‌గఢలతో తెగిన రాకపోకలు

రంగంలోకి దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలు

వరద ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

గతవారం రోజులుగా పరవళ్లు తొక్కుతున్న గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద 53 అడుగుల నీటిమట్టం రికార్డు కావడంతో మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా ప్రవహిస్తున్న నీరు భద్రాచలం పట్టణాన్ని ముంచెత్తింది. రాజమండ్రిలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 13 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువ ప్రాంతానికి వదులుతున్నారు. ప్రస్తుతం ఇక్కడ నీటి >>2

# ఒలింపిక్స్‌లో చైనా బోణీ

తొలి రోజునే రెండు 'గోల్డ్'లు

మరో నాలుగు దేశాలకు కూడా స్వర్ణాలు


గోల్డ్‌మెడల్ సాధించిన చైనా క్రీడాకారులు

**పారిస్, జులై 27:** పారిస్ ఒలింపిక్స్ పతకాల వేటలోచైనా బోణీ కొట్టింది. పది మీటర్ల ఎయిర్‌రైఫిల్‌మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో చైనా బంగారుపతకం సాధించింది. చైనాకు చెందిన షూటర్లు హువాంగ్ యుటింగ్, షెంగ్ లియావోలుగోల్డ్ మెడల్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఫైనల్ రౌండ్‌లో యుటింగ్; షెంగ్ లియావో జోడీ 16-12 స్కోరుతో దక్షిణ కొరియా జంట కెయుమ్ జిహ్యోన్, పార్క్ హజున్‌లను ఓడించి స్వర్ణ పతకం సాధించారు. ఈ క్రమం >>2

## మహిళలను వేధించే ఆకతాయిలను వదలం

కఠిన చర్యలు తీసుకుంటాం



తిరుపతి నుంచి మహిళలు, వృద్ధులు రాసిన లేఖలపై తక్షణమే స్పందించిన డి.సిఎం పవన్

**విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళకు వ్యతిరేకంగా జరిగే నేరాలకు(క్రైమ్ ఎగి నెస్ట్ విమెన్) బాధ్యులను ఎంత మాత్రం ఉపేక్షించేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఈ విషయంలో నిందితులపై చాలా కఠిన చట్టాలతో చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లలను అల్లరిపెట్టడం. వేధింపులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడే ఆకతాయి మూకల విషయంలో పోలీ సులు చాలా తీవ్రంగా స్పందించాలన్నారు. సామాజికంగా ఇబ్బందులు కలిగించే పోకిరిమూ కలను వదిలిపెడితే సహించేది లేదన్నారు. వారి ఆగడాలకు వెంటనే అడ్డకట్ట వేయాలన్నారు. ఈ విషయంలో పోలీసులు ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఇటువంటి నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తన కార్యాలయానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను, ఫిర్యా దులను శనివారం ఉదయం నుంచి పరిశీలి స్తున్నారు. తన కార్యాలయ సిబ్బందితో కలసి ఉప ముఖ్యమంత్రి స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదువుతున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటిసరఫరా పర్యా వరణం అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్య లను, ఎదురవుతున్న ఇబ్బందులను ఫిర్యాదుల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరి ష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలను సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపిస్తున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలువృద్ధులు తెలియజేసిన సమస్య పవన్ కళ్యాన్‌ని కదిలించింది. ముఠా లుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్స్ పై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, యువతలను మహిళలను వేదిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతల ఫోటోలు తీసి ఇంటర్నెట్లో ఉంచి బ్లాక్ మెయిల్ చేస్తున్నా రని మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్ళు వేసి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. సదరు యువకులు వివరాలు బైక్స్ పై వేగంగా సంచరిస్తున్న ఫోటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువ కులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని వాపోయారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్సైను సైతం వేదించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్.పి.శ్రీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్‌కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలి అన్నారు. ఆడపిల్లలను మహిళలను >>2



## నీతిఆయోగ్ నుంచి మమతా బెనర్జీ వాకౌట్

మాట్లాడుతుండగా మైక్ ఆఫ్ చేశారని నిరసన

బీహార్ సిఎం నితీశ్‌కుమార్ గైర్హాజర్

సమావేశాన్ని బహిష్కరించిన 'ఇండియా కూటమి' సిఎంలు

**న్యూఢిల్లీ,జులై 27:** ఇండియాకూటమి నుంచి ఏకైక ముఖ్యమంత్రిగా పాల్గొన్న పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నీతిఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్‌చేసారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్‌చేసారనిఆరోపిస్తూ ఆమెసమావేశంనుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపించారని రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంబించగానే వారు నా మైక్ ఆపేసారని నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారని, ఎందుకు వివక్ష చూపిస్తున్నారని తానుప్రశ్నించానని మమతా బయటకు వచ్చిన తర్వాత మాట్లాడారు. విపక్షాలనుంచి హాజరయింది తానొక్కరినేనని, తననుకూడా మాట్లాడకుండా వారు ఆపేసారని మిగతా సభ్యుల మాదిరిగానే నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమేనని మమతా ఆరోపించారు. ఇతర సభ్యులు 20 నుంచి 25 నిమిషాలవరకూ మాట్లాడారని తనను మాత్రం మాట్లాడనీయలేదని అన్నారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందకే వస్తుందని భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై బిజెపి స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్‌చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదిక చేసుకున్నారని అన్నారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారంనీతి ఆయోగ్ సమావేశం నిర్వహించారు. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగినీ సమావేశంలో రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్ >>2

## కేంద్ర, రాష్ట్రాల సమష్టికృషితోనే 'వికసిత్ భారత్: ప్రధాని 5లో



## విజయవాడ ఎయిర్‌పోర్టుకు ఎన్టీఆర్ పేరు

ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని ప్రాంత మహా నగరమైన విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఈ విషయాన్ని పౌరవిమానశాఖా సహాయ మంత్రి మురళీధర్ మొహొల్ లోక్‌సభలో వెల్లడించారు, ఈ సమాచారాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(నాని) కార్యాలయం వెల్లడించింది. విజయవాడ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడంతో పాటు రాష్ట్రంలోని మరో రెండు ఎయిర్‌పోర్లుకు పేర్లను సూచిస్తూ ఏపీ ప్రభుత్వం పంపిందని మురళీధర్ మొహొల్ వెల్లడించారు. తిరుపతిలలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీ వెంకటేశ్వర పోయిర్‌పోర్టు పేరును ప్రతిపాదించింది. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు ఉయ్యలవాడ నరసింహారెడ్డి పేరును ప్రభుత్వం సూచించిందని తెలిపారు. విజయవాడ విమానాశ్రయానికి సుదీర్ఘ కాలం నుంచి ఎన్టీఆర్ పేరు పెట్టాలనే ప్రతిపాదన ఉంది. అయితే అది కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో మరో పర్యాయం విజయవాడ విమానాశ్రయానికి ఎన్టీఆర్ పేరు పెట్టలనే ప్రతిపాదన లోక్‌సభలో ప్రస్తావనకు వచ్చింది. విజయవాడ(గన్నవరం) విమానాశ్రయం అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. పలు దేశాలకు ఇక్కడ నుంచి విమానసర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.



## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

అధికారికంగా వెల్లడి

ట్రంప్‌పై తప్పక గెలుస్తానంటూ ధీమా

**వాషింగ్టన్, జులై 27:** డెమోక్రటిక్ పార్టీ నుంచి అమెరికా అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్ పోటీ ఖరారైంది. ఈ మేరకు తన అభ్యర్థిత్వాన్ని ఆమె 'ఎక్స్'లో అధికారికంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తుపై సంతకం చేసినట్లు ప్రకటన చేశారు. అన్ని ఓట్లూ పొందేందుకు కృషి చేస్తానని, నవంబరులో ప్రజాబలంతో నడుస్తున్న ప్రచారమే గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల అధ్యక్ష రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కమలాహారిస్ వివిధ పక్షాల మద్దతు కూడగట్టి పోటీలో నిలబడ్డారు. ఇక మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతులు సైతం హారిస్ మద్దతు ప్రకటించారు. అమెరికాకు ఆమె అద్భుతమైన అధ్యక్షు >>2

28-7pg2exHMNWJQE.qxd:28-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో జరిగిన నీతిఆయోగ్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

## నీతిఆయోగ్ నుంచి మమతా బెనర్జీ వాకౌట్

>> గవర్నర్లు, కేంద్ర మంత్రులతోపాటు నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన చర్యలే ఈ భేటీకి ప్రధాన అజెండా. విపక్ష పార్టీలకు చెందిన పలువురు సీఎంలు బాయ్‌కాట్‌చేయగా మమత మాత్రం హాజరయ్యారు. మరోవైపు ఎన్డీయేలో కీలకభాగస్వామి అయిన జెడియు అగ్రనేత బీహార్‌సీఎం నితీశ్‌కుమార్ కూడా ఈసమావేశానికి గైర్హాజరయ్యారు. తనకు బదులుగా డిప్యూటీ సిఎంలను పంపించారు. తన గైర్హాజరుకు గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. అయితే మమతాబెనర్జీ మాట్లాడుతున్న సమయంలో గడియారం టైమ్ అయిపోయిందని సూచిస్తోందని మైక్ తనంతతానే ఆఫ్ అయిపోయిందని మైక్ కట్‌చేసారనడం అర్థరహితమని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. తొమ్మిదవ నీతి ఆయోగ్ సమావేశానికి పలువురు విపక్ష పార్టీలకు చెందిన సీఎంలు బాయ్‌కాట్ చేస్తున్నట్లుప్రకటించారు. తొలుత తమిళనాడు సీఎం ఎంకెస్టాలిన్ బాయ్‌కాట్ ప్రస్తావన తీసుకురాగా తర్వాత హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్‌సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్దరామయ్యలు కూడా అదే దారిలో నడిచారు. ఇక ఆమ్ ఆద్మీపార్టీ పంజాబ్ సీఎం భగవంత్‌మాన్; జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, కేరళ సీఎం పినరయి విజయన్‌లు కూడా ఈ సమావేశానికి హాజరు కావడంలేదని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## అమెరికా అధ్యక్ష బరిలో కమలా హారిస్

>> రాలు అవుతారని ఒబామా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఒబామా, ఆయన సతీమణి మిషెల్. హారిస్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఒక వీడియో విడుదల చేశారు. నవంబరులో జరిగే ఎన్నికల్లో ట్రంప్‌ను ఓడించడానికి చేయగలిగినంత సహాయాన్ని చేస్తామని, ఈ పదవికి ఆమె అర్హురాలని తెలిపారు. తొలుత హారిస్‌కు ఒబామా మద్దతు ప్రకటించకపోవడంతో ఆయన ఆమె అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం జరిగింది.అయితే, ఒబామా దంపతుల మద్దతుతో ఆ ప్రచారానికి చెక్ పడినట్లయింది. మరోవైపు రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే.


## హత్యాయత్నం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అరెస్ట్



**తిరుపతి, జూలై 27 ప్రభాతవార్త:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తుడ మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని తిరుపతి పోలీసులు బెంగళూరులో అరెస్టు చేసినట్లు సమాచారం. మోహిత్‌రెడ్డి విదేశాలకు వెళుతున్న సమయంలో బెంగళూరు విమానాశ్రయ ఎమిగ్రేషన్ అధికారులు పోలీసులకు సమాచారమివ్వడంతో మోహిత్‌రెడ్డిని తిరుపతి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల అనంతరం శ్రీపద్మావతి విశ్వవి ద్యాలయంలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు వెళ్లిన టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అనుచరులు దాడిచేసిన సంగతి తెలిసిందే. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని 307 ఎస్ కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు విశ్వసనీయం సమాచారం.

# గోదావరి వరద ఉధృతం

>> మట్టం 13.90 అడుగులుగా నమోదైంది. ఇది క్రమంగా పెరుగుతూ ఉండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఇప్పటికే చింతూరు పరిధిలోని శబరి నది పొంగి ప్రవహిస్తుండటంతో అనేక గ్రామాలు ముంపులోనే ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం నుంచి వస్తున్న ప్రవాహం పలు గ్రామాలను ముంచెత్తింది. సుమారు 45 గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో లంకగ్రామాలు వరదపోటుకు గురయ్యాయి. ఏలూరు జిల్లాలో మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు, నిమ్మలనాయుడు, కొలను పార్థసారధిలతో వరద ప్రాంతాల్లో పర్యటించారు. దువ్వ ప్రాంతంలో నీట మునిగిన పంట చేలను మంత్రులు పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. విశాఖ, తూర్పుగోదావరి ఏజన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. అనేక ప్రాంతాల్లో రహదారులపై నుంచి నీరు ప్రవహిస్తోంది. మారుమూల ప్రాంతాలకు తిరిగే ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. బొబ్బర్లంక జలాశయానికి రికార్డు స్థాయిలో నీరు చేరడంతో ఏ క్షణంలోనైనా ఏటిగట్టుకు గండిపడే ప్రమాదం పొంచి ఉందని అధికారులు ప్రకటించారు. గట్టు బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో ఇసుక బస్తాలను ముందు జాగ్రత్తగా వేసి ఉంచారు. ఈ ప్రాంతంలోని లోతట్టు గ్రామ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. ధౌలెశ్వరం జలాశయానికి నీటి ప్రవాహం గణనీయంగా పెరిగింది. దీంతో నాలుగు గేట్లను ఎత్తివేసి పదివేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లపై నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దిగువ పోలవరానికి సుమారు 14 లక్షల 12 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోంది. భద్రాచలం కూనవరం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి, తాలిపేరుకు రికార్డు స్థాయిలో నీరు చేరుతోంది. బూర్గం పహాడ్ రోడ్డుపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఇల్లెందు, కోయగూడెంలలో కురుస్తున్న భారీ వర్షాలకు బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఈ గనుల్లో వర్షం నీరు చేరడంతో పనులకు అంతరాయం కలిగింది. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు 13 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్ట్ పూర్తి నిల్వ సామర్థ్యం 20 టీఎంసీలు ఉండగా శనివారం సాయంత్రానికి 17 టీఎంసీల మేర నీరు చేరింది. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో ఇళ్లలోకి నీరుచేరడంతో 200 మంది పునరావాస కేంద్రాలకు తరలించారు. నంది మేడారానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నాలుగు మోటార్ల సహాయంతో గాయత్రి పంప్‌హౌస్‌కు 12 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు అధికారులు. గాయత్రి పంప్ హౌస్ నుంచి మిడ్‌మానేరుకు ఆరువేల క్యూసెక్కుల జలాలు తరలిస్తారు. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు వరద ప్రత్యేక విధుల్లో పాల్గొంటున్నారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూంలు ఏర్పాటుచేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నివారణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని. సహాయక కార్యక్రమాల్లో వారు నిమగ్నమయ్యారని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు వరద బాధిత ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించిన బాధితులకు ఆహార ఏర్పాట్లు చేస్తున్నారు. వరద ప్రభావం తగ్గే వరకు వారి స్వగ్రామాలకు వెళ్లరాదని హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా కోనసీమ ప్రాంతంలోని లంక గ్రామాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఇక్కడ పలు గ్రామాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. పడవలను ఏర్పాటుచేసి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగే పరిస్థితి ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రెవెన్యూ, నీటిపారుదల, భారీ నీటి ప్రాజెక్టులు, పంచాయితీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తం అయ్యారు. ముఖ్యంగా ఏటి గట్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.



శనివారం ఉండవల్లిలో గండికోట కార్తీకకు చెక్కును అందజేస్తున్న మంత్రి నారా లోకేష్

## చదువుల తల్లికి మంత్రి లోకేష్ ఆర్థికసాయం
### వ్యక్తిగత నిధుల నుంచి ట్యూషన్‌ఫీజు అందజేత

**ఒంగోలు - ప్రభాతవార్త ప్రతినిధి**

లోకేషన్నా కష్టాల్లో ఉన్నానని అంటే చాలు ... క్షణం ఆలోచించకుండా ఆపన్న హస్తం అందించే పెద్దమనసు యువనేత నారా లోకేష్‌ను కోట్లాది మంది ప్రజలకు ఆత్మబంధువుగా మార్చింది. అధికార పరిధిలో ఉన్నా,లేకపోయినా తమ వంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. రాష్ట్ర విద్యా,ఐటిశాఖల మంత్రి నారాలోకేష్ ప్రజాదర్బార్ ద్వారా తమ వద్దకు వస్తున్న వారికి అవకాశమున్న మేర చేయూతనిస్తూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన గండికోట కార్తీక ఉజె ్బకిస్థాన్‌లోని తాష్కెంట్ మెడికల్ అకాడమీలో మెడిసిన్ జనరల్ ప్రాక్టీషనర్ (పిజిపియన్) 4 వ సంవత్సరం చదువుతోంది. గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనల కారణంగా కార్తీకకు విదేశీ విద్య ద్వారా ఎటువంటి సాయం అందలేదు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తమ బిడ్డ చదువుకు సాయం అందించాల్సిగా ఇటీవల కార్తీక తండ్రి శ్రీనివాసరావు ప్రజా దర్బార్‌లో వినతిపత్రం అందించారు. వెంటనే సంబంధిత విద్యార్థిని వివరాలు తెలుసుకోవాల్సిందిగా లోకేష్ వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఈ ఏడాది ఆగస్టు 14వ తేదీ కల్లా కార్తీక 4వ సంవత్సరం ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాల్సి ఉంది. విదేశీ విద్య పథకానికి ఇంకా కొత్త గైడ్‌లెన్స్ తయారు కాకపోవడంతో ప్రభుత్వం ద్వారా లోకేష్ స్పందిస్తూ కార్తీక ట్యూషన్ ఫీజుకు అవసరమైన రూ.1.43 లక్షలను సొంత నిధుల నుంచి సమకూర్చాల్సిందిగా వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన చెక్కును మంత్రి లోకేష్ శుక్రవారం సాయంత్రం ఉండవల్లి నివాసంలో కార్తీకకు అందజేశారు. తొలుత ట్యూషన్ ఫీజు చెల్లించి కళాశాలకు వెళ్లాలని,విదేశీవిద్య పథకానికి నూతన గైడ్‌లైన్స్ రూపొందిచాక ప్రభుత్వం ద్వారా సాయం అందించే అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. దీంతో మెడిసిన్ విద్యార్థిని కార్తీక ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నిబంధనలు అంగీకరించపోయినా మనసు ఉంటే మార్గం లేకపోదని నిరూపించారు.

# ఎపి అభివృద్ధికి రూ.50,474 కోట్లు

>> వల్ల ఝార్ఖండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు ఉన్న తూర్పుతీర ప్రాంతాన్ని దేశానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామన్నారు. ఏపీలోని రాయల సీమ. ఉత్తరాంధ్రతోపాటు ప్రకాశం జిల్లాను కుడా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించామన్నారు.ఆయా ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. దేశంలో రోయ్యల ఎగుమతిలో 60శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉందన్నారు.బ్రీడింగ్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వ్యవసాయంలో విభిన్న పంటల పెంపకం కోసం పరిశోధనలు చేసేందుకు వీలుగా నిధులు కేటాయిస్తామన్నారు.

# రూ.12,500కోట్లు ఇవ్వండి

>> ప్రాజెక్టులు ఏవిధంగా ఉపకరిస్తాయో చెప్పారు. ఏపీలో ప్రైమరీ సెక్టార్ పరిధిలోకి వచ్చే వ్యవసాయం, ఆక్వా రంగాలకున్న అవకాశాలను నీతి అయోగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి.ప్రస్తావించారు.జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేపట్టనున్న ప్రణాళికలను నీతి అయోగ్ సమావేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవల రంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను నీతి అయోగ్ భేటీలో వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ విషయాలపై సీఎం చంద్రబాబుతో సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు నీతి అయోగ్ సీఈవో సుబ్రమణ్యం సీఎం చంద్రబాబును ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు సమావేశంలో పాల్గొనే సందర్భంలో మాట్లాడారు.రాష్ట్రానికి చెందిన పలు విషయాలు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు దాదాపు గంట పాటు సమావేశమయ్యారు. పోలవరం ప్రాజెక్టు కీలకంగా వారి మధ్య బేటీ కొనసాగింది. దయాఫ్రం వాల్‌తో పాటు ఇతర ప్రతిపాదనలుకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సినవే వచ్చాయన్నారు.తామేదో ప్రత్యేకం నిధులు ఇచ్చినట్లు కొందరు రాజకీయం చేస్తున్నారని అభియోగించారు. విభజన చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. విభజనకంటే గత అయిదేళ్లలో రాష్ట్రం ఎక్కువ నష్టపోయిందని తెలిపారు. స్వచ్ఛ భారత్, జల్‌జీవన్ మిషన్ పథకాల్లో గత అయిదేళ్ళలో రాష్ట్రం అనేక రాష్ట్రాల కంటే ఎక్కువ వెనుకబడిం దన్నారు.ఏ మంత్రిత్వశాఖ దగ్గరకు వెళ్ళినా రాష్ట్రం వెనుకబడిన గణాంకాలనే ఎక్కువచూపిస్తున్నారన్నారు. అమరావతి,పోలవరం విషయంలో కేంద్రం సహాయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 601648
2nd Prize Rs.7000/- 29847
3rd Prize Rs.3500/-
10592 29592 30246 45228 45384
47894 62443 64865 78210 91702
4th Prize Rs.200/-
0402 0809 3161 3484 3878
4977 5450 6254 8246 8744
5th Prize Rs.100/-
0010 1869 3174 3524 4372
4460 7182 7306 8332 8527
6th Prize Rs.50/-
0118 1654 3652 6041 7100 8365
0130 1892 3807 6126 7141 8490
0188 2016 3837 6167 7275 8516
0321 2066 3853 6196 7378 8529
0335 2125 3945 6212 7422 8575
0447 2141 4149 6273 7561 8656
0610 2208 4373 6303 7638 8771
0683 2323 4525 6447 7765 8778
0811 2393 5101 6501 7803 8797
0968 2526 5459 6595 7857 9221
0974 2594 5495 6606 7892 9256
1252 2724 5510 6620 7911 9292
1257 2841 5611 6678 8146 9894
1411 2943 5702 6882 8164 9931
1497 2959 5741 6975 8171 9960
1599 3507 5823 6992 8184
1632 3584 5868 7065 8208

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 127314
2nd Prize Rs.7000/- 36428
3rd Prize Rs.3500/-
08043 20453 20739 29888 34443
34751 43416 56222 88052 92985
4th Prize Rs.200/-
1699 1712 3135 4377 4645
6323 6476 7637 7708 9621
5th Prize Rs.100/-
0419 0717 3101 3945 4573
5161 5569 7127 8597 9184
6th Prize Rs.50/-
0013 2376 4965 6252 7869 8966
0186 2537 5004 6301 7897 9009
0537 2979 5125 6391 7907 9040
0561 3023 5151 6392 8004 9055
0591 3034 5306 6567 8029 9073
0710 3103 5371 6593 8100 9116
0780 3170 5452 6621 8135 9129
0928 3182 5498 6849 8269 9321
1031 3344 5513 6915 8301 9490
1449 3451 5580 7303 8317 9495
1472 3848 5633 7377 8383 9561
1616 4030 5700 7417 8472 9749
1691 4222 5758 7503 8579 9807
1833 4487 6025 7546 8605 9839
1885 4571 6087 7556 8628 9927
1966 4746 6224 7657 8671
2267 4958 6248 7676 8768

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 826603
2nd Prize Rs.7000/- 43316
3rd Prize Rs.3500/-
06107 07761 11515 29674 37322
38564 40183 43936 44945 59929
4th Prize Rs.200/-
0674 3228 3396 6723 7252
7356 7384 8750 9061 9395
5th Prize Rs.100/-
0854 0975 1222 3842 4538
5581 6064 8757 9129 9503
6th Prize Rs.50/-
0098 1859 3676 5520 7106 8667
0140 1942 3686 5569 7138 8780
0222 1948 3848 5574 7271 8959
0236 1956 4100 5617 7318 8982
0376 2068 4779 5677 7382 9017
0612 2071 4902 5699 7471 9098
0789 2176 4905 5773 7495 9119
0870 2288 4969 5808 7545 9254
1106 2570 4999 6324 7650 9420
1113 2830 5052 6385 7656 9429
1189 2967 5055 6399 7763 9552
1332 3142 5088 6418 7863 9858
1541 3360 5101 6557 8173 9951
1547 3412 5154 6592 8240 9955
1651 3635 5306 6663 8295 9994
1652 3666 5326 6926 8406
1810 3670 5345 7071 8440

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 482630
2nd Prize Rs.7000/- 67736
3rd Prize Rs.3500/-
04194 12242 24973 29953 42517
48366 57692 61599 71109 71838
4th Prize Rs.200/-
1013 2200 2365 3359 4281
4566 5512 7096 7772 9793
5th Prize Rs.100/-
0592 1634 1841 2972 3872
6194 7129 8412 8839 9562
6th Prize Rs.50/-
0013 2070 3709 5261 7194 8954
0178 2210 3736 5269 7239 9033
0258 2223 3803 5399 7321 9104
0293 2225 3979 5405 7580 9146
0435 2335 4034 5442 7587 9152
0550 2397 4137 5447 7631 9520
0572 2417 4290 5556 7788 9529
0585 2543 4378 5654 7839 9581
0961 2631 4379 5699 8192 9661
0973 2707 4634 5778 8238 9668
0986 2969 4677 5810 8263 9723
1153 3110 4715 5988 8266 9805
1268 3119 4813 6003 8499 9811
1443 3480 4859 6160 8734 9925
1519 3486 4960 6192 8781 9945
1798 3606 5041 7011 8788
1799 3625 5125 7098 8865

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 485777
2nd Prize Rs.7000/- 68457
3rd Prize Rs.3500/-
10925 13457 16949 30974 44467
59715 75579 80542 83747 87118
4th Prize Rs.200/-
1216 1922 2253 2586 4234
4441 4459 7483 8098 9083
5th Prize Rs.100/-
1826 3269 3540 5728 5966
6453 7734 8159 8589 9245
6th Prize Rs.50/-
0056 1442 2725 4771 6326 8058
0116 1579 2931 4885 6382 8187
0135 1594 3021 4911 6420 8202
0138 1595 3045 4917 6594 8214
0283 1668 3159 4963 6676 8333
0332 1723 3374 5073 6703 8429
0430 1782 3442 5703 6938 8467
0473 1902 3444 5709 7054 8662
0601 2153 3546 5735 7095 8810
0639 2242 3623 5801 7125 8896
0717 2260 3678 6077 7148 8946
0888 2379 4406 6100 7284 9051
1037 2382 4421 6143 7330 9253
1097 2435 4447 6201 7590 9354
1181 2444 4475 6214 7691 9856
1230 2446 4576 6282 7989
1350 2523 4664 6306 8021

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 754269
2nd Prize Rs.7000/- 40122
3rd Prize Rs.3500/-
01448 03497 21301 25450 27618
62864 78026 84055 93070 97057
4th Prize Rs.200/-
1983 2194 2392 2869 5470
5680 8276 8520 8953 9576
5th Prize Rs.100/-
0501 1991 4560 4711 6500
6566 6965 7024 7735 8425
6th Prize Rs.50/-
0032 1569 2904 4335 6505 8696
0104 1601 3086 4375 6701 8754
0256 1845 3209 4597 6778 8820
0381 1847 3287 4618 7124 8908
0450 1897 3336 4669 7165 8949
0544 1963 3375 4728 7267 9078
0546 1977 3381 4762 7324 9095
0616 2112 3422 4954 7369 9340
0648 2169 3532 5043 7470 9429
0720 2192 3680 5045 7582 9432
0781 2217 3720 5359 7599 9590
0878 2330 3839 5406 7613 9661
1095 2424 3853 5492 7792 9706
1124 2460 3941 5566 8513 9778
1163 2534 4002 5829 8528 9965
1330 2603 4156 6109 8666
1553 2776 4320 6456 8685

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 126905
2nd Prize Rs.7000/- 48703
3rd Prize Rs.3500/-
15228 26205 37455 48233 59534
59836 61687 72786 83962 94505
4th Prize Rs.200/-
0043 1321 1523 3953 4313
6734 6785 6932 7025 8072
5th Prize Rs.100/-
3827 4706 5385 5616 5920
6257 8232 8356 8477 9011
6th Prize Rs.50/-
0126 2094 3474 4722 6445 8234
0190 2129 3481 4753 6658 8267
0256 2321 3513 4889 6821 8328
0263 2366 3595 4918 6894 8364
0353 2487 3629 4931 6955 8559
0374 2585 3739 4936 7046 8684
0440 2611 3817 5066 7163 8847
0585 2653 3926 5140 7239 8848
0821 2962 4041 5390 7332 8958
0863 2999 4110 5494 7438 9084
0915 3049 4295 5515 7459 9284
1193 3287 4303 5534 7717 9422
1207 3328 4461 5547 7770 9643
1334 3345 4496 5912 7915 9678
1642 3434 4552 5921 8093 9946
1778 3444 4572 6136 8213
1904 3471 4720 6444 8214

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 836866
2nd Prize Rs.7000/- 69501
3rd Prize Rs.3500/-
14975 25611 36210 47367 58746
69729 71775 82144 82571 93280
4th Prize Rs.200/-
1702 2783 3417 6001 6118
6215 6589 7526 9721 9778
5th Prize Rs.100/-
0111 1186 3387 4505 4709
5987 7785 8136 8446 9985
6th Prize Rs.50/-
0058 1178 2913 5342 6780 8876
0215 1179 3298 5450 6943 9058
0346 1189 3318 5555 7052 9097
0404 1255 3597 5561 7068 9235
0410 1301 3831 5626 7497 9319
0461 1394 3978 5666 7601 9368
0478 1465 4053 5730 7675 9390
0491 1548 4078 5909 7760 9434
0536 1594 4263 5984 7880 9481
0602 1604 4279 5990 8195 9619
0679 1743 4404 6064 8304 9693
0706 2065 4425 6373 8310 9748
0784 2154 4522 6426 8353 9777
0804 2223 4537 6451 8458 9837
0815 2395 4568 6459 8468 9963
0895 2657 5192 6720 8550
0921 2749 5201 6741 8630

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 426721
2nd Prize Rs.7000/- 81876
3rd Prize Rs.3500/-
02356 02993 04760 28870 37105
52750 55570 71266 73915 81422
4th Prize Rs.200/-
0060 1364 2021 3340 4201
5069 5983 6621 7478 7577
5th Prize Rs.100/-
1115 1120 3098 3959 4918
5755 7259 7770 8584 8983
6th Prize Rs.50/-
0016 1807 3758 5311 6709 8470
0176 1845 3807 5325 6803 8490
0241 2003 3965 5326 6810 8501
0256 2051 4050 5520 6977 8551
0308 2197 4060 5523 7125 8558
0311 2231 4086 5550 7148 8723
0378 2418 4299 5600 7154 8820
1107 2507 4487 5706 7210 8883
1135 2668 4491 5711 7416 8933
1183 2759 4606 5746 7540 9016
1285 2843 4682 5834 7580 9099
1310 2921 4880 6133 7739 9416
1366 2969 4940 6260 7901 9712
1404 2991 4997 6299 8210 9826
1589 3048 5021 6404 8244 9937
1663 3212 5058 6418 8384
1697 3665 5092 6599 8457

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 757344
2nd Prize Rs.7000/- 03031
3rd Prize Rs.3500/-
10153 15661 19155 32861 45583
61554 74982 76573 77045 80413
4th Prize Rs.200/-
0150 0810 0972 3221 3648
4762 5161 7324 8219 9620
5th Prize Rs.100/-
1349 1654 5561 6440 6844
6992 7347 8195 9182 9438
6th Prize Rs.50/-
0390 1925 3486 5286 7043 8733
0405 1959 3494 5375 7064 9040
0789 2240 3589 5447 7090 9085
0808 2264 3665 5635 7092 9087
0859 2566 3931 5694 7138 9128
1107 2679 3996 5698 7151 9131
1151 2855 4062 5848 7487 9206
1162 2909 4217 5866 7686 9242
1180 3126 4269 6021 7787 9276
1203 3136 4303 6025 7980 9461
1220 3186 4316 6153 8256 9610
1233 3202 4754 6261 8335 9625
1528 3217 4902 6554 8413 9878
1537 3264 4959 6608 8436 9961
1588 3265 4975 6918 8448 9969
1638 3279 5028 6935 8452
1723 3430 5196 6984 8490

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:27/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 375677
2nd Prize Rs.1000000/- 274205
3rd Prize Rs.7000/- 93310
4th Prize Rs.3500/-
02952 11931 12785 14951 22748
60573 80362 82625 83880 87252
5th Prize Rs.200/-
0787 2326 2374 3061 3540
4750 6129 7783 7875 8135
6th Prize Rs.100/-
0957 1288 1362 2126 2694
4411 6063 6637 8227 8950
7th Prize Rs.50/-
011 142 256 319 415
541 655 771 823 947
8st Prize Rs.100000/- 375677
9st Prize Rs. 50000/- 75677
10st Prize Rs. 30000/- 5677
11st Prize Rs. 1000/- 677
12st Prize Rs. 100/- 77
13st Prize Rs. 10/- 7

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 108054
2nd Prize Rs.1000000/- 691471
3rd Prize Rs.7000/- 74787
4th Prize Rs.3500/-
18221 29903 31862 34439 52790
62010 65054 73850 91752 94998
5th Prize Rs.200/-
0276 2500 2996 3028 4338
4623 4918 5470 7786 9045
6th Prize Rs.100/-
0184 2203 2779 3316 5456
5586 5640 5644 5840 6001
7th Prize Rs.50/-
011 190 230 380 478
506 671 760 823 990
8st Prize Rs.100000/- 108054
9st Prize Rs. 50000/- 08054
10st Prize Rs. 30000/- 8054
11st Prize Rs. 1000/- 054
12st Prize Rs. 100/- 54
13st Prize Rs. 10/- 4

## రాష్ట్రానికి ఐపిఎస్‌లు 174కు పెంపు

విజయవాడ,జూలై27,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐపీఎస్ కేడర్ స్ట్రెంత్(సంఖ్య)ను కేంద్రం పెంచింది.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,జిల్లాల పెంపు ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ఐపీఎస్ కేడర్ అధికారుల సంఖ్యను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది.దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సంబంధిత ప్రతిపాదనలను పంపింది.కేంద్రం ఏపీ ప్రభుత్వ సిఫార్సులను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న 144గా ఐపీఎస్ కేడర్ స్ట్రెంత్‌ను 174కు పెంచింది. సీనియర్ డ్యూటీ పోస్టుల్లో 95 మంది ఐపీఎస్‌లను కేటాయించాలని రాష్ట్రం కోరింది. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధన మేరకు ఐపిఎస్‌లు పెంచుతూ కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. కేంద్ర డిప్యుటేషన్ రిజర్వుగా 38 మంది ఐపీఎస్‌లను కేటాయించింది. రాష్ట్రాలకు డిప్యుటేషన్ రిజర్వుగా 23 మందిని నిర్దేశించింది.దీంతో ఏపీలో ఐఎఎస్ క్యాడర్ స్ట్రేంత్ 174కు పెరిగింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంలో ఒక్కటి కన్నా ఎక్కువ పోలీసు విభాగ శాఖలను అదనపు బాధ్యతల మీద నిర్వహిస్తున్న ఐపీఎస్ అధికారులకు వెసులుబాటు కలుగుతుంది.

## ఒలింపిక్స్‌లో చైనా బోణీ

>> లో రెండోస్థానంలో నిలిచిన కెయుమ్ జిహ్యోన్; పార్క్ హాజున్ సిల్వర్ మెడల్ మూడోస్థానంతో సరిపెట్టుకున్న కజికిస్తాన్‌కు చెందిన అలెగ్జాండ్రా లీ, ఇస్లామ్ సత్‌పయేవ్‌లకు కాంశ్యపతకం దక్కాయి. మరోవైపు డైవింగ్‌లో కూడా చైనా స్వర్ణపతకం సాధించింది. కాగా ఒలింపిక్స్‌లోభారత్ ఇంకా ఏ ఒక్క ఈవెంట్‌లోనూ కూడా బోణీ కొట్టకపోగా చైనా మాత్రం రెండు స్వర్ణ పతకాలు సాధించింది.

చైనాకు రెండు స్వర్ణంరాగా బెల్జియం రెండు, జపాన్‌కు ఒకటి, కజకిస్తాన్‌ఒకటి, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్‌లు చెరొక పతకం గెలుచుకున్నాయి. మొత్తంగాచూస్తే ఆరుదేశాలకు పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు లభించాయి.

| దేశాలపేర్లు | క్రీడలపేరు | స్వర్ణం | రజతం | కాంస్యం |
|---|---|---|---|---|
| భారత్ | | 0 | 0 | |
| చైనా | (డైవింగ్, షూటింగ్) | 2 | 0 | 0 |
| బెల్జియం | (సైక్లింగ్ రోడ్) | 1 | 0 | 1 |
| జపాన్ | (జూడో) | 1 | 0 | 2 |
| కజకిస్తాన్ | (జూడో,షూటింగ్) | 1 | 0 | 1 |
| ఆస్ట్రేలియా | (సైక్లింగ్‌రోడ్) | 1 | 0 | 1 |
| ఫ్రాన్స్ | (జూడో) | 0 | 1 | 2 |
| గ్రేట్‌బ్రిటన్ | (డైవింగ్, సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| యునైటెడ్ స్టేట్స్ | (డైవింగ్,సైక్లింగ్‌రోడ్) | 0 | 1 | 1 |
| ఇటలీ | (సైక్లింగ్ రోడ్) | 0 | 1 | 0 |
| మంగోలియా | (జూడో) | 0 | 1 | 0 |
| రిపబ్లిక్ ఆఫ్ కొరియా | (షూటింగ్) | 0 | 1 | 0 |
| దక్షిణాఫ్రికా | (రగ్బీ సెవెన్స్) | 0 | 1 | 1 |
| స్పెయిన్ | (జూడో) | 0 | 0 | 1 |
| స్వీడన్ | (జూడో) | 0 | 0 | 1 |



## మహిళలను వేధించే ఆకతాయిలను వదలం

>> వేధించేవారపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు. పోలీసుల తక్షణ స్పందన . పవన్ కల్యాణ్ తెలిపిన అంశంపై తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు స్పందించి సంబంధిత డివిజన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంకటగిరి ఎన్టీఆర్ కాలనీకి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి వారిని వేదిస్తూ ఇబ్బందిపెడుతున్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. బైక్స్ పై మితిమీరిన వేగంతో ప్రమాదకరంగా సంచరిస్తూ వేదిస్తున్నవారిని పట్టుకొని కేసులు నమోదు చేసి బైండోవర్ చేశారు.

## మడ అడవుల జోలికి పోతే,కఠిన చర్యలు

మడ అడవుల విధ్వంసంపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. తీర ప్రాంత పరిరక్షణలో మడ అడవుల పాత్ర వెలకట్టలేనిది. మానవ తప్పిదాలు మడ అడవుల పాలిట శాపంగా పరిణమిస్తున్నాయి. వీటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అయితే సగటు మనిషికి మడ అడవుల ఆవశ్యకతపై అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. జీవ వైవిద్యాన్ని కాపాడుకోవడానికి మడ అడవులు అవసరం. ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 28-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి రా.7.28
అశ్విని ఉ.11.47
వర్జ్యం ఉ.9.02-10.34,
సా.9.02-10.34
దు.ఉ.సా.5.03-5.55
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నెమ్మదిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. తండ్రి నుండి ధనలాభం పొందుతతారు.

**మిథునం:** ఇంటా బయటా ఏర్పడిన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**కర్కాటకం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** - కుటుంబ సభ్యులలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. స్థిరాస్థి వృద్ధి చెందుతుంది.

**తుల :** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. పనులు నెమ్మదిగా సాగుతుంది.

**వృశ్చికం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**ధనుస్సు:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహ పరుస్తాయి. శ్రమకు తగిన ఫలితం కష్టమే.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**మీనం :** ఆకస్మిక ధనలాభం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రతి భక్తునికి సుదర్శనం:

## సత్వర దర్శన భాగ్యం కలగాలి

## అధికారులకు ఎమ్మెల్యే సూచనలు



నారదపుష్కరిణిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఇఓ, ఆలయాధికారులు, పోలీసు సిబ్బంది

**శ్రీకాళహస్తి,జూలై 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోనూ, అనుబంధ ఆలయమైన విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు నేటి నుంచి (ఆదివారం) ప్రారంభం కానున్నాయి. శాసనసభ సమావేశా ల్లోనూ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం విజయవాడలో ఉన్న శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి ఎప్పటి కప్పుడు దేవస్థానం అధికారులతో సమీక్షిస్తున్నారు. నారదపుష్కరిణిలో కొత్తగా వదలిన నీటిలో ఆలంను కలపాలని సూచించారు. మెట్లపై భక్తులు కర్పూరం వెలగించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేలాది మంది తరలివచ్చే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసు కొనుటకు ఎంఎల్ఏ ఎప్పటికప్పుడు పోలీసులకు సూచిస్తున్నారు. ఏర్పాట్లను తమ పార్టీ కార్య కర్తల ద్వారా తెలుసుకుంటున్నారు. శ్రీకాళహస్తి డివైయస్పి ఉమామహేశ్వర్‌రెడ్డి, అర్బన్ సిఐ నరసింహారావు, ఎస్ఐలు బాబుసాహెబ్, ట్రాపిక్‌కు చెందిన రియాజ్ బాషా, జనార్ధన్ నాయుడు ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవ హారించాలని భరణి, ఆడికృత్తికకు హాజరయ్యే భక్తులకు సుదర్శనం ఇతర సదుపాయాల కల్పనలో ఆలయాధికారులు తీసుకున్న ఏర్పాట్లకు సంబం ధించి సమీక్షించారు. ఆలయం కొండపై ఉండటంతో ఓ వైపు నుంచి దర్శనానికి అనుమతించటం మరో వైపు బయటకు పంపుటకు క్యూలైన్ల ఏర్పాటు చేశారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సేపు నిరీక్షిస్తారు కాబట్టి వారికి మంచినీటి సదుపాయం కల్పించాలని నిర్ణయించుకున్నారు. అలాగే క్యూలైన్లలో భక్తులకు ఎదైనా అవసరమైతే వెంటనే సెక్యూరిటి స్పందించే విధంగా రూపొందించారు. ఇక ఆడికృత్తిక సందర్భంగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలకు ఎక్కడ స్థలం కేటాయించాలనే అంశాన్ని కూడా అధికారులకు ఎంఎల్ఏ సూచిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వితరణలకు అవకాశం కల్పించాలని చర్చించారు. దర్శనం వేళలుకూడా పారదర్శకత పాటించాలని ఆలయ అర్చకునికి సూచించారు. సాధ్యమైనంత వరకు అంత రాలయ దర్శనాలకు స్వస్తి చెప్పాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా వెలసి కుమారస్వామి ఆలయంలో ప్రదాన ఉత్సవాలు భరణితో ప్రారంభమౌతుంది. ఈ నేపథ్యంలో ఆలయాధికారులు తగు జాగ్ర త్తలు తీసుకోవాలని ఎంఎల్ఏ ఎప్పటి కప్పుడు సూచిస్తున్నారు. ముఖ్యంగా దర్శనాలకు కోనేరులో స్నానాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారు. కోనేరులో నీరు లేకున్నా పంపింగ్ చేశారు. ఇది తెప్పోత్సవాలకు మాత్రమే ఉపయోగపడుతుంది. దాంతో భక్తులకు ప్రత్యేక స్నానఘట్టాల్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ట్యాంకర్లు పెట్టి డ్రమ్ము లతో నీటిని నిల్వ చేశారు. భరణి సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచే భక్తులు తరలి వస్తారని అంచనా వేసి ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం ఆడికృత్తిక సందర్భంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను పరిశీలనజరిపిన వారిలో ఇఓ ఎన్‌వివిఎస్ ఎన్‌మూర్తి, డెప్యూటి ఇవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి డిఇఇ శ్రీనివాసులురెడ్డి, స్థపతి కుమార్ ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంకు సంబంధించిన అను బంధ ఆలయాల్లో జరిగే ఉత్సవాలకు చుట్టు పక్కల ఉన్న గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తున్నారు. అయితేఇక్కడ ఉత్సవాలకు సంబంధించి ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన ప్రతి ఇఓ ప్రత్యేకంగా పర్యవేక్షించి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా జాగ్రత్తలు తీసుకునే వారు ఎప్పటికప్పుడు ఏర్పాట్లు చేసేవారు.

# జగన్ ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీభావం ప్రకటించాలి

### పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ.జూలై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో జగన్ ధర్నాకు కాంగ్రెస్ ఎందుకు సంఘీభావం ప్రకటించాలని పీసీసీఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల "ఎక్స్"(పూర్వపు ట్వీటరు)లోని తన ఖాతాలో ప్రశ్నించారు. ఆమె ఒక ట్వీట్ చేస్తూ వైకాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా ?. వ్యక్తిగత హత్యకు రాజకీయరంగు పులిమినందుకా ?, అయిదేళ్ళ పాటు భారతీయ జనతాపార్టీలో కలిసి అడు గులు వేసినందుకా ? విభజన హక్కులు, ప్రత్యే క హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా అని ప్రశ్నించారు. మణిపూర్ ఘటనపై ఇన్నాళ్ళు నోరెత్తని మీకు ఉన్నట్లుండి అక్కడి పరిస్థితులు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భారతీయ జనతా పార్టీకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్సార్ వ్యతిరేకించిన మతతత్వ భారతీయ జనతా పార్టీకే జై కొట్టారు కదా ? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉందన్నారు. అందులో జగన్ స్వలాభం తప్పా, రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు,. సిద్దం అన్న వాళ్ళకు 11 మంది బలం సరిపోలేదా, ఇప్పుడు కలిసి పోరాడదామంటున్నారని షర్మిల ఏద్దేవా చేసారు. కేంద్రం తెచ్చిన అనేక నిరంకుశ చట్టాలకు అండగా నిలిచిన జగన్‌కు కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కులేదన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు సేవాభావంతో సేవలందించండి

### - వైకుంఠం క్యూకాంప్లెక్స్ తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** "గోవింద"అంటూ తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులకు సేవాభావంతో సేవ లందించి, వారి మొఖంలో ఆనందం చూసినపుడే మన సేవలకు సంతృప్తి కలుగుతుందని టిటిడి నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చే సే భక్తులకు అదే విధంగా భగ వంతునితో సమానంగా భావించి సేవ లందిస్తున్న శ్రీవారి సేవకుల సేవలను ఆయన అభినందించారు. శనివారం ఉదయం నూతన అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన వెంకయ్యచౌదరి సాయంత్రం అధికారులతో కలసి వైకుంఠమ్ 1, 2క్యూకాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. ఇక్కడ కంపార్టుమెంట్లలో వేచివుంటున్న భక్తులకు అందుతున్న సేవలు, సౌకర్యాలను భక్తులనుండి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు అందిస్తున్న పాలు మరింత నాణ్యతతో ఉండాలని సూచించారు. తిరుమలలోని క్యూలైన్లను, నారాయణగిరి షెడ్లను, కంపార్టుమెంట్లను చౌదరి పరిశీలించారు. భక్తులు వేచి ఉండే క్యూలైన్లలో సదుపాయాలు స్వయంగా పరిశీలించారు. లగేజీ ,మొబైల్ డిపాజిట్ కౌంటర్లు, ప్రథమచికిత్స కేంద్రాలను తనిఖీ చేశారు. క్యూకాంప్లెక్స్‌లోని స్కానింగ్ సెంటర్, భక్తులకు అందుతున్న అన్నప్రసాదాలు, తాగునీరు. పాలు, పారిశుధ్యం తదితర సౌకర్యాలను పరిశీలించారు. ఆలయ పరిసరాలను, సుపథం మార్గం, తిరుమలనంబివద్ద అదనపు క్యూలైన్‌లను తనిఖీ చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి వెంట సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వివిఎస్ఒనందకిశోర్, పిఆర్ఒ నీలిమ ఉన్నారు.

## సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేయడం శుభపరిణామం

### - సిఎం, డిప్యూటి సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ ఉద్యోగులపై గత వైసిపి ప్రభుత్వం నమోదు చేసిన కేసులను ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రక టన చేయడం శుభపరిణామమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్రనాయ కులు అన్నారు. గత ప్రభుత్వ హయాం లో తీసుకువచ్చిన జిపిఎస్ చట్టాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునఃప్రవేశ పెట్టాలని తద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చినట్లువుతారన్నారు. నాలుగులక్షలమంది సిపిఎస్ ఉద్యోగులకు అండగా ప్రభుత్వం నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎస్ ఉద్యోగులపై కేసులు ఎత్తివేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల శనివారం సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చీర్లకిరణ్, వంకీ పురం పవన్, మురళి, గుంటూరురేఖ, హేమంత్, మణికంఠ, చలపతి, సునీల్‌కుమార్‌యాదవ్, ధరణికుమార్, గోపీకుమార్‌రెడ్డి, అంకయ్య, తేజస్విని, ఉష, భాను తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# బంగారు హంసపై షణ్ముఖుని దివ్యదర్శనం



బంగారు రాయంచపై షణ్ముఖుని రాజసం

**శ్రీకాళహస్తి,జూలై 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయం లోనూ, అనుబంధంగా నిర్వహిస్తున్న కుమార స్వామి ఆలయంలో జరుగుతున్న ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వల్లిదేవ సేన సమేతుడైన సుబ్రమణ్యం స్వామి షణ్ముఖుడుగా భక్తులకు తన దివ్యతేజస్సుతో దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండ పంలో రాజేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లను ఆకట్టుకునే విధంగా ముస్తాబు చేశారు. ఆలయ ఎఇఓ లోకేష్‌రెడ్డి పర్యవేక్షణలో అలంకారాలు పూర్తి చేసి హారతులిచ్చి గ్రామోత్సవానికి సాగ నంపారు. అక్కడ నుంచి ఆలయంలో ప్రదర్శ నలు జరిపి బోయిలు మోసుకుంటూ శివయ్య గోపురం, రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ బంగారు హంసవాహనంపై ప్రతిష్టించి పుర వీధుల్లో ఊరేగింపు జరిపారు. స్వామివారి గ్రామోత్సవం తేరువీధి, నెహ్రూవీధి, సినిమా వీధి, బాబూ అగ్రహారం, నగరి వీధి, బజారు వీధుల మీదుగా సాగింది. పలువురు భక్తులు దర్శించుకున్నారు. నాలుగుమాడా వీధుల్లోని ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. బంగారు హంస వాహనంపై స్వామి అమ్మవార్ల శోభకు అలంకారం ఎంతో తోడైంది. ఉత్సవంతో పాటు ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సూపరిం టెండెంట్ నాగభూషణం యాదవ్ దఫేదార్లు పర్యవేక్షించారు. ఉత్సవానికి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు వారి సిబ్బంది పర్యవేక్షించారు.

# రైల్వేప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు

### - కొత్త పిసిసిఎం పద్మజను కలిసిన ఎంప్లాయిూస్ సంఘ్



రైల్వే కొత్త పిసిసిఎం పద్మజను కలిసిన ఎంప్లాయిూస్ సంఘ్ ప్రతినిధి బృందం

**గుంతకల్లు రైల్వే, జులై 27 ప్రభాతవార్త** రైల్వే ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేం దుకు తన శాయాశక్తులా కృషి చేస్తా నని దక్షిణ మధ్య రైల్వే జోన్ పిసిసి ఎంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కె.పద్మజ అన్నారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో రైల్వే ఎంప్లా యిూస్ సంఘ్ జోనల్ అధ్యక్షుడు జి.ప్రభాకర్ ఆంధ్రూ, ఎన్ఎఫ్ఐఆర్ జోనల్ కార్యదర్శి/ఎంప్లాయిూస్ సం ఘ్ జోనల్ సంయుక్త ప్రధాన కార్యదర్శి యం.భరణిభాను ప్రసాద్, రాజగోపాల్, సహాయ కార్యదర్శిలు షేక్ రవూఫ్, రుద్రారెడ్డి, రైల్ నిలయం కార్యదర్శి చంద్రశేఖర్‌లతో కూడిన ప్రతినిధి బృందం, శనివారం ఆమె కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా వారు కోవిడ్‌కు ముందు రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించాలని కోరినట్లు సమాచారం. అందుకు స్పందించిన ఆమె మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మెరుగైన సదుపాయాలను కల్పించేందుకు తన శాయాశక్తులా కృషి చేస్తానని, తమ సిబ్బంది కూడా రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనకు గట్టిగా కృషి చేయాలని, రైల్వే ఆదాయం పెంపుదలకు ప్రతి రైల్వే ఉద్యోగి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు ఎంప్లాయిూస్ సంఘ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# యాద్గీర్‌లో వందేభారత్ హాల్టింగ్ వాయిదా

**గుంతకల్లు రైల్వే, జులై 27 ప్రభాతవార్త** రాయల సీమ జిల్లాల మీదుగా బెంగుళూరు- గుల్బర్గా- బెంగుళూరుల మధ్య తిరిగే నెంబర్ 222 32/31 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సులను గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యాద్గీర్ రైల్వే స్టేషన్‌లో నిలిపేం దుకు సంబంధించిన కార్యక్రమం వాయిదా పడింది. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఎప్పటిక నుంచి హాల్టింగ్ కల్పించేది త్వరలో తెలియ జేస్తామని వారు తమ తెలిపారు.

# ఎన్నికల కమిషన్‌నే ఏమార్చిన పెద్దిరెడ్డి ఎన్నిక చెల్లదు

### - పెద్దిరెడ్డి ఆఫ్రికా వ్యాపారాలపై విచారణకు డిమాండ్

### - భారతచైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్



పుంగనూరులో విలేకరులతో మాట్లాడుతున్న బిసివై నేత బోడే రామచంద్రయాదవ్

**పుంగనూరు, జూలై 27 ప్రభాతవార్త :** భారతదేశం అత్యంత గౌరవప్రదంగా భావించే దేశ ఎన్నికల కమీషన్‌ను పుంగనూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏమార్చారని, దీనిపై వెంటనే భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారతచైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ కోరారు. ఈమేరకు ఆయన పుంగనూరులో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ పవిత్రమైన భారత ఎన్నికల వ్యవస్థకు తప్పుడు అఫిడవిట్ సమర్పించడం, తనకు చెందిన 142 ఆస్తుల సమాచారాన్ని చూపించక కమీషన్‌ను తప్పుదోవ పట్టించడానికి పెద్దిరెడ్డి ప్రయత్నించారన్నారు. దీనిపై సమగ్రమైన వివరాలు, ఖచ్చితమైన ఆధారాలతో హైకోర్టులో పిటీషన్‌దాఖలు చేయగా ఈనెల 31 విచారణ జరగబోతోందన్నారు. ఈ 142 ఆస్తులు పెద్దిరెడ్డి కుటుంబం సాగించిన భూదందాలో ఒక్కశాతం మాత్రమే ఉంటుందన్నారు. ఈ 142 ఆస్తులను చూపించక తప్పుదోవ పట్టించాలని చూసిన పెద్దిరెడ్డి ఎన్నిక చెల్లదని తీర్పురావాలన్నారు. అయితే 142 ఆస్తులలో ఏఒక్కటీ తనది కాదని పెద్దిరెడ్డి నిరూపిస్తే, తన రాజకీయ పార్టీను రద్దుచేస్తాన నని, తాను వేసిన ఈకేసు ఉపసంహరించు కుంటనన్నారు. ఇన్ని అరాచకాలు, దోపిడీలు చేసిన తరువాత కూడా జగన్ ప్రభుత్వానికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తే జగన్ కోర్టుకువెళ్ళి ప్రతిపక్ష హోదా కావాలని కోరడం సిగ్గుచేటన్నారు. వెయ్యి ఎలుకలుతిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్ళినట్లు జగన్ చిన్న సంఘటనలు అడ్డుపెట్టుకుని ఓదార్పు యాత్రాలు చేయాలనుక ోవడం విచాకర మన్నారు. జగన్ ప్రభుత్వం దాడులకు బలైపోయిన వారిని పరామ ర్శించేందుకు జగన్ జీవిత కాలం ఓదార్పు యాత్రలు చేయాలన్నారు. జరిగిన అన్యాయాలు, దౌర్జన్యాలు దోపిడీలపై చర్యలు ప్రారంభం కావాలన్నారు. చిత్తూరుతో పాటూ అనేక జిల్లాలో పెద్దిరెడ్డి పిఎల్ఆర్ కంపెనీలుచేసిన కాంట్రాక్టుపనులపై విచారణ జరగాలన్నారు. ఇదే విధంగా మీడియాలో ఆనాడు మంత్రి హోదాలో పెద్దిరెడ్డి అంగీకరించిన తన ఆఫ్రికా వ్యాపారాలపై కూడా విచారణ జరగాలని, ఆ వ్యాపారాల విషయాలు ఎందుకు అఫిడవిట్‌లో పొందు పరచలేదో న్యాయస్థానం ముందు చెప్పాలన్నారు. వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దారుణాలపై రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే గతంలో డిసిసి పదవికోసం మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి కాళ్ళుపట్టుకున్న పెద్దిరెడ్డి కుటుంబం, సిఎం కాళ్లుపట్టుకునేందుకు కూడా సిద్దపడగలరని, అంతటి స్థాయికి దిగజారుతారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలో దారుణంగా వ్యవహరించి, ఆనాటి పాలకులకు అడుగులకు మడుగులొత్తిన అధికారులకు కూటమి ప్రభుత్వం అందలమెక్కించడం, అధికమర్యాదలు ఇచ్చి మంచిపోస్టింగులు ఇవ్వడం పట్ల రాష్ట్రంలో సామాన్య ప్రజల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తల వరకు విస్తుపోతున్నారని బోడే రామచంద్రయాదవ్ ఆరోపించారు. నేటి ముఖ్యమంత్రి గతంలో అంగళ్ళులో పర్యటించి నపుడు ఆయనపై, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై దాడులకు, 307 కేసులు పెట్టిం చిన సంఘటనలకు కారణమైన ఎస్పీ గంగా ధర్‌కు మంచి మర్యాదలతో కృష్ణాజిల్లా ఎస్పీగా అవకాశం కల్పించడం ఎలా జరిగిందన్నారు.

# రాయలసీమ జిల్లాలకు మరింత ఉత్తమంగా పాస్‌పోర్ట్ సేవలు

### - తిరుపతి పాస్‌పోర్ట్ కేంద్రంలో 'పాస్‌పోర్ట్ సేవా సౌకర్యాలు పునరుద్ధరణ' : పాస్‌పోర్ట్ అధికారి శివ హర్ష



**తిరుపతిరూరల్, జూలై 27 ప్రభాతవార్త:** తిరుపతి, రాయలసీమ జిల్లాల పౌరులకు మెరుగైన ఉత్తమ పాస్‌పోర్ట్ సేవలు అందిస్తున్నట్లు ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి కె.శివ హర్ష తెలిపారు. శనివారం ఎయిర్ బై పాస్ రోడ్డులోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాంతీయ పాస్‌పోర్ట్ విజయవాడ, రాయలసీమ జిల్లాలను కవర్ చేస్తూ, తిరుపతి రీజియన్ పాస్‌పోర్ట్ సేవల డెలవరీలో గణనీయమైన మెరుగుదలను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మెరుగుదలతో పాస్‌పోర్ట్ ధరఖాస్తుదారులకు మరింత సమర్థవంతమైన, అనుకూలమైన పౌర-స్నేహపూర్వక అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. స్ట్రీమ్‌లైన్డ్ ప్రాసెసింగ్ కోసం విజయవాడ నుంచి కేంద్రీకృత పరిపాలన దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విజయవాడలో టర్న్ అరౌండ్ టైమ్‌లను తగ్గించి పాస్‌పోర్ట్‌ల ప్రింటింగ్ జరుగుతుందని, తిరుపతిలోని పాస్‌పోర్ట్ సేవా కేంద్రంలో సౌకర్యాలను పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి, రాయలసీమ పౌరులకు అసాధారణమైన మెరుగైన పాస్‌పోర్ట్ సేవలను సకాలంలో అందించటానికి తమవంతు సహకారం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ పోలీసు తపాలాశాఖలతో పాటు మా సర్వీస్ ప్రొవైడర్ ఎం/ఎస్ టిసిఎస్‌లు సమర్ధవంతమైన సేవలను అంది స్తున్నాయని సంతోషాన్ని వ్యక్త పరిచారు. 2023-24 సంవత్సరానికి గాను పౌరులకు అసాధారణ, ఉత్తమ సేవలను అందించినందుకు గాను జూన్ 2024లో విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి "ఉత్తమ అవార్డు ప్రదానం" చేసిందని తెలిపారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 27, (ప్రభాతవార్త) :** మండలంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. అనధికారికంగా నిల్వ ఉంచిన ఎరువులు పురుగు మందులు సీజ్ చేశారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్పై జగన్నాథరెడ్డి, ఏఓ భార్గవ మహేష్ ఈ దాడులు నిర్వహించారు. చిన కొండేపూడి సిద్ధి వినాయక ఎంటర్‌ప్రైజెస్ దుకాణంలో తనిఖీ చేయగా రికార్డులలో నమోదు చేయకుండా నిల్వ ఉంచిన రూ.72వేల రూపాయల

విలువైన 20 20:0:13 ఎరువును, వ్యవసాయ శాఖ అనుమతి లేకుండా నిల్వ ఉంచిన 682.5 కిలోల ఒక రకం, 610 లీటర్ల మరో రకం పురుగు మందులు 11 లక్షల విలువైనవి సీజ్ చేశారు. అమ్మకాలు 15 రోజుల పాటు నిలుపుదల చేశారు. ఈ తనిఖీల్లో పీసీలు వలీ, లోవరాజు, వీరబాబు, మండల ఏఓ, వివిఏలు పాల్గొన్నారు.

# సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదుల వెల్లువ

### - అర్జీల పరిష్కారానికి డిప్యూటి సిఎం చర్యలు



అర్జీలు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

**అమరావతి, జూలై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చి న అర్జీలను, ఫిర్యాదులను శనవారం ఉదయం నుంచి పరిశీలంచారు. తన కార్యాలయ సిబ్బందితో కలిసి డిప్యూటీ సిఎం స్వయంగా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను తీసుకొచ్చారు. తన శాఖల పరిధిలోని ప్రతి అంశాన్ని అధికారులతో మాట్లాడి నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ 6వ వార్డు, ఫస్ట్‌లైన్ నుంచి మహిలలు, వృద్ధులు తెలియజేసిన సమస్య డిప్యూటీ సిఎం పవన్‌ను కదిలిచింది., ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైకులపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ, విద్యార్థినులను,, యువతులను, మహిలలను వేధిస్తున్నారని, వృద్ధులను భయపెడతున్నారని లేఖ రాశారు. అదేవిధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో ఉంచి, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, మద్యంతాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టటం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు. సదరు యువకులు వివరాలు, బైక్స్‌పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నెంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జతచేశారు. ఆ యువకులను పట్టుకుని హెచ్చరిస్తే, ప్రమాద రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని వాపోయారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. డిప్యూటీ సిఎం పవన్ వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. ఆడపిల్లలను, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు.

# భక్తులకు స్నేహపూర్వక సేవలు - సౌకర్యాలపై అభిప్రాయసేకరణ

### - టిటిడి నూతన అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకయ్యచౌదరి

**తిరుమల,జులై 27ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం నలుమూలల నుండి వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ప్రతిరోజూ లక్షలాదిగా విచ్చేస్తున్న భక్తులకు స్నేహపూర్వక సేవలందిస్తానని టిటిడి నూతన అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. తిరుమల తిరుపతిదేవస్థానమ్ తిరుమలలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అభిప్రాయసేకరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రసిద్ధ హిందూ దేవాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ సంప్రదాయాన్ని కాపాడేందుకు, భక్తులకు అంకిత భావంతో సేవలందించేందుకు తగని శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో స్వామివారి చెంత సేవకుడుగా బాధ్యతలు నిర్వహించే అవకాశం కలిగిందని, ఇది నా అదృష్టంగా భావిస్తున్నానని చౌదరి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. టిటిడిలోని అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు నూతన అదనపు ఇఒగా నియమితులైన వెంకయ్యచౌదరి శ్రీవారికి తలనీలాలు సమర్పించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రసాంప్రదా యాన్ని పాటిస్తూ వరాహస్వామిని దర్శించుకున్నారు. ఆనంతరం శ్రీవారి ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తం భానికి మొక్కారు. ఆనంద నిలయం లోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వం స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగ నాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు, టిటిడి అగరబత్తులు, గో ఉత్పత్తులను అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహుకరించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి భక్తుల్లో భగవంతుడిని చూస్తూ స్వామివారి సేవకుడిగా తనవంతు పనిచేస్తానని నూతన అదనపు ఇఒగా నియమితులైన చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. అదనపు ఇఒగా ఆయన ఆలయంలోని రంగనాయకుల మండపంలో బాధ్యతలు చేపట్టారు. సాంప్రదా యంగా ఆయన సంప్రదాయదుస్తులు ధరించి స్వామివారి చెంత బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, వివిఎస్ఒనందకిశోర్ ,పిఆర్ఒ నీలిమ, టిటిడి ఉద్యోగుల సంఘం నాయకులు ఉన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేదల సంక్షేమం, వ్యవసాయానికి, హైదరాబాద్ నగరాభివృద్ధికి అగ్రతాంబూలంఇచ్చింది. 2024-25 సంవత్సరానికి రూ.2.91 లక్షలకోట్ల బడ్జెట్‌ను ఆర్థికమంత్రి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ఈ నెల 25వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. సంక్షేమ, వ్యవసాయ రంగాలకే 1.10లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించి తమప్రాధమ్యాలను చాటింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ పథకాలకు రూ.63వేల ఓట్లు కేటాయించడంద్వారా సంక్షేమం, అభివృద్ధే తమలక్ష్యమని ప్రభుత్వం వివరించింది. ఇక ఎన్నికల్లో రైతులకుఇచ్చిన భరోసాప్రకారం వ్యవసాయరంగానికి భారీగా నిధులుకేటాయించింది. ఆరుగ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపును సర్కార్‌ప్రాధాన్యత అంశంగా చేపట్టింది. వీటికే ప్రత్యేకంగా రూ.47,167కోట్లను ఇవ్వడం ఇందుకు నిదర్శనం, రాష్ట్ర ఆదాయానికి కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపైనా శ్రద్ధచూపుతూరూ.10వేలకోట్లను ప్రత్యేకించింది. రోడ్లు, విద్యుత్ వంటి మౌలికసదుపాయాల అభివృద్ధికి కొత్తపాలసీలు తీసుకురానున్నట్లుప్రభుత్వం స్పష్టంచేసింది. 'ఏ పనైనా జరిగేవరకు అది అసాధ్యంగానే గోచరిస్తుంది' అనినెల్సన్ మండేలా చెప్పిన మాటరాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వ రుణమాఫీకి అక్షరాలా వర్తిస్తాయి. ఏదోఅరకొరగా కాకుండా సంకల్పబలంతో ఒకేసారి రూ. 31వేల కోట్ల మేర రైతుల రుణాలనుమాఫీ చేస్తున్నామని భట్టివిక్రమార్క వెల్లడించారు. 'కేవలం సంపదవల్ల మాత్రమే సమర్థతరాదు, కానీ సమర్థతవల్లవచ్చే సంపద, మిగతా విషయాలు సంతృప్తిని కలిగిస్తాయి' అనిసోక్రటీస్ చెప్పినవిధంగా రాష్ట్రంలో అన్ని రంగాల సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రయత్నాలుచేస్తున్నామని డిప్యూటీ సిఎంతన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రెండులక్షల తొంభైఒకవేలకోట్ల బడ్జెట్‌ప్రతిపాదనలు కీలకంగామారనున్నాయి.

# కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సంక్షేమానికే పెద్దపీట

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

కేంద్ర, రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్‌ల ప్రతిపాదనలలో సంక్షేమ, అభివృద్ధిలకే పెద్దపీఠ వేశారు. వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా మోడీసర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో మూడో విడత ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో నవ సూత్రావళిని ఆవిష్కరించింది. ఉద్యోగ, ఉపాధి కల్పన నేటి లక్ష్యమని ఉద్ఘాటించింది. తొమ్మిది ప్రాధాన్యాంశాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా అన్నివర్గాల ప్రజలకు విస్తృత అవకాశాలు కల్పిస్తామని ప్రకటించింది. ఈ మేరకు 48.2లక్షల కోట్ల అంచనాలతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి వార్షిక పద్దును ఈనెల 23న కేంద్రం పార్లమెంటుకు సమర్పించింది. మూడో విడత మోదీ సర్కార్ లక్ష్యాలను వివరిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడోసారి వార్షిక పద్దును ప్రవేశపెట్టిన ఆమె వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ వార్షిక బడ్జెట్‌లో రెవెన్యూరాబడులు 31.3లక్షల కోట్లుగా పేర్కొన్న ఆర్థిక మంత్రి మూలధన రాబడులను రూ.16.9లక్షల కోట్లుగా వివరించారు. రెవెన్యూ వ్యయాన్ని రూ.37.1లక్షల కోట్లుగా వివరించారు. మూలధన వ్యయం రూ.15లక్షలు కోట్లు అని పేర్కొన్నారు. రెవెన్యూలోటు జీడీపీలో 4.9శాతంగా ఉంటుందని వివరించారు. బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణరంగానికి రూ.4,54,773 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయ రంగంలోఉత్పాదకత, ఉద్యోగకల్పన-నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను భారీగా పెంచేందుకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు. వచ్చేఐదేళ్లలో సుమారు నాలుగు కోట్ల ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించిన మంత్రి సామాజిక న్యాయాన్ని, బలోపేతం చేసేందుకు పలు చర్యలను ప్రతిపాదించారు. వచ్చే ఐదేళ్లలో దేశంలోని పేద, మధ్యతరగతి వర్గాల అర్బన్ హౌసింగ్‌కు ఆర్థిక చేయూత అందించేందుకు రూ.2.2లక్షల కోట్లప్యాకేజీని ప్రకటించారు. ఇళ్ల నిర్మాణం కోసం తీసుకునే రుణాలపై వడ్డీరాయితీని అందిస్తామని పేర్కొన్నారు. రుణ మంజూరు వ్యవస్థలు, ఎంఎస్ఎంఈ సర్వీసుల వంటి మొత్తం 7విభాగాల కోసం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రా అప్లికేషన్లను డెవలప్‌చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోందన్నారు. మహిళల పేరు మీదనే కొనే ఆస్తులపై పన్నును తగ్గిస్తామని పేర్కొన్నారు. ఇంటి అద్దెల ద్వారా వచ్చే





ఆదాయాన్ని ఇకపై 'ప్రాఫిట్స్ అండ్ గెయిన్స్ ఆఫ్ బిజినెస్ ఆర్ ప్రొఫెషన్' విభాగంలో పరిగణించరని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. వాటిని 'ఇన్‌కమ్ ఫ్రం హౌస్ ప్రాపర్టీ' అనే ప్రత్యేక విభాగంలో చేరుస్తారని వెల్లడించారు. స్థిరాస్తిని విక్రయించే వ్యక్తుల సంఖ్య దాన్ని కొనుగోలు చేసే వ్యక్తుల సంఖ్య ఆధారంగా మొత్తం లావాదేవీపై టిడిఎస్‌ను ఇకపై విధిస్తారని నిర్మల ప్రకటించారు. బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్స్ నిషేధ చట్టం-1988లోనూ కీలక సవరణలను కేంద్ర ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. బినామీదారుడిగా ఉన్నవ్యక్తి దర్యాప్తు సంస్థల ఎదుట నిజాన్ని ఒప్పుకుంటే జరిమానా, శిక్షల నుంచి మినహాయింపు కల్పించే నిబంధనను చట్టంలో చేరుస్తామని ఆమె ప్రతిపాదించారు. బినామి ఆస్తులను దర్యాప్తు సంస్థలు అటాచ్ చేసే విషయంలో హేతుబద్ధమైన కాల పరిమితిని కూడా కొత్తగా నిర్దేశించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు పెద్దపీట వేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్డీయే సర్కార్ కట్టుబడి ఉందని పేర్కొంటూ ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు ప్రకటించారు. అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు విడుదల చేస్తామని



మంత్రి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ఏపీ ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇక, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు విడుదల చేస్తామని తెలిపారు. విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగుళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు కేటాయించామని వివరించారు. బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు జరిపి, తెలంగాణపై వివక్ష చూపించారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏపీకి ఎందుకు ఇచ్చారని మేం అడగం, తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు? అని మాత్రమే అడుగుతున్నామన్నారు. పోలవరా నికి నిధులు ఇచ్చినట్లే పాలమూరు ప్రాజెక్టుకు ఎందుకు ఇవ్వరో చెప్పాలన్నారు. ఇప్పటికే 18సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రి, హోంశాఖమంత్రి, ఇతర కేంద్ర మంత్రులను, ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి అన్యా యమే చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నిర్ణయం వల్లే మోడీ ప్రధాని అయ్యారని, 35శాతం ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన ప్రజల పట్ల కృతజ్ఞత చూపించలేదని దుయ్యబట్టారు. కేవలం కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్ ఉందని, సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అనేది బోగస్ నినాదంగా మార్చారని ధ్వజమెత్తారు. ఈ బడ్జెట్‌లో బిహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాల అభివృద్ధికి నిధులివ్వలేదని సిఎం విమర్శించారు. విభజనచట్టం కేవలం ఏపీకే కాదు, తెలంగాణ కూడా వర్తిస్తుందని వెల్లడించారు. ప్రధానిని మేం పెద్దన్నగా భావిస్తే, ఆయన మాత్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనేపదాన్ని కూడా ప్రస్తావన చేయలేదని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ సమాజానికి సమాధానం ఇవ్వాలి, మోడీ కేబినెట్ నుంచి తప్పుకోవాలి, మౌనంగా ఉండ టం సరికాదన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందన్న సిఎం రేవంత్.. ఇలాగే కొనసాగితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ అభివృద్ధి జరగాలని ఏపీవిభజన చట్టంలో పొందుపరచిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని సిఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపించిందనీ, రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒకటే అన్న ఫెడరల్‌స్ఫూర్తిని దెబ్బతీసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రధాని మోదీ నిధుల కేటాయింపు విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహ రిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష వైఖరికి తొలి నిరసనగా ఈనెల27న ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగనున్న నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం అంశంపై 24వ తేదీన అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. •

# ప్రై'వేటు' రగడ..

ఎ.వి.వి ప్రసాద్

కర్ణాటక

ఉద్యోగాల రగడ కర్ణాటకలో చినికి చినికి గాలివానలా మారుతోంది. ప్రైవేట్ రంగంలో కూడా కన్నడిగులకు ప్రత్యేక రిజర్వేషన్ నూరుశాతం అమలు చేయాలంటూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తాత్కాలికంగా సద్దుమణిగినా, మళ్లీదానిపై ఉవ్వెత్తున ఆందోళనలు చెలరేగుతున్నాయి. సరిగ్గా పదిరోజుల క్రితం అంటే జులై 17న కర్ణాటక కేబినెట్ ఈ నిర్ణయం తీసుకొంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో75శాతం స్థానికులకే ఇవ్వాలనీ, మేనేజ్‌మెంటు ఉద్యోగాల్లోనూ 50శాతం ఇవ్వాలనీ కేబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ పరిశ్రమల్లో సి,డి గ్రూపు ఉద్యోగాలు 100 శాతం కన్నడిగులకే తప్పనిసరి చేస్తూ కేబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని పారిశ్రామిక వర్గాలు పూర్తిగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వంపై గట్టిగానే ఒత్తిడి తెచ్చాయి. ఆ కారణంగా తీర్మానాన్ని బిల్లు రూపంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసుకొంది. అయితే ప్రభుత్వ నిర్ణయంలో మార్పులేదనీ, అమలు చేయడానికే నిర్ణయించుకొందనీ మళ్లీ వార్తలు రావడంతో గత రెండు రోజులుగా బెంగళూరు, ధార్వాడ, మరికొన్ని ప్రాంతాలలో భారీగానే ఆందోళనలు చెలరేగుతున్నాయి. ఒకవేళ అమలుచేస్తే అది ఎలా సాధ్యమవుతుందని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ప్రైవేట్ ఉద్యోగాల్లో సింహభాగం కన్నడిగులకే లభించాలంటూ డాక్టర్ సరోజినీ మహిషి గతంలో సమర్పించిన నివేదికను ప్రభుత్వం పేర్కొంటుండగా, అటువంటి విధానం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకమని పారిశ్రామిక వర్గాలు వాదిస్తున్నాయి. ఐటి కంపెనీల్లో ఈ నిబంధనను అమలు చేస్తే నాణ్యతా ప్రమాణాలు లోపిస్తాయనీ, తాము భారీగానే ఆదాయాన్ని కోల్పోవలసి వస్తుందనీ కొన్ని ఐటిసంస్థలు ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించాయి. ఇలాంటి నిర్ణయం ఇతర రాష్ట్రాలు కూడా తీసుకుంటే ఎక్కడివారు అక్కడే ఉండిపోతారనీ, అభివృద్ధి వెనక్కి వెడుతుందనీ వారు అంటున్నారు. ఈ వాదన కూడా నిజమే అని చెప్పాలి. 'స్థానికులకే ఉద్యోగాలు' అని ప్రతిరాష్ట్రం తీర్మానిస్తే ఏ రాష్ట్రం వారు ఆ రాష్ట్రంలో ఉండిపోవాల్సి వస్తుంది. ఉద్యోగాల లభ్యత రానురాను క్షీణిస్తుంది. దానివల్ల ఆ రాష్ట్రానికి, అక్కడి ప్రజలకే నష్టం కలుగుతుంది. నిబంధనను ఎవరైనా ఉల్లంఘిస్తే 25వేల దాకా జరిమానా కూడా విధిస్తామంటూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హెచ్చరించడంతో ఇది మరింత వివాదాస్పదంగా మారింది. అయితే ఈ విషయంలో సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సిఎం శివకుమార్ మధ్య కూడా భిన్నాభిప్రాయాలున్నట్లు తెలుస్తోంది. తీర్మానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సిద్ధరామయ్య భావిస్తుండగా, ప్రజల నాడిని తెలుసుకొని నడవాలంటూ శివకుమార్ బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.



సిద్ధరామయ్య

వారిద్దరి భిన్నాభిప్రాయాలు కూడా వివాదాస్పదంగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి సీటు అధిష్టించాలని భావిస్తున్న శివకుమార్ స్థానిక కోటా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండడంతో మిగిలిన రాజకీయ వర్గాలు కూడా రెండుగా చీలిపోతున్నాయి. 'మాది కన్నడ ప్రభుత్వం, కన్నడిగుల భద్రత మాకు ముఖ్యం. కన్నడిగులు కర్ణాటకలోనే ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకొన్నాం'అని సిద్ధరామయ్య ప్రకటించగా కన్నడిగుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగాలంటూ శివకుమార్ పేర్కొంటున్నారు. బయోకాన్ చీఫ్ కిరణ్ మజుందార్ మరికొందరు పారిశ్రామికవేత్తలతో కలిసి నేరుగా సిద్ధరామయ్యను కలుసుకొని చర్చలు జరిపారనీ, సిఎం పూర్తిహామీ మాత్రం ఇవ్వలేదనీ తెలుస్తోంది. టెక్ కంపెనీలకు స్థానికత కంటె ప్రతిభే ముఖ్యమని మజుందార్ సిఎంకు చెప్పారని అంటున్నారు. కర్ణాటక వ్యాప్తంగా ప్రైవేట్ ఉద్యోగాలలో ఉత్తరాది వారికే ఎక్కువ అవకాశాలు లభిస్తుండడంతో కొన్నాళ్లుగా రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయి. స్థానిక వనరులు, మౌలిక వసతులు వినియోగించుకొంటున్న ప్రైవేట్‌సంస్థలు, పరిశ్రమలు అందుకు తగినట్లుగా స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే డిమాండ్ పదేళ్లక్రితం నుంచే వినిపిస్తోంది. అయితే ఏ పార్టీ అధికారంలో ఉన్నా, అందుకు సుముఖంగా లేకపోవడంతో ఆ ఆలోచన కూడా వెనక్కి వెళ్లింది. ఈ మధ్య కొన్ని ఉత్తరాది సంస్థలు తమ ప్రాంతంవారికే ఉద్యోగాలు ఎక్కువగా ఇస్తున్నాయని వెలుగులోకి రావడంతో మెజారిటీ ప్రజల ఆలోచనకు తగినట్లుగా 'స్థానిక రిజర్వేషన్' అమలు చేయాలని సిద్ధరామయ్య ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లులో పేర్కొన్న కొన్ని అంశాలు కూడా తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. అసలు కన్నడిగులంటే ఎవరు? అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఈ విధానంపై తొలుత సిఎంకే స్పష్టత లేదనీ, అయినా బిల్లును రూపొందించారనీ కొందరు విమర్శిస్తున్నారు. కన్నడిగులు లభించకపోతే ఏం చేయాలని కూడా పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానం కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ఇప్పటికి రెండుసార్లు సమావేశమై విధానంలోని సాధకబాధకాలను కూలంకషంగా చర్చించింది. స్థానిక కన్నడ అభ్యర్థులు లభించని పక్షంలో ప్రభుత్వానికి ఆ విషయం తెలియచేసి ఉద్యోగ నియామకాలు జరపాలని ప్రభుత్వం ఆనిబంధనల్లో పేర్కొనడం సమంజసంగానే ఉంది. ఈ విధానం అమలుచేసే ముందు గతంనుంచి అమలులో ఉన్న నిబంధనలు మార్చాలని కూడా కొందరు పేర్కొంటున్నారు. కర్ణాటక ప్రభుత్వం తన తాజా ప్రతిపాదనను అమలు చేస్తే తాము కోర్టుకు వెడతామని కూడా కొన్ని సంస్థలు అంటున్నాయి. ఏదిఏమైనా సిద్ధరామయ్య తేనెతుట్టెను కదిలించినట్లే కనిపిస్తుంది. ఎవరు లోకల్? అనే ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం కూడా ఇవ్వవలసి ఉంది. కర్ణాటకలో జన్మించిన వారు మాత్రమే స్థానికులు! లేక కన్నడ భాష మాట్లాడేవారు స్థానికులా, లేక ఇంకేమైనా కొలమానాలు ఉన్నాయా? అనేది ముందు తేలవలసి ఉంది. ప్రతిభ మరుగునపడే అవకాశం ఉంది గనుక, స్థానికులకే ఉద్యోగాలివ్వాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకొంటేనే మంచిదని పిస్తుంది. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అయినా, ఇటువంటి కీలక విధానాలను ఎంతో ఆలోచించి రూపొందించడం మంచిది. •

# 'ఆక్స్‌ఫర్డ్' పై ఇమ్రాన్ ఫోకస్!

గన్ని మోహన్

పాకిస్తాన్

జైలు జీవితం గడుపుతున్న రాజకీయ వేత్త అందులోనూ మాజీ ప్రధానిగా కొనసాగిన నాయకుడు ప్రపంచంలోనే అత్యున్నత విద్యా సంస్థకు ఛాన్సలర్‌గా పోటీచేయ వచ్చా? పోటీ చేసేందుకు ఉన్న అర్హతలు పక్కనపెడితే ఆయనపై నమోదైన లెక్కలేనన్ని కేసులు ఈ ఛాన్సలర్ పదవి పోటీకి నైతిక నియమాలుగా అడ్డురావా? ఇందుకు బ్రిటన్ చట్టాలు ఏంచెపుతున్నాయి? హఠాత్తుగా జరిగిన ఈ పరిణామం వెనుక ఈ మాజీ ప్రధాని రాజకీయ వ్యూహం ఏదైనా ఉందా? అన్నఅనుమానాలు తలెత్తక మానవు. పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి పాకిస్థాన్ తెహ్రీక్ ఇఇన్‌సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సలర్ పదవికి పోటీచేస్తున్నట్లు ఆపార్టీ నేతలు ప్రకటించారు. ప్రస్తుతం పాక్‌లోని రావల్పిండి అడియాలా జైలులో అత్యంత భద్రత మధ్య జైలు జీవితం గడుపుతున్న ఇమ్రాన్‌ఖాన్ సుముఖత వ్యక్తంచేసిన వెంటనే దరఖాస్తు చేస్తామని పిటిఐ నాయకులు వెల్లడించారు. 71ఏళ్ల ఖాన్ గతఏడాది ఆగస్టు నుంచి జైలు శిక్షను అనుభవిస్తున్నారు. పాక్‌లో అల్లర్లను రెచ్చగొట్టారని, మిలిటరీ స్థావరాలపై దాడులకు ప్రేరేపించారని, తోషాఖానాకు చెందాల్సిన విలువైన బహుమతులను అతితక్కువధరకు కొనుగోలు చేసి బయటి మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవడంద్వారా అవినీతికి పాల్పడ్డారని పాకిస్థాన్ అకౌంటబిలిటీ శాఖ కేసులు నమోదుచేసి విచారణలు ప్రారంభించింది. ఇలాంటి తరహాలోనే మొత్తం 120కి పైగా ఇమ్రాన్‌పై కేసులు నమోదయి ఉన్నాయి. ఇవన్నీ విచారణ ప్రారంభిస్తే మాజీ ప్రధాని జీవితం మొత్తం జైలుకే పరిమితం అవుతుందనడంలో సందేహంలేదు. కానీ కొన్నికేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరైనా ఇతరత్రా కేసుల దృష్ట్యా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది. ఇంగ్లండ్‌లో ఉన్న ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కెబెల్ కళాశాలలోనే ఇమ్రాన్‌ఖాన్ 1972లో ఆర్థికశాస్త్రం, రాజనీతిశాస్త్రాలు అభ్యసించారు. అంతేకాకుండా 1971లో పాకిస్థాన్‌తరపున క్రికెట్‌కూడా ఆడారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ క్రికెట్ టీమ్‌కు కెప్టెన్‌గా కూడా కొనసాగారు. 2005లో ఏకంగా బ్రాడ్‌ఫోర్డ్ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా కూడా ఎంపికైన ఖాన్ 2014 వరకూ కొనసాగారు. ఇప్పుడు జైలులో ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లోనే ఇమ్రాన్ దరఖాస్తులు చేస్తారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. క్రికెట్‌రంగం నుంచి రాజకీయాల్లోకి అరంగేట్రం చేయడం ప్రత్యేక పార్టీగా పిటిఐని స్థాపించి ఎన్నికల్లో పోటీచేసి ఏకాఏకిన ప్రధానమంత్రి అయి పాక్ రాజకీయాల్లో చరిత్రసృష్టించిన రికార్డు ఇమ్రాన్‌కు ఉంది. అయితే అంతేవేగంగా ఆయన్ను క్రిమినల్ కేసులు కూడా వెంటాడాయి. అయితే ఇవేమీ అడ్డు రావని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.



ఇమ్రాన్‌ఖాన్


ఖాన్ అంతర్జాతీయ వ్యవహారాల్లో సలహాదారుగా ఉన్న సయ్యద్ జుల్ఫీ బుఖారి మాట్లాడుతూ ప్రజామోదంతోనే ఇమ్రాన్ ఖాన్ ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ ఛాన్సలర్‌పదవికి పోటీచేస్తున్నట్లు వెల్లడించారు. మొట్టమొదటిసారిగా సాంప్రదాయ పద్ధతిని వదిలి వర్సిటీ ఛాన్సలర్ పదవికి ఆన్‌లైన్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు వర్సిటీ పాలకవర్గం ముందుకువచ్చింది. ఈ ఎన్నికల్లో సాంప్రదాయంగా జరిగితే గ్రాడ్యుయేట్లు వారికి నిర్దేశించిన సాంప్రదాయ వస్త్రధారణతో హాజరుకావాల్సి ఉంటుంది. ఈవర్సిటీ ఛాన్సలర్‌షిప్ సహజంగానే విద్యావేత్తలు, రాజకీయ నాయకులు ఎక్కువమంది పోటీపడుతుంటారు. ఇప్పటి వరకూ ఆక్స్‌ఫర్డ్ ఛాన్సలర్‌గాపనిచేసిన 80ఏళ్ల లార్డ్ ప్యాటెన్ రాజీనామా చేసారు. 21 ఏళ్లపాటు ఆయన వర్సిటీఛాన్సలర్‌గా పనిచేసి వైదొలగడంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమైంది. ఇమ్రాన్‌కు పోటీగా బ్రిటన్ మాజీ ప్రధానమంత్రులు టోనీ బ్లెయిర్, బోరిస్‌జాన్సన్‌లు కూడా బరిలో నిలిచారు. ఒక స్నాతకోత్సవం నిర్వహణ ద్వారా ఇప్పటివరకూ ఎన్నికల్లో ఛాన్సలర్‌ను ఎన్నుకున్నారు. పూర్వ విద్యార్థులు, శాశ్వతసభ్యుల సమ్మేళనం, పదవీ విరమణ చేసిన సిబ్బంది వంటివారు ఈ ఎన్ని కల్లో కీలకంగా వ్యవహరిస్తారు. వీరిఓట్లే ఛాన్సలర్ ఎన్నికకు కీలకం అవుతాయి. ఈసారి ఆన్‌లైన్ నిర్వహణ అని చెపుతుండటంతో పోటీలో ఎవరు ఎవరికి ప్రాధాన్యతనిస్తారన్నది కూడా చెప్పడం కష్టమే. వాస్తవానికి అత్యున్నత విద్యా సంస్థకు ఛాన్సలర్‌గా రావాలంటే ఎంతో ఉన్నతమైన, ప్రజాబాహుళ్యంలో మెలిగిన వారు మాత్రమే అర్హులు. ఇప్పుడు మొదటిసారి ఆక్స్‌ఫర్డ్ చరిత్రలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్‌ఎన్నికలో సుమారు 3.50 లక్షలమంది పాల్గొంటారు. గతంలో ఇలా ఎవ్వరూ జైలుశిక్షను అనుభ విస్తూఒక ఉన్నత విద్యాసంస్థ అత్యున్నత పదవికిపోటీచేసిన సందర్భాలు లేవు. ఇపుడు ఇమ్రాన్‌తో ఆ సాంప్రదాయానికి తెరతీసినట్లయింది. పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఇమ్రాన్ ఆగస్టు 2018 నుంచి 2022 ఏప్రిల్ వరకూ కొనసాగారు. ఆతర్వాత 13 పార్టీల సంకీర్ణ కూటమి అవిశ్వాసం నోటీసు అందచేయడం, ఇమ్రాన్ ప్రభుత్వం కుప్పకూలడం జరిగిపోయాయి. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ నేతృత్వంలోని పిఎంఎల్ పార్టీ సంకీర్ణప్రభుత్వం అధికారం చేపట్టడం ఆపై ఇమ్రాన్‌ను శరపరంపరలుగా కేసులు వెంటాడటం అందరికీతెలిసిన విషయమే. ఆయనపై తీర్పులు వెలువరించిన కేసుల్లో కొన్ని తొమ్మిదేళ్లకుపైబడి శిక్షవిధించిన కేసులు కూడా ఉన్నాయి. రహస్యపత్రాలను లీక్‌చేసారన్న అభియోగాలతో ఇమ్రాన్‌పై దేశద్రోహం కేసు లు కూడా నమోదయ్యాయి. ఇన్ని కేసులు వెంటాడుతున్న ఇమ్రాన్ అసలుఛాన్సలర్ పదవికి పోటీ చేసేందుకు అర్హత ఉందా? అందులోనై శిక్షపడి జైలులో ఉన్ననాయకుడు అత్యున్నత విద్యావ్యవస్థకు ప్రతినిధిగా వస్తే చదువరులకు ఏవిధమైన సంకేతాలువెళతాయి? పూర్వాశ్రమంలో స్వచ్ఛంగా ఉన్న వేళ ఛాన్సలర్‌పదవి చేపట్టినప్పటికీ ప్రస్తుతం ఇమ్రాన్ జైలుశిక్షలో ఉన్నారు. అటువంటి నాయకుడుపోటీచేస్తే నామినేషన్ దశలోనేఆయన అభ్యర్థిత్వాన్ని తీసివేయాలని విద్యావేత్తలు, విద్యారంగ నిపుణులు చేస్తున్న వాదనలో కొంతవరకూ హేతుబద్ధత ఉన్నదనే చెప్పాలి. •

# ప్రకృతితో చెలగాటం మానవాళికి గ్రహచారం



సుంకవల్లి సత్తిరాజు

ధరణిపై తరువులు ఫలాలతో శోభిస్తుంటే, చెట్ల కొమ్మలపై వాలిన పక్షులు ఫలాలను ఆరగిస్తూ, మృదుమధురమైన శబ్దాలతో అలరిస్తుంటే, జలచరాలు నీటిని అంటిపెట్టుకుని ఆహారం కోసం అన్వేషిస్తుంటే, పచ్చిక బయళ్లలో లేగదూడలు గంతులు వేస్తూ పరుగెడుతుంటే, నెమళ్లు పురివిప్పి నాట్యమాడుతూ చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తుంటే, పంచేలు పైర్లతో పుడమికి శోభనిస్తూ, ప్రకృతి సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తున్న దృశ్యాలు ఇక గతానికే అంకితమేమో! భవిష్యత్తులో ఇలాంటి అద్భుతమైన ప్రకృతి శోభ కానరాదేమో అనే సందేహం బలపడుతున్నది. వర్తమానంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసానికి ప్రకృతి కంట కన్నీరుకాల్వలై ప్రవహిస్తూ, ధరిత్రిపై మానవసమూహ వినాశనానికి దారిచూపుతున్న భావన కలుగుతున్నది. చెట్ల మధ్య, చెలమల మధ్య, పశుపక్ష్యాదుల మధ్య, సకల జీవరాశుల సాహచర్యంలో మమేకమై మనగలిగే మానవజాతి తన వికృత చేష్టలతో మరణాన్ని ఆశ్రయిస్తున్నది. ప్రకృతి ఒడిలో పెరిగి, ప్రకృతి ఎదపైతన్ని వినాశ కాలానికి ఊపిరి పోస్తుంటే, భావి ప్రళయం నరజాతిని నంజుకు తినేందుకు ముందుకొస్తున్నది. ప్రకృతి విధ్వంసంవైపు పరుగులు తీస్తున్న మానవ తప్పిదాలు మరణశాసనాలుగా మారుతున్నాయి. ఇప్పటికే చాలా వినాశనం జరిగింది. ఇకనైనా మేల్కోవాలని చాటి చెప్పడమే ప్రకృతి పరిరక్షణ దినోత్సవప్రధాన లక్ష్యం. ప్రతి యేటా జూన్ 28వ తేదీన ప్రకృతి పరిరక్షణ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా మారింది. ఈ నేపథ్యంలో 2024వ సంవత్సరంలో జరిగే 'ప్రకృతి పరిరక్షణ దినోత్సవం' ప్రకృతిలో మానవ తప్పిదాల వలన చోటు చేసుకుంటున్న అవాంఛనీయ పరిణామాలను అరికట్టడానికి మరో ముందడుగు వేయాలి. ప్రకృతిలో లభ్యమయ్యే సహజవనరులను పరిరక్షించడానికి, వాటిని సక్రమమైన పద్ధతిలో వినియోగించడానికి, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడానికి తగిన అవగాహన, చైతన్యం కలిగించాలనే సదుద్దేశ్యంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సమావేశం అంతరించిపోతున్న జీవజాతులు, జీవవైవిధ్య విధ్వంసం వలన ఏర్పడుతున్న పరిణామాలు తరిగిపోయిన పచ్చదనం, పెరుగుతున్న భూ ఉపరితల ఉష్ణోగ్రతలు, కాలుష్యం వలన ధరిత్రి మనుగడకు వాటిల్లుతున్న ప్రమా దాన్ని పర్యావరణ పరిరక్షణ అవశ్యకత గురించి చర్చించి, విశ్లేషించి, భవిష్యత్తులో జరగబోయే విపత్కర పరిణామాలను అరికట్టడానికి యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలబడవలసిన అవశ్య కతను చాటి చెప్పాలి. ప్రకృతిని పదిలంగా కాపాడాలంటే ప్రకృతిలో పచ్చదనంతోపాటు, అన్ని రకాల జీవజాతుల మనుగడను కూడా కాపాడాలి. మానవ స్వార్థంతో మానవేతర జీవజాతులెన్నో అంతరించిపోయాయి. మరి కొన్ని జీవరాశులు అంతరించడానికి దగ్గర దశలో ఉన్నాయి. కోట్ల సంవత్సరాల క్రిందట అంత రించిపోయిన డైనోసార్ల గురించి ఇంకా అధ్యయనాలు జరుపుతున్నాం. ఉన్నవో లేవో తెలియని జీవజాలం గురించి తర్జన భర్జనలు పడుతున్నాం. ప్రస్తుతం జీవిస్తూ సమీప భవిష్యత్తులో మనుగడ ప్రశ్నార్థకంగా మారిన ఎన్నో పక్షులు, సరీసృపాలు, క్షీరదాల సంగతి గురించి ఆలోచిం చడం లేదు. గతించిన జీవజాలం గురించి ఆలోచనలు మాని, ప్రస్తుత ఉనికిలో ఉన్న జీవజాతుల గురించి, వాటి పరిరక్షణ గురించి ఆలోచన చేయాలి. ప్రకృతి జీవవైవిధ్యా నికి నిలయం. ప్రకృతిలో అన్ని రకాల జీవరాశులు వివిధ మార్గాల్లో జీవించడానికి అనుకూలమైన పరిస్థితులు సహజ సిద్ధంగా సృష్టించబడ్డాయి. 80 లక్షలకు పైగా జీవజాలం ఈ ప్రకృతిలో మమేకమై ఉన్నట్టు అంచనా. అయితే ఇందులో కేవలం సుమారు ఎనిమిదో వంతు మాత్రమే గుర్తింపులో ఉన్నట్టు జీవశాస్త్ర పరిశోధకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా భూమిపై సుమారు 87 లక్షల జీవరాశులుండగా, వాటిలో లక్షా ఇరవైవేల జాతులను మాత్రమే శాస్త్రీయంగా గుర్తించారని,





భవిష్యత్తు లో 40వేలకుపైగా జీవజాతులు అంతర్థానమయ్యే అవకాశ మున్నదని అంతర్జా తీయ ప్రకృతిపరిరక్షణ సమితి తన నివేదిక ద్వారా తేట తెల్లం చేసింది. మనుగడ కోసం పోరాటం ప్రతీ జీవికి తప్పనిసరి. ఈక్రమంలోనే ఒక జంతువును మరో జంతువు సంహరించి జీవించడం జరుగుతున్నది. మనిషి కూడా వివిధ జంతువులపైన, మొక్కలపైన, పాడి పంటలపైన ఆధారపడి జీవిస్తున్నాడు. అయితే సమస్త జీవ జాతుల్లో మానవ జాతి అత్యంత తెలివైనది కావడంతో తనకు ఏర్పడే ముప్పుని ముందే పసిగట్టి, అన్ని కాలాల్లోనూ స్వేచ్ఛగా జీవించడానికి అనువైన వాతావరణాన్ని రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకుంది. మానవ ఆలోచనలుఅనేక అద్భుతాలను సృష్టించాయి. క్రూర జంతువుల నుండి కాపా డుకోవడం కోసం పటిష్టమైన నిర్మాణాలతో జనావాసాలను ఏర్పాటు చేసుకుని, ఆయుధాలను సమకూర్చుకుని, వాతా వరణ పరిస్థితులకు అనుగుణమైన ఏర్పాట్లతో తన మను గడను సుస్థిరం చేసుకున్నది. ఆహార కొరత లేకుండా చేసు కోవడం, రోగాలకు వైద్యం కనిపెట్టి ఆయుఃప్రమాణం పెంచుకోవడం, ఇతర జీవరాశుల వలన ఎదురయ్యే ప్రమాదాలను ముందుగానే ఊహించి తదనుగుణంగా పటిష్టమైన యంత్రాంగం రూపొందించు కోవడంతో ఈ సమస్త ధరిత్రిపై మానవ జాతి సురక్షితంగా ఉంది. అయితే తన మనుగడ కోసం ఇతర జీవరాశుల ఉనికిని లేకుండా చేయడం పర్యావరణాన్ని నాశనం చేసి, ప్రకృతి లో లభించే సకల సంపదను కొల్లగొట్టి తన స్వార్థం కోసం ప్రకృతిని విధ్వంసం చేసి, జీవవైవిధ్యాన్ని తునాతున కలు చేసి, ఇతర జీవరాశుల అంతానికి ఆజ్యం పోయడం వలన తుదకు మానవ జాతికి ధరిత్రిపై నివసించే అవకాశం లేకపోవచ్చునేమో అనే సందేహం కలగడం సహజం. ఎన్నో రకాలైన పక్షులు జీవించే మార్గం లేక వేరే ప్రాంతాలకు వలసపోతున్నాయి. అడవుల్లో జీవించాల్సిన జీవజాలం మానవ దుష్కృత్యాలతో రోడ్లపైకి వస్తున్నాయి. జనా రణ్యంలోకి వన్యప్రాణులు చొరబడుతున్నాయి. మానవ స్వయంకృతాపరాధం మానవాళికి శాపంగా మారింది. జీవ సమతుల్యం లోపించడం వలన మానవాళి అనేక సమస్య లను ఎదుర్కొంటున్నది. ఈ ప్రపంచంలో మానవాళికి ప్రాణవాయువు అందించే పచ్చదనం నశించి పోతున్నది. వాయుకాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. దుమ్ము, ధూళి, దుర్గంధాలతో, కాలుష్యకారకాలతో జనజీవ నం రోగగ్రస్థమై అలమటిస్తున్నది. మనకు మేలు చేసేఅనేక పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు అంతర్థానమైపోతున్నాయి. ఇతర జీవరాశుల అంతర్థానంతో తలెత్తిన పరిస్థితులను చక్కదిద్దకుండా రసాయనాల వినియోగాన్ని పెంచడంవలన కొండనాలుకకుమందువేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మానవ జీవితం మరింత దుర్భరంగా తయారైనది. గ్రీన్‌హౌస్ వాయువులు శాతం పెరగడంవలన భూతలం నరకతుల్యంగా మారింది. గ్లోబల్ వార్మింగ్ దుష్ఫలితాలు తీవ్రంగా ఉంటున్నాయి. అడవులను నరికివేయడం వలన సంభ విస్తున్న విపత్కర పరిస్థితులను ఇకనైనా అరికట్టాలి. ఖగోళంలో స్థిరపడాలనుకునే మానవుడు ముందుగా భూగోళాన్ని కాపాడుకోవాలి. వాతావరణంలో నెలకొంటున్న మార్పులను గమనించాలి. పరిశుభ్రమైన వాతావరణం కావాలంటే, కాలుష్యం లేని ప్రపంచం సాకారం కావాలంటే అడవులను నరికివేయడం మానాలి. ప్రాణికోటి మనుగడ కోసం నీటి వనరులను కాపాడాలి. సృష్టిలో మానవుడు పదికాలాలు సురక్షితంగా జీవించాలంటే మానవ జీవనాధారానికి అత్యంత అవశ్యకాలైన గాలి, నీరు, స్వచ్ఛంగా ఉండాలి. నీటి ద్వారా పచ్చదనం పెంపొందుతుంది. తద్వారా పర్యావరణం కూడా పరిరక్షించబడుతుంది. నీరు ప్రకృతిలో ఒక భాగం. నీటి వనరులను కాపాడితేనే సకల జీవరాశులు ఈ ధరిత్రిపై మనుగడ సాగించగలవు. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం. జలంతో ముడిపడిన జీవితాలను జలవనరుల పరిరక్షణతో కాపాడాలి. ప్రకృతి అక్షయపాత్ర లాంటిది. ప్రకృతిలో లభ్యమయ్యే అన్ని వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి. ప్రకృతిని విస్మరించి పర్యావరణాన్ని భక్షించి, మానవ మనుగడను ధరిత్రిపై దుర్లభంగా మార్చడం తగదు. •

# కేంద్ర,రాష్ట్రాల సమష్టికృషితోనే 'వికసిత్ భారత్'

## నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జులై 27:** రాష్ట్రాల సమష్టికృషితోనే కేంద్రం వికసిత్ భారత్ 2047 లక్ష్యం సాధించగలదని ప్రధానినరేంద్రమోడీ అన్నారు. నీతి ఆయోగ్ 9వ పాలకవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి రాష్ట్రాలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం ముందు వికసిత్‌భారత్ 2047 అన్న భారీ లక్ష్యం ఉందని ఈలక్ష్యసాధనలో రాష్ట్రాలు కలిసి రావాలని, ఉమ్మడి సమష్టికృషితోనే మనలక్ష్యం సాధించగలుగు తామన్నారు. వికసిత్ రాష్ట్రాలతోనే వికసిత్ భారత్ లక్ష్యం సిద్ధిస్తుందన్నారు. భారత్ ఈల క్ష్యంకోసం సరైన దిశలోనే ముందుకు పోతున్నదని శతాబ్దంలో ఒక్కసారిగా వచ్చిన మహమ్మారిని సైతం మనం తట్టుకుని నిలబడగలిగామన్నారు. అంతేకాకుండా మహమ్మారిని సంపూర్ణంగా ఓడించామన్నారు. 2047నాటికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు అవుతుందని, ఆనాటికి సంపూర్ణ అభివృద్ధిచెందిన దేశంగా భారత్‌ను నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్‌భారత్ అనేది ప్రతి భారతీయుడి కల అని అన్నారు. ఈ కలల సాకారంలో రాష్ట్రాలకు కీలక పాత్ర ఉంటుందన్నారు. ఈ దశాబ్దంలో మనం చెప్పుకోదగిన స్థాయిలో సాంకేతిక, భౌగోళిక మార్పులను చవిచూసామని వీటితోపాటు అవకాశాలు కూడా మనకు వెదుక్కొంటూ వచ్చాయని ప్రధాని అన్నారు. ఇది మార్పులతో కూడిన దశాబ్దమని, సాంకేతికంగాను, భౌగోళికంగాను అవకాశాల పరంగా మనం ఎన్నో మార్పులను చూసామన్నారు. ఈఅవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకునేందుకు సరళీకృత విధివిధానాలు ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామన్నారు. ఈ కార్యాచరణలోనే మనం సత్వరమే భారత్‌ను అభివృద్ధి చెందినదేశంగా మలుచుకోగలమని ఆయన ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలు, విధివిధానాలకు సంబంధించిన అంశాలపై ప్రధాని రాష్ట్రాల ప్రతినిదులకు పలు సూచనలు చేసారు. దేశంలో ప్రతి ఇంటికి తాగు నీరు, విద్యుత్‌సదుపాయాల కల్పనపైనే ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృత చర్చలుజరిగాయని, సైబర్ సెక్యూరిటీలో అమలుచేయాల్సిన సాంకేతికతపైనా చర్చలు జరిగాయని సమావేశం అనంతరం నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా అత్యంత కీలకమైన ఈ సమావేశానికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలముఖ్యమంత్రులు హాజరుకాలేదు. అలాగే మిత్రపక్షం అయిన బీహార్‌సీఎం తానుకాకుండా డిప్యూటిసిఎంలను పంపించారు. జెఎంఎం అధినేత హేమంత్ సోరెన్ సైతం హాజరుకాలేదు. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల ముఖ్యమంత్రులు ఈ సమావేశాన్ని బాయ్ కాట్ చేసారనే చెప్పాలి. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సమావేశానికి హాజరయినా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ కట్ చేసారని నిరసన తెలుపుతూ నీతి ఆయోగ్ సమావేశంనుంచి వాకౌట్ చేసారు. సమావేశంలో హాజరయిన రాష్ట్రాలు కూడా వికసిత్‌భారత్ లక్ష్యసాధనకు తమ పరిధిలోని ప్రణాళికలు, వారి అభిప్రాయాలను కూడా వెల్లడించినట్లు నీతి ఆయోగ్ సిఇఒ తెలిపారు.

# 23న ప్రధాని మోడీ ఉక్రెయిన్ పర్యటన



**న్యూఢిల్లీ, జులై 27:** రష్యా దండయాత్రతో గత రెండేళ్లకుపైగా యుద్ధభూమిలో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనకు వెళ్లనున్నారు. వచ్చే నెలలో ఆయన క్యీవ్ పర్యటనకు వెళుతున్నట్లు సమాచారం వెలువడింది. ఆగస్టు 23వ తేదీ మోడీ ఉక్రెయిన్‌కువెళ్లి దేశాధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ కానున్నట్లు సమాచారం. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలుపెట్టిన తర్వాతప్రధానిమోడీ క్యీవ్ పర్యటనకువెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగాజరిగిన జి7శిఖరాగ్రసదస్సు లోభాగంగా మోడీ జెలెన్‌స్కీ భేటీ అయ్యారు. అంతకు ముందు భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్‌చేసి అభినందనలు తెలిపారు. తీరిక చేసుకుని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆయన కోరారు. ఈ క్రమంలోనే భారత ప్రధాని క్యీవ్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కాగా ఈనెల ఆరంభంలోనే ప్రధాని మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రెండురోజులపాటు సాగిన ఆ పర్యటనలో ఆ దేశాధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వీరిద్దరూ ఆలింగనం చేసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీనిపై జెలెన్‌స్కీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ పరిణామాలు తీవ్ర నిరాశ కలిగించాయని అన్నారు.



## కేంద్ర మంత్రికి లోక్‌సభ స్పీకర్ మందలింపు!

**న్యూఢిల్లీ, జులై 27:** సభలో సభ్యుల నడవడిక, ప్రవర్తనకు సంబంధించి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సూచనలు చేశారు. కేంద్ర మంత్రి ఒకరు జేబులో చేయి పెట్టుకుని సభలో మాట్లాడుతుండటాన్ని గమనించిన ఓం బిర్లా ఆయనను మందలించారు. జేబులో నుంచి చేయి తీసివేయాలని ఆదేశించారు. సభలో ఎవరైనా సభ్యుడు మాట్లాడుతున్నప్పుడు వారి ఎదుట నుంచి సభ్యులు వెళ్లరాదని సూచించారు. అలా వెళ్లటం సహా మర్యాదకు భంగం కలిగించడమేనని స్పష్టం చేశారు. లోక్‌సభలో 10 శాతం సీట్లను 35 ఏళ్ల వయసు లోపు వారికి రిజర్వు చేయాలని కోరే ప్రైవేట్ బిల్లును కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దిగువసభలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ట్రాన్స్ జెండర్లకు 1 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే బిల్లును కూడా శశిథరూర్ సభ ముందుకు తెచ్చారు. మరో 30 ప్రైవేట్ బిల్లులను కూడా పలువురు సభ్యులు సభలో ప్రవేశపెట్టారు. సిపిఐ సభ్యుడు సంతోష్‌కువార్ జాతీయ కృత్రిమమేధ సాంకేతికత నియంత్రణ ప్రాధికార బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లు, పౌరసత్వ సవరణ బిల్లు, ప్రాచుర్యం కోల్పోతున్న భాషల పరిరక్షణకు జాతీయ కమిషన్ బిల్లులను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. కేరళకు చెందిన సిపిఐ సభ్యుడు జాన్ బ్రిటాస్ యూజిసి సవరణ బిల్లు, రాష్ట్ర మంత్రుల సిఫార్సులకు గవర్నర్లు కట్టుబడి ఉండాలని సూచిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రైవేట్ సభ్యుల బిల్లులుగా సభ ముందుకు తీసుకొచ్చారు. అయితే రాజ్యాంగ సవరణ బిల్లు ఎగువ సభలో వీగిపోయింది. ఈ బిల్లుపై అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# 633 మంది భారత్ విద్యార్థులు విదేశాలలో మృత్యువాత

### గత ఐదేళ్లలో వారిసంఖ్య పెరిగిందన్న కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** ఎన్నో ఆశలతో ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే భారతీయ విద్యార్థులు అకాల మరణాలతో మృత్యువాత పడుతున్నారు. హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. గత అయిదేళ్లలో ఇప్పటివరకు 633 మంది భారత విద్యార్థులు విదేశాల్లో మరణించినట్లుగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహా రాల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభకు సమర్పించిన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం గత అయిదేళ్లలో మొత్తం 633 మంది ప్రాణాలు కోల్పోగా అత్యధికంగా కెనడాలో 172 మంది మృతి చెందారు. ఆ తర్వాత యుకెలో 58, ఆస్ట్రేలియాలో 57, రష్యాలో 37, జర్మనీలో 24, పాకిస్తాన్‌లో ఒకరు చొప్పున విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల విదేశాల్లో భారత విద్యార్థులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో విదేశీయుల దాడిలో కెనడాలో తొమ్మిది మంది, యుఎస్‌లో 6, ఆస్ట్రేలియా, చైనా, యుకెలో ఒక్కొక్కరు చొప్పున 19 మంది మృతిచెందినట్లు మంత్రి పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే అక్కడి భారత కార్యాలయాలు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటాయని, నేరస్థులకు శిక్ష పడేలా చూస్తాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన వందేభారత్ మిషన్, ఆపరేషన్ గంగా, ఆపరేషన్ అజయ్ ద్వారా ప్రపంచదేశాల్లో ఇబ్బందులు పడుతున్న భారతీయ విద్యార్థులను స్వదేశానికి చేర్చామని పేర్కొన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఎంఎడిఎడి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే వారి సమస్యల విషయంలో మన ఏజెన్సీలు వెంటనే స్పందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 1.33 మిలియన్ల మంది భారత విద్యార్థులు విదేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో, ఇతర విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్నట్లుగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# భారత్‌మైన్మార్ సరిహద్దుల్లో శాంతి, సుస్థిరత స్థాపన

### మైన్మార్‌ప్రధాని మిన్‌ఆంగ్ హ్లాయిన్‌ను కలిసిన అజిత్‌దోవల్



**నాయ్‌పైధా(మైన్మార్), జులై 27:** మైన్మార్, భారత్ దేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలతోపాటు రెండుదేశాలమధ్య పరస్పర సహకారం మరింతగా పెంపొందించాల్సిన అవసరం ఉందని భారత్ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పేర్కొన్నారు. మైన్మార్‌లో జరిగిన బిమ్‌స్టెక్ దేశాల భద్రతా చీఫ్‌ల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న అజిత్‌ధోబాల్ మైన్మార్ సైనిక జనరల్ ఆంగ్ హ్లాయింగ్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకుని చర్చలు జరిపారు. దోవల్‌కు సైనిక జనరల్ సాదర స్వాగతం పలికారు. మైన్మార్‌లో రాజకీయ ప్రగతి, ప్రజాస్వామ్య బద్ధంగా నిష్పాక్షికంగా బహుళ పార్టీలు పాల్గొనే విధంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, సరిహద్దుప్రాంతంలో శాంతి, సుస్థిరత స్థాపన వంటివి వీరిమధ్య చర్చల్లో వచ్చాయి. భారత్‌తో ఉన్న సరిహద్దుల్లో మైన్మార్ కూడా శాంతియుత వాతావరణం ఏర్పాటుకు సహకరిస్తున్నది. రెండుదేశాలమధ్య సుమారు 1643 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. మిజోరమ్, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలమీదుగా ఈ సరిహద్దు కొనసాగుతుంది. బిమ్‌స్టెక్‌దేశాల సెక్యూరిటీ చీఫ్‌ల నాలుగో వార్షిక సదస్సుకుగాను భారతప్రతినిది, బృందానికి అజిత్‌దోవల్ నాయకత్వం వహించారు. ఆయన ఆధ్వర్యంలోనే ప్రతినిధిబృందం మైన్మార్‌కు వెళ్లింది.

# కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా

### యుఎస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, జులై 27:** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన ఫైర్‌ఫైటర్ కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను' అని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్‌పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై జరిగిన హత్యాయత్నం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరీ కంపెరాటోర్ ప్రాణాలు కోల్పోయారు. తన కుటుంబాన్ని కాపాడుకొనే క్రమంలో దుండగుడి తూటాకు బలయ్యాడు. తాజాగా జరిగిన బహిరంగ సభలో ట్రంప్ అతడిని గుర్తు చేసుకుంటూ ప్రత్యేకంగా నివాళులర్పించారు. కాగా మళ్లీ ఫైర్‌ఫైటర్ కోరీ గౌరవార్థం సభను నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

# బహిష్కరణ నేత హోంమంత్రి..

### అమిత్ షాపై ఎన్సీపి అధినేత శరద్ పవార్ ఘాటు వ్యాఖ్యలు!



**ముంబయి, జులై 27:** కేంద్ర మంత్రి అమిత్ షా, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్‌ల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. దేశంలోనే ఆయన అత్యంత అవినీతిపరుడంటూ షా తనపై చేసిన వ్యాఖ్యలపై శరద్ తీవ్రంగా స్పందించారు. గతంలో ఓ కేసు వ్యవహారంలో అమిత్ షాను సుప్రీంకోర్టు రెండేళ్లపాటు బహిష్కరించిందంటూ కేంద్ర మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల అమిత్‌షా నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. దేశంలోని అవినీతి పరులందరికి నేనొక ముఠా నాయకుడినంటూ అసత్యాలు పలికారు. అయితే చట్టాన్ని దుర్వినియోగం చేశారంటూ ఓ కేసు విషయంలో సుప్రీంకోర్టు ఆయనను రెండేళ్లపాటు గుజరాత్ నుంచి బహిష్కరించింది. అలాంటి వ్యక్తి నేడు మనదేశానికి హోంమంత్రిగా కొనసాగడం నిజంగా విచిత్రంగా ఉంది. కాబట్టి, మనదేశం ఎలాంటి వారి చేతిలో ఉందో మనమంతా ఆలోచించుకోవాలని. ఇలాంటి వారు దేశాన్ని అవినీతి మార్గంలోనే నడిపిస్తారనడంలో సందేహం లేదు. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరముంది' అంటూ శరద్ పవార్ తీవ్ర ఆరోపణలు చేశారు. 2010లో సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో అమిత్ షానుసుప్రీంకోర్టు గుజరాత్ నుంచి రెండేళ్లపాటు బహిష్కరించింది. ఆ తర్వాత 2014లో ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. తనపై షా చేసిన వ్యాఖ్యలకు స్పందించిన శరద్ పవార్ ఈ విషయాన్ని గుర్తు చేస్తూ గట్టి కౌంటర్ ఇచ్చారు. కాగా త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్రలోని రాజకీయ పక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈసారి కూడా అధికారం తమదేనంటూ ఎన్డీఎ కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. ఎలాగైనా సిఎం పీఠాన్ని దక్కించుకునేందుకు ఎంవిఎ తీవ్రంగా యత్నిస్తోంది.

# ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి ఇమ్రాన్ ఖాన్ పోటీ



**ఇస్లామాబాద్, జులై 27:** ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పోటీ పడనున్నట్లు సమాచారం. పలు కేసుల్లో దోషిగా తేలడం, మరికొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన ప్రస్తుతం రావల్పిండిలోని అదియాలా జైల్లో ఉన్న విషయం తెలిసిందే. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఛాన్సెలర్‌గా 21 ఏళ్ల పాటు సర్వీసులో ఉన్న లార్డ్ ప్యాటెన్ రాజీనామాతో ఆ పదవి ఖాళీ అయింది. దీంతో ఈ పదవికి ఇమ్రాన్ పోటీ చేయనున్నట్లు ఆయన అంతర్జాతీయ వ్యవహారాల సలహాదారు జుల్ఫీ బుఖారీ ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఈ రేసులో ఖాన్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. జైల్లో ఉన్నప్పటికీ ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఇమ్రాన్ తరఫు న్యాయవాది తెలిపారు. 1972లో ఆక్స్‌ఫర్డ్‌లో ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్ విద్యనభ్యసించిన ఇమ్రాన్ ఖాన్ 2005నుంచి 2014 వరకు బ్రాడ్ ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి ఛాన్సెలర్‌గా పనిచేసినట్లు తెలిపారు.



## అసోం సమాధులకు యునెస్కో వారసత్వ హోదా

### ఈశాన్య భారతం నుంచి తొలిసారి చోటు

**న్యూఢిల్లీ, జులై 27:** అసోంలో అహోమ్ రాజవంశీకులు నిర్మించిన సమాధులను యునెస్కో ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అస్సాంలోని పిరమిడ్ల వంటి మట్టి సమాధులను మోయిదమ్ అం టారు. 600 ఏళ్లపాటు అస్సాంను పాలించిన టాయ్ అహోం రాజవంశం తమ పూర్వీకులను చరాయ్ దేవ్‌లో మట్టితో పిరమిడ్ ఆకృతిలో నిర్మించిన దిబ్బ సమాధి చేసేది. ఈ సమాధి దిబ్బలపై పచ్చగడ్డి పెరిగి హరితకళ ప్రసరిస్తుంది.

# నకిలీ కేన్సర్ మందులు విక్రయిస్తున్న బీహార్ వ్యక్తి అమెరికాలో అరెస్టు



**టెక్సాస్, జులై 27:** కేన్సర్ మందులు పేరిట నకిలీ ఔషధాలు విక్రయిస్తున్న భారతీయుడు ఒకరిని అమెరికా పోలీసులు అరెస్టుచేసారు. కేన్సర్ ఇమ్యునో థెరపీకి వినియోగించగదినదంటూ క్రీటూడా అనే ఔషధాన్ని విక్రయిస్తున్నట్లు తేలింది. బీహార్‌కు చెందిన సంజయ్ తనపై ఆరోపణలు రుజువయితే 20 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభ వించాల్సి ఉంటుంది. టెక్సాస్‌లోని హ్యూస్టన్ ఫెడరల్‌గ్రాండ్ జ్యూరీ ఈ 43ఏళ్ల బీహార్ వ్యక్తిపై విచారణకు అనుమతించింది. బోగస్, నకిలీ ఆంకాలజీ మందులు విక్రయిస్తూ అమెరికాలో వేలాదిగా డాలర్లు కూడబెట్టినట్లు అభియోగాలు నమోదుచేసారు. అతనిపై ఐదు కౌంట్స్ అభియోగాలు నమోదయినట్లు తేలింది. అవన్నీ రుజువైతే మొత్తం 100 ఏళ్లపాటు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. సంజయ్‌కుమార్‌తోపాటు ఆతనికి సహకరించిన మరికొందరు కూడా ఈకేసులో ఉన్నారు. ఆంకాలజీ ఔషధ ఉత్పత్తులకు అసలుకు బదులు నకిలీ మందులు విక్రయిస్తున్నట్లు తేలింది. వాటిలో కీట్రూడా అనే మందు కూడా ఉంది. ప్రస్తుతం సంజయ్ కుమార్‌పై ఒకే ఒక్క లెక్కించదగిన కుట్ర అభియోగం నమోదయింది. శిక్ష అంటూ పడితే బీహార్ వ్యక్తి గరిష్ఠంగా 20 ఏళ్లు జైలుశిక్ష అనుభవించాలి. ఐదు కౌంట్లు పరిగణనలోనికి శిక్ష వేస్తే వందేళ్లపాటు జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. ఈనెల 26వ తేదీ కుమార్‌ను హూస్టన్‌లో అరెస్టు చేసారు. అమెరికాలో తన నకిలీ మందు కీట్రూడాను విక్రయించేందుకు మార్కెట్ విస్తరణ కోసం వచ్చినట్లు తేలింది. కీట్రూడాను 19 రకాల కేన్సర్ సంకేతాలకు వినియోగిస్తారు.

మెలనోమా, లంగ్ కేన్సర్, బ్రెయిన్, తల, నెక్ కేన్సర్, హాడ్కిన్ లింఫోమా, గ్యాస్ట్రిక్ కేన్సర్, సెర్వికల్ కేన్సర్,బ్రెస్ట్ కేన్సర్ వంటి వాటికి ఈ ఔషధం వినియోగిసానతరు. అమెరికాలో అయితే అక్కడి సంస్థమెర్క్ షార్ప్ అండ్ ధోమ్ ఎల్‌ఎల్‌సి ఈ కీట్రూడా ఉత్పత్తి, అమ్మకాలకు ఎఫ్‌డిఎ అనుమతులు పొందింది.



# జపాన్‌లో భర్తలకు భార్యలు పాకెట్ మనీ

**టోక్యో, జులై 27:** ఉద్యోగం పురుష లక్షణం అనేది మన పెద్దలు చెప్పే మాట. ఆ మాటకు తగ్గట్టుగానే గతంలో భర్త ఉద్యోగం చేస్తే, భార్య ఇంటి బాధ్యతను తీసుకునేది. పురుషులు ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బును ఇంట్లోని ఆడవారికి ఇస్తే వారు పొదుపుగా ఖర్చు చేసి, మిగిలింది ఆదా చేసేవారు. కానీ నేటి సమాజంలో స్త్రీ, పురుషులిద్దరూ ఉద్యోగాలు చేస్తూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా ఉంటున్నారు. అయితే ఈ రెండు పరిస్థితులకు భిన్నంగా జపాన్‌లోని చాలా ప్రాంతాల్లో మరో సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. జపాన్‌లోని ఓ ప్రాంతంలో భర్తలు సంపాదించే మొత్తం డబ్బులను భార్యల చేతిలో పెడతారట. స్త్రీలు ఆ డబ్బును ఇంటి ఖర్చులు, పిల్లల చదువులు, సేవింగ్స్ వంటి విషయాలకు ఉపయోగిస్తూ వాటిలో నుంచి నెలనెలా తమ భర్తలకు పాకెట్‌మనీ ఇస్తారట. అయితే భార్య ఎంత పాకెట్ మనీ ఇస్తే భర్తలు అంతే వినియోగించుకోవాలి. ఈ సంప్రదాయాన్ని జపాన్‌లో 'కొజుకై' అని అంటారు. ఇటీవల విడుదలైన ఓ నివేదిక ప్రకారం జపాన్‌లో 74 శాతం మంది మహిళలు ఇంటి పనులు చూసుకుంటూ డబ్బును ఆదా చేస్తున్నారు. వీరు ఈ విధంగా భార్యలకు డబ్బు ఇవ్వడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1. పురుషులు ఉద్యోగ బాధ్యతలు తీసుకుంటే స్త్రీలు ఇంటి ఆర్థిక నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలనేది వారి సంప్రదాయం. 2. సంపాదించిన డబ్బు అంతా భార్యకు ఇవ్వడం వల్ల వైవాహిక బంధంలో భార్యభర్తల మధ్య నమ్మకం, పారదర్శకత పెరుగుతుంది. 3. ఇంటి బడ్జెట్‌ను నిర్వహించడంలో స్త్రీలకు బాధ్యతనివ్వడం వల్ల అనవసర ఖర్చులు నివారించబడతాయి. ఈ సంప్రదాయం గురించి యోషిహిరో నోజావా (36) అనే వ్యక్తి మాట్లాడుతూ 'నేను ప్రతినెలా నా కష్టార్జితాన్ని నా భార్య చేతిలో పెడతాను. అందులోంచి అన్ని ఖర్చులూ పోగా కొంతమొత్తాన్ని ఆమె నాకు పాకెట్ మనీగా ఇస్తుంది. ఆ డబ్బును మాత్రమే నేను వినియోగించుకుంటాను.

మా పిల్లల చదువులు, ఇంటి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. పురుషులు చేసే అన వసర ఖర్చులను అరికట్టడమే ఈ సంప్రదాయం వెనక ఉన్న ముఖ్య ఉద్దేశం' అని పేర్కొన్నారు.

## గర్ల్‌ఫ్రెండ్‌ను హత్యచేసి పొదల్లో పడేసి పరార్



**ముంబయి,జులై 27:** ముంబయి మహానగరంలో మహిళలపై దాష్టీకాలు పెరిగిపోతున్నాయి. 20 ఏళ్ల యువతిని ఆమె బాయ్‌ఫ్రెండ్ 20 సార్లు కత్తితో పొడిచి హత్యచేయడంతోపాటు ఆమె మృ తదేహాన్ని పొరుగుననే ఉన్న ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలోని చెట్ల పొదల్లో పారేసి పరారయ్యాడు. రాత్రి రెండు గంటలప్రాంతంలో ఉరన్ రైల్వేస్టేషన్ సమీపంలో ఒక బాలిక మృతదేహం ఉందన్న సమాచారం మాకు అందిందని వెంటనే ఆప్రాంతానికి తమ బృందం వెళ్లి పరిశీలించి చూడగా ఆమె శరీరంపై లెక్కలేనన్ని గాయా లున్నట్లు గుర్తించారని నవీ ముంబయి డిప్యూటి కమిషనర్ వివేక్ పన్సారే తెలిపారు. ఈ యువతిని యశశ్రీషిండే అనే యువకుడే హత్య చేసినట్లు నిర్ధారణ అయిందని, అతని ఆచూకీ తెలియడం లేదని,ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు.

# టీనేజి యువతిపై బిల్డర్ దాడి

## భవనం పైకప్పునుంచి పడిపోయిన యువతి

**న్యూఢిల్లీ,జులై 27:** ఒక భవనంపై బిల్డర్‌తోజరిగిన వాగ్వాదంలో ఒక టీనేజి బాలికపై బిల్డర్ చేయి చేసుకోవడంతోపాటు బాలిక ఆ ఇంటిపైకప్పు నుంచి కిందికి పడిపోయింది. బిల్డర్‌తో ఇంటి విషయమై వివాదం నడుస్తున్నదని ఈ వాగ్వాదంలోనే బిల్డర్ అసహనంతో యువతిపై చేయిచేసుకుని తోసివేసాడని పోలీసులు తెలిపారు. ఈ వాగ్వాదంలో బిల్డర్ చేతివాటం ప్రదర్శించాడు. ఆతడు యువతిని తోసి చేయి చేసుకోవడంతో ఆరు అడుగుల ఎత్తులో ఉన్న పైకప్పునుంచి ఆమె కిందికి పడిపోయింది. ఈ సంఘటన ఈనెల 25వ తేదీ ఢిల్లీలోనికిరారి ప్రాంతంలో జరిగింది. ఈసంఘటన వైరల్ కావడంతోపోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టారు. ఆమన్ విహార్‌పోలీసులు బిల్డర్‌పై కేసు నమోదు చేసారు. స్థిరాస్తి వివాదం లోనే బిల్డర్‌కు టీనేజర్ మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి వెళ్లి బిల్డర్ చేయి చేసుకునేంత వరకూ వెళ్లిందని చెపుతున్నారు. బిల్డర్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అధికారులు ఆతడిని పట్టు కునేందుకు ప్రత్యేక బృందాలను కూడా రంగంలోకి దిం చారు. మహి ళలపై జరుగుతున్న హింసాత్మక సంఘటనలు రానురాను పెరుగు తున్నాయి. గత ఏడాది 12శాతం పెరిగాయి. ఎక్కువ కేసులు దేశ రాజధానిలోనే నమోద య్యాయి. 14,158 కేసులు మహిళలపై హింసకు సంబంధించిన కేసులున్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది ప్రతి గంటకు దేశంలో 50 కేసులు మహిళలక సంబం ధించినవే ఉంటున్నాయి. ప్రతి వెయ్యిమంది మహిళల్లో 186.9కేసులు వారి పైనే నమోదవుతున్నట్లు ఎన్సీఆర్బీ డేటా చెపుతోంది.ప్రస్తుతం ఢిల్లీకేసు ఈ జాబితాలోనిదేనని చెప్పక తప్పదు.



## ఆర్టిస్ట్రీ జ్యువలరీ ప్రదర్శన

ఆరిలోవ, జూలై 27, ప్రభాతవార్త



మలబార్ గోల్డ్ డైమండ్స్ విశాఖ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ ప్రవేశపెడుతుందని ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ ప్రవేశపెడుతుందని ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ఒక విశిష్ట ఆభరణాల ప్రదర్శ అని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ ప్రదర్శ నలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు జాతిరత్నా భరణాలను ప్రదర్శిస్తుందని ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి అని నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారీ చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తూ ఈ షో యొక్క సందేశం ఎక్స్‌ప్లోరియన్స్ వెయిరబుల్ ఆర్ట్‌ని బలపరుస్తాయన్నారు. ఈ ఆర్టిస్ట్రీ షోని ముఖ్య అతిధులు వినియోగదారులు, శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధులు సమక్షంలో ప్రారంభించారన్నారు. ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వైజాగ్‌లో 27 జూలై నుండి 04 ఆగస్టు 2024 వరకు నిర్వహించబడుతుందన్నారు.

## దొండపర్తి సచివాలయం, రామాలయం వీధిని సందర్శించిన డా.పి జగదీశ్వరరావు

మధురవాడ, జూలై 27, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి జగదీశ్వరరావు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి దొండపర్తి పట్టణ ఆరోగ్య కేంద్రములో గల దొండపర్తి సచివాలయం రామాలయం వీధిను సందర్శించి అక్కడ జరుగు తున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అన్ని అడల్ట్ బిసిజి వ్యాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్ధిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఎనిమిమా మీద ఎన్ఎంఎస్ ఆశా కార్యకర్తలు సూపర్ వైజర్స్‌ను లబ్ధిదారులను ద్వారా ప్రతీ గర్భిణీకు ఐరన్ మాత్రలు అందజేయాలని తెలియజేశారు. తదుపరి ఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలకు వ్యాధ్యాధికారులు సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సి-సెక్షన్ ప్రసవాలు నివారించాలని ఆరోగ్య సిబ్బందికిఅందరు సమన్వయముతో పాటించాలని ముఖ్యంగా స్టాప్ డయేరియా ప్రోగ్రాం మీద ప్రజలందరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వర్షాకాలం కాబట్టి కీటక జనిత వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలని తెలియజేశారు.ఇంటి చుట్టు పక్కల ప్రాంతాలలో గానినీటి నిల్వలు, టైర్లలో కొబ్బరి బొండలలో ఇంటిలో గల ఫ్రిడ్జ్ వెనుక బాగాన వాటర్ హెడ్ ట్యాంక్స్‌లో నీటి నిల్వలులేకుండా చూసుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు తులసిరాజ్, డిఎంఒ సభ్ యూనిట్ అధికారి మలేరియా సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెపటైటిస్ ఏ వ్యాక్సినేషన్ వేయించటం అవసరం

ఆరిలోవ, జూలై 27, ప్రభాతవార్త



హెపటైటిస్ ఏ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో విశాఖలోని ఆరోగ్య అధికారులు ఈ వ్యాధి గురించి అత్యవసరంగా అవగాహన పెంచడానికి కీలకమైన నివారణచర్యగా టీకీలను వేయించుకోవటం అవసరాన్ని చెబుతున్నారు. ఈ మేరకు ప్రముఖ పీడియాట్రిక్, వ్యాక్సినెస్ట్ డా. సిహెచ్ ఫణికృష్ణ వ్యాక్సినేషన్ ఆవశ్యతను వివరించారు. విశాఖలోని ఒక హాస్టల్ నుండి ఇటీవల సేకరించిన డేటా ప్రకారం ప్రతి రోజు 10-15 మంది రోగులు హెపటైటిస్ ఏ తో వస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలతో పాటుగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత తెలుపుతుందన్నారు. హెపటైటిస్ ఏ, అత్యంత ప్రమాదకరమైన కాలేయ సంక్రమణ వ్యాధి అని, ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం ద్వారా వ్యాపిస్తుందన్నారు. వ్యక్తులు, ప్రత్యేకించి హాస్టళ్లలో నివసించేవారు లేదా తరచుగా బయట భోజనాలు చేసేవారు వైరస్ బారినపడే అవకాశం ఉందన్నారు. సాధారణంగా హెపటైటిస్ ఏ 14 నుండి 28 రోజుల తరువాత బయటపడుతుందని, కామెర్లు, జ్వరం, అనారోగ్యం, ఆకలి లేకపోవటం, అతిసారం, వికారం, వాంతులు, కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ లక్షణాలు ముందస్తుగా వ్యాధిని గుర్తించడం తక్షణ సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తాయని వెల్లడించారు. హెపటైటిస్ ఏ బారిన పడకుండా టీకాలు వేయడం, అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్యగా నిలుస్తుందని, ఈ టీకా, ఒకే షాట్ లో ఇవ్వబడుతుందని, ఇది సురక్షితమైనదని, అత్యంత ప్రభావం తమైనదని, వైరస్ నుండి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందన్నారు.

## ఉపాధ్యాయులకు సిబిఎస్ఈ ఓరియంటేషన్ కార్యక్రమం

మధురవాడ, జూలై 27, ప్రభాతవార్త



డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల సిఓఇ మధురవాడలో గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకరోజు సిబిఎస్ఈ ఓరియంటేషన్ కార్యక్రమమును ఉభయ జిల్లా సమన్వయ అధికారిణి ఎస్ రూపవతి యొక్క అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ పాల్గొన్నారు. ఎడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ఎస్ఏ విశాఖ ఎన్ బాలాజీ నాయక్ డిసిఓ ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ శ్రీకాకుళం డా.ఈశ్వరి ప్రభాకర్ ప్రిన్సిపల్ విశాఖ వ్యాలీ స్కూల్, డా.వైఎస్ చంద్రశేఖర్ శేఖర్,గౌరవ అతిథులుగా పాల్గొని తమ యొక్క అమూల్య సందేశములు సలహాలు అందజేశారు. తదుపరి మూడుజిల్లాలైన శ్రీకాకుళం విజయనగరం, విశాఖ పట్నం నుంచి ప్రిన్సిపాల్స్ రిసోర్స్ పెర్సన్స్ సబ్జెక్ట్ మీద అనుభవములు పాల్గొని సిబిఎస్ఈ విద్యావిధానం మరియు పరీక్షా విధానంపై అవగాహన కల్పించి తగు సూచనలు తెలియజేశారు. ఈశిక్షణ కార్యక్రమంలో సుమారు వంద మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం వారికి చాలా ప్రయోజనకరంగా ఉందని అందరూ సంతృప్తిని వ్యక్త పరిచారు.

## 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకి ఘన నివాళులు

### టిడిపి నాయకులు పల్లా కార్తీక్, ఇల్లపు ప్రసాదు

అగనంపూడి, జూలై 27, ప్రభాతవార్త



అగనంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో భారతరత్న అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పల్లా కార్తీక్ ప్రసాదు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షిపణి, అణు ఆయుధ కార్యక్రమాల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించిన భారతీయ శాస్త్రవేత్త, రాజకీయ వేత్తా ప్రఖ్యాతిగాంచారు. మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గాల పిలవబడతారు ఆయన యొక్క ఆదర్శాలను తీసుకొని భావితరాల యువత ముందుకు పోవాలని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎం వి కృష్ణారావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ విశాఖ జిల్లా ఓబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తోకాడ రాము, కూటమి నాయకులు గంటకారు అప్పారావు కడవల రమణ, బండారు దంద రమేష్, కొయ్యా జగదీష్, పలక అమ్మత అంద బోయిన మంగరాజు ఉపాధ్యాయులు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆహారాజ్ సైనింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కొండయ్య వలస అంగన్వాడీ పాఠశాల పిల్లలకు స్టేషనరీ సామాగ్రి పల్లా కార్తీక్ చేతుల మీదుగా అందజేశారు.

## శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థి నాయకుని ఎన్నికలు

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త



విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని పెందుర్తి శ్రీ చైతన్య టెక్నో స్కూలు ప్రధానోపాధ్యాయులు పి తారకేశ్వరరావు అన్నారు. పాఠశాలలో ప్రజా స్వామ్యయుతంగా స్టూడెంట్ లీడర్ ఎన్నిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ప్రామాణికమని ఎన్నికల వ్యవస్థ గురించి విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ఏ విధంగా జరుగుతాయో అవగాహన కల్పించామన్నారు. ఉత్తరాంధ్ర పాఠశాలల రీజనల్ ఇన్చార్జి మహమ్మద్ అలీ విజయం సాధించిన విద్యార్థులకు అభినం దనలు తెలియజేశారు. విద్యార్థులు చిన్నప్పటే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. అకాడమిక్ డీన్ ఎస్ వి గోవిందరావు, సీనియర్ ఇంచార్జి ఎం ఆర్ వి శేషగిరి, అసిస్టెంట్ డీన్ వాసు ఈ ఉపాధ్యాయుల ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బుల్లయ్య కళాశాల విద్యార్థుల అపూర్వ కలయిక

జగదాంబ, జూలై 27, ప్రభాతవార్త



స్థానిక బుల్లయ్య కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ 1974-1977 బికామ్ బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయకలయిక శనివారం స్థానిక వాల్తేర్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ఎ.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 50 సంవత్సరాల తర్వాత తామంతా కలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అప్పటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుని వారి అనుభవాలను ఒకరికొకరు ఆత్మీయంగా వారి జీవిత విశేషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్‌క్లబ్ రామారావు,హనుమంతరావు, చందుసుబ్బ వ్యాణ్ణం, రాధాకృష్ణ, రమా,ఉమా, చలపతి, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## గోదావరి - శబరి నదులకు భారీ వరద

చింతూరు, కూనవరం, జూలై 27 ప్రభాతవార్త

గోదావరి-శబరి నదుల ఉగ్రరూపంతో ఊళ్ళన్ని నదులను తలపిస్తున్నాయి.వరద నీరు గ్రామాలను చుట్టుముట్టి ఇండ్లలోకి చేరింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 54అడుగులకు చేరగా చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 42అడుగులు దాటింది. చింతూరు మండల కేంద్రాన్ని వరదనీరు ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలోకి నీరు చేరటంతో బాధితులు సామాన్లను సర్దుకోని పునరావా కేంద్రాలకు తరలివెళ్ళుతున్నారు.ఇప్పటికే 12 రోజులుగా గోదావరి,శబరి నదులు దోపూచులా దుతుండటంతో రహదారుల న్ని నీటముని రవాణా సౌకర్యం లేకుండా పోయింది.ఏపి నుంచి తెలంగాణాలోని భద్రాచలంను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.30 చింతూరు మండలం చట్టి,ఎటపాక మండలం చోడవరం, రాయపేట, కొల్లుగూడెం,భద్రాచలం సమీపంలోని సరస్వతి శిశుమందిర్ వద్ద రహదారి మొత్తం నీటమునిగింది.భద్రాచలం నుంచి నెల్లిపాక మీదుగా కూనవ రం,వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి మొత్తం మునిగిపోయింది.చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారులన్ని నీటము నగటంతో పాటు అనే గ్రామాలు వరదనీటిలో మునిగిపోయాయి. చింతూరు నుంచి ఒరిస్సాను కలిపే యన్. హెచ్.326 గత 14రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది.దాంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.శబరి నదికి ఉపనది అయిన సీలేరు నదిపై ఉన్న గుంటవాడ పూర్తి స్థాయి నీటి మట్టం 59.5అడుగులకు చేరటంతో ఈ రాత్రికి నీటి ని దిగువకు విడుదల చేయనున్నారు. డొంకరాయి డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1036 అడుగులు కాగా భారీ వర్షాలతో ప్రాజెక్టు మొత్తం నిండుకుండలా మారింది.ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి కురుస్తు ఉడటంతో నాలుగు గేట్లను ఎత్తి సుమారు 13124 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు వదులుతున్నారు. చింతూరు మండల కేంద్రాన్ని వరదనీరు ముంచెత్తుతుంది. భద్రాచలం వద్ద తెల్లవారేసరికి గోదావరి నది నీటిమట్టం 56 అడుగులు దాటుతుందని అంచనా. వరద భయంతో ముంపు గ్రామాల ప్రజలు చీకట్లో సైతం సామాగ్రిని ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోల్లో ఎగువ ప్రాంతాలకు ,పునరావా కేంద్రాలకు తరలిపోతు న్నారు. చింతూరు, ఎటపాక, వి.ఆర్.పురం, కూనవరం, వేలేరుపాడు, కుక్కునూరు, దేవిపట్నం, పోలవరం మండలాల్లో అనేక గ్రామాలు వరదనీటిలో చిక్కుకు న్నాయి. విలీన మండలాలు అయిన చింతూరు, ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో 130 గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.48 గ్రామాలను వరదనీరు చుట్టుముట్టగా, మరో 20 గ్రామాలు ఇప్పటికే జలమయం అయ్యాయి. 3045 కుటుంబాలను 54 పునరావాస కేంద్రాలకు తరలించారు.ఈ సంఖ్య క్రమంగా పెరుగుతుంది. జగ్దల్‌పూర్ వద్ద ఇంద్రావతినది నీటి మట్టం క్రమంగా పెరుగుతు ంది.2022 వరదలను మించి ఈ ఏడాది వరదలు వచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది.ఒక వైపు కుంభ వృష్టి,సాధారణ వర్షపాతం కంటె అధికంగా ఈ ఏడాది 34శాతం అధిక వర్షపాతం నమోదుకావటం, ఎగువ ప్రాజెక్టులన్ని నిండకుండలను తలపిస్తున్నాయి. ఎమాత్రం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణా, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు భారీ వర్షసూచన లేక భారీ తుఫానులు ఉంటె వందలాది గ్రామాలు నీటమునగటం ఖాయం.దాంతో పోలవరం ముంపు మండలాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా పోతుంది. ముంపు గ్రామాలన్ని భయం గుప్పెట్లో బిక్కు బిక్కు మంటున్నాయి. ముంపు మండలాల ప్రజలు సైతం అప్రమత్తం అవుతున్నారు.కూర్చుని ఉండి నిండాము నిగిన తరువాఆత బాధపడటం కంటె ముందుచూపుతో ఎగువ ప్రాంతాలకు తరలివెళ్ళుతున్నారు. అధికారులు సైతం ముందస్తు హెచ్చరికలు జారిచేస్తు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలు, లేదా పునరావాస కేంద్రాలకు తరలివెళ్ళని హెచ్చరిస్తున్నారు. జూలై చివరకే ఇలా ఉంటె ఆగష్టు పరిస్ధితి మరింత ఆందోళన కరంగా ఉండే పరిస్ధితి. అధికార యంత్రాంగ మొత్తం ఎటువంటి పరిస్దితి ఎదురైనా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.

## పేలవంగా జరిగిన మాకవరపాలెం సర్వసభ్యసమావేశం

మాకవరపాలెం జూలై 27 ప్రభాతవార్త ః



మహాత్మగాంధీ కస్తూర్బాబాలిక పాఠశాల లో నిర్వహణ ఏవిధంగా జరుగుతుందో తెలియని స్థితి ఏర్పడిందని బూరుగుపాలెం ఎంపిటిసి రుత్తల యర్రాపాత్రుడు సభలో ప్రశ్నించారు. ఈమేరకు శనివారం మాకవ రపాలెం మండల పరిషత్ సర్వసభ్యసమావేశం ఎంపిడిఓ చంద్రరావు అధ్వర్యంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగింది. సభలో ముందుగా వ్యవసాయ శాఖ అధికారి చిరంజీవి కౌలురైతులకు గుర్తింపు కార్డులు పక్రియ జరుగుతుందని అర్హులైన రైతులుయ ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల విధ్యాశాఖ అధికారి మూర్తి మాట్లాడుతున్న సమయంలో యర్రాపాత్రుడు మాట్లాడు తూ కస్తూర్బాబాలికల పాఠశాలలో జరుగుతున్న పనితీరు సరిగాలేదని దీనిపై ఎవరు సమాధానం చెప్పాలో తెలియలేదన్నారు. దీంతో ఎంఇఓ సమాధానం చెబుతూ మండల విద్యాశాఖ పర్యవేక్షణ జరుగుతుందని అవసరమైన సమాచారం గౌరవసభ్యులు తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో పంచాయితీ విస్తరనాధికారి సీతామహాలక్ష్మి సమక్షంలో శాఖపరంగా రెవిన్యూ నుంచి డిప్యూటీ తహశీల్థార్ శంకర్ రావు వైద్యశాఖ నుంచి వైధ్యులు శ్రీవిధ్య,శరిష్మా విధ్యుత్‌శాఖ నుంచి జెఇ బాలకృష్ణ పశుసం వర్ధశాఖ మరికొన్న శాఖల నుంచి అయాఅధికారులు నివేధికలు సభలో చదివి వినిపించారు. అధికారులు సభలో శాఖల పరంగా నివేధికలు చదుతున్నప్పటికి అదే సమయంలో గౌరవస భలో సభ్యులతోపాటు ఇతర అధికారులు సైతం తమకేది పట్టిపట్టనట్లు వ్యవహారించడం కొసమెరుపు.

## అవకతవకలకు పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

జగదాంబ, జూలై 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఓగా డివిఎస్ వర్మను మూడోసారి నియమించడంలో అక్రమాలు జరిగాయని డిసిసిబిలో జరుగుతున్న అవినీతి,అక్రమాలపై సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు విశ్రాంత ఉద్యోగులు, బోలెం వివివిఎస్ఆర్‌జి రామకృష్ణ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బా ్యంకుముఖ్య కార్యనిర్వాహణాధికారి డివిఎస్ వర్మ చేసిన అవినీతి అవకతవకల పై ప్రభుత్వ రిజిస్ట్రార్ నిర్వహించిన ఎంక్వైరీలో పెద్దమొత్తంలో దుర్వినియోగం జరిగిందని నిర్ధారించారని రామకృష్ణ వివరించారు.దీనిపై సర్‌చార్జి విధించి క్రిమినల్ చర్యలకు ఆదేశించిచారన్నారు.సిఇఒ డివిఎస్ వర్మ 2021లో పదవీ విరమణ చేసినప్పటికి రాజకీయ నాయకుల పలుకుబడి ఉపయోగించి కొనసాగుతూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారన్నారని, ఆయన పై చర్యలు తీసుకోలేదని ఆవేదనను వ్యక్తం చేసా రు.ఈ విషయమై ఉన్నతాధికారులకు, మంత్రి అచ్చన్నాయుడికి కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

## గిరిజనుల నీటి సమస్య తీర్చిన జమాల్‌ఖాన్

చింతూరు, జూలై 27, ప్రభాతవార్త:



చట్టి గ్రామంలోని తుర్రం గుంపులో మంచినీటి కష్టాలు ఉన్నట్టు గ్రామస్తులు ప్రముఖ ఆయుర్వే వైద్యుడు జమాల్‌ఖాన్ దృష్టికి వెళ్ళారు.దాంతో స్పందించిన ఆయన బోరువేయించి దానికి హ్యాండిల్ బిగించి శనివారం ప్రారంభించారు.సుమారు రూ॥70వేలు వెచ్చించి తమ నీటి కష్టాలు తీర్చిన జమాల్‌ఖాన్‌ను గ్రామస్తులు అభినందించారు. ముఖ్య అతిధిగా హాజరైన టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ అడిగినవెంటనే పలికె దేవుడిగా జమాల్‌ఖాన్ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.ఎక్కడ ఆపద ఉంటె నాలుగు మండలాల్లో ఆయన పేరు వినిపిస్తుందిని,ఇండ్లు కాలినా,బోరు లేకున్నా,చెరువు, విద్య,వైద్యం, ఫింక్షను,ఆర్ధిక సహాయం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.తుర్రం ముత్తయ్య,చంద్రయ్య,కన్నారావు జెకె ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తురాలకు నాగేశ్వరరావు,సహచరులు నగదు వితరణ

మాకవరపాలెం జూలై 27 ప్రభాతవార్త ః



మాకవరపాలెం మండలం రాచపల్లి పంచాయితీ కార్యదర్శి సహఉద్యోగులు స్నేహు తులు సహకారంతో కిడ్నీవ్యాధి గస్తుడుకి అర్ధిక సహకారం అందించారు. ఈమేరకు శనివారం అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తేగాడ గ్రామానికి చెందిన వై.దేవి(23)అనే అమ్మాయి కిడ్నీవ్యాదితో గత కొంతకాలంగా భాధతో బాధపడుతుంది. ఇటీవల వైధ్యులు అమ్మాయి దేవికి రెండు కిడ్నీలు పూర్తిగా పాడైనట్లు తెలిపారు. ఈవిషయం సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు స్పంధించి కిడ్నివాధి గ్రస్తురాలుకి ఇతోతికంగా సహాయం అందించాలని భావించారు. దీంతో విషయం ఉద్యోగు లు సహస్నేహుతులు కలిపి రూ.40వేలు సమకూర్చారు. సమకూర్చిన 4వేలు రూపాయి లు నగదును తన స్నేహుతులు తోటి ఉద్యోగులతో కలిసి తేగాడ గ్రామంలోని కిడ్నివ్యాది గ్రస్తురాలు కుటుంబ సభ్యులు సమక్షంలో వై.దేవికి నాగేశ్వరరావు తన సహచరులతో కలిసి అందజేసారు.నిరుపేద కుటుంబానికి చెందిన కిడ్నీవ్యాదితో భాధపడుతున్న యువతికి అర్ధిక సహాయం అందజేసిన మానవత్వం చాటుకున్న పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావు తోటి సహచరులను పలువులు అభినందించారు.

## ఐదు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల తనిఖీ

రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో గల ఐదు గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలను శనివారం రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ కె.అబ్బులేం ఆకస్మిక తనిఖీలను చేసారు. జెడ్డంగి, సింగంపల్లి, రాజవొమ్మంగి, అమీనాబాద్, వాతంగి ఆశ్రమోన్నత పాఠశాలల్లో సిసి కెమోరాలు పనితీరుని పరిశీలించారు. విద్యార్ధినులు కావాలినిఅన్ని సౌకర్యాలు అడిగి వివరాలను నమోదు చేసుకున్నారు. రికార్డులను పరిశీలించి స్టాక్‌రూమ్‌ల్లో సరుకులను చూసారు. విద్యార్ధినులు పఠనాశక్తిని చూసారు. ఆరోగ్య పరిస్ధితులు, త్రాగునీటి సౌకర్యాలను సంబందిత ప్రదానోపాధ్యాయులను అడగటం జరిగింది. ఈకార్యక్రమంలో డిడి అబ్బులేం, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డేవిడ్‌రాజు, క్యాంప్‌క్లర్స్ రామచంద్రారెడ్డి, ప్రధానోపాద్యాయులు సుబ్రమణ్యేశ్వరి, శైలజ, నాగసుశీల, విక్టోరియా ప్రమీలారాణి, వార్డెన్లు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం, అనంతపూర్ ఎమ్మెల్యేలకు పంచాయితీరాజ్ చాంబర్ ఘన సత్కారం

పాడేరు,జూలై 27,ప్రభాతవార్త:



రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ మరియు సర్పంచుల సంఘం నాయకులుగా ఉంటూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులుగా కలిశెట్టి అప్పల నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యేగా గుండు శంకర్, అనంతపురం ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ ఘనవిజయం సాధించడంతో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, సర్పంచులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాల రావు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో నిర్వహించడం జరిగిందని రాష్ట్రపంచాయి తీరాజ్ ఉప అధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నా రు. ఈ సందర్భంగాపంచాయితీరాజ్ చాంబర్, సర్పంచులు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు గుండు శంకర్, దగ్గుపాటి ప్రసాద్‌లకు శాలువాలు కప్పి పూలదండులు వేసి పూలబొకెలను అందజేసి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు హాజరై ఎమ్మెల్యేలకు పూలదండులు వేసి బొకెలను అందజేసి పాడేరు శ్రీ మోదకొం డమ్మఅమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రుప్రతాప్‌రెడ్డి, పంచాయితీరాజ్ చాంబర్ ప్రతినిధులు, సభ్యులు, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు హాజరుకావలసి ఉండగా న్యూడిల్లీ పర్యటనలో ఉన్న కారణంగా హాజరుకాలేకపెయారని బొర్రా నాగరాజు తెలిపారు.

## ప్రజాసంక్షేమానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### అర్హులకే పథకాలు అందించడంలో ఎవ్వరికీ భయపడవద్దు : ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త



ప్రజాసంక్షేమానికి అధికారులు సమన్వ యంతో పనిచేస్తూ అర్హులకే పథకాలను అందించడంలో ఎవ్వరికీ భయపడవద్ధని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీ షాదేవి అన్నారు. శనివారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు సమీక్షా సమావేశాన్నియంపి డిఓ ఎల్.యాదగిరేశ్వరరావు ఆద్వర్యంలో నిర్వహించారు. కొన్నిశాఖల అధికారులు సమావేశానికి హాజరుకాలేదని బడదనాంపల్లి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. తీవ్రంగా కురుస్తున్న వర్షాలు వలన విద్యుత్ సమస్య ఎక్కువగా వస్తోందని, సమస్య రాకుండా చూడాలని ఏఇచిన్నబాబుకు ఎమ్మెల్యే సూచించారు. ఏఇని ఇదే మొదటిసారి చూడటం అని డి.శివరామచంద్రరాజు అన్నారు. అప్పుడే విద్యుత్ పోవడంతో ఇలా ఉంటే ఎలా అంటూ ఎమ్మెల్యే అన్నారు. పంచాయతీరాజ్ జెఇ రవితేజ మాట్లాడుతూ తమ శాఖ ఆద్వర్యంలో చేపట్టిన సచివాలయ భవనాలు వివిద దశల్లో ఉన్నాయన్నారు. నెలరోజులులో ఆభవనాలు పూర్తి చేయిస్తానన్నారు. భవన పనుల్లో నాణ్యతా లోపం ఉండరాదని ఎమ్మెల్యే అన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.సుష్మ మాట్లాడుతూ బర్త్‌వెయింటింగు హాలులో విద్యుత్ సమస్యకు ఇన్వయిటర్, 28 మందికి 19 మంది ఆశవర్కర్లు ఉన్నారన్నారు.రాజవొమ్మంగి పిహెచ్‌సి నుండి ఎక్కువగా కేసులు రిఫర్ చేస్తున్నారని ప్రజలు నుండి వినతులు వస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. పేదలకు సకాలంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యసేవలకు వస్తారని వారి పట్ల వెంటనే స్పందించాలన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్పు చేయడానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. జెడ్డంగి పిహెచ్‌సిలో నైట్‌వాచ్‌మెన్ కావాలని డా.యామినిప్రియ అన్నారు.15 రోజులుగా అంబులెన్స్ పనిచేయకపోతే స్థానిక పెద్దల మయిన మాకు చెప్పలేదని గణజాల తాతారావు అన్నారు. అంబులెన్స్ రిపేరు అని ఉన్నతస్థాయి అధికారులకు తెలుపామని డా.యామినిప్రియ అన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు జరుగకుండా సమస్యలను నాదృష్టికి తేవాలని ఎమ్మెల్యే అన్నారు. వెలుగు ద్వారా ఇచ్చే రుణాలు అర్హులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ఏపియం ఆదినారాయణకు సూచించారు. జెడ్డంగిలో జిసిసి పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఇబ్బందులను మేనేజర్ విజయలక్ష్మి వివరించారు.గ్రామస్థాయిలో సారా, బెల్ట్‌షాపులు నివారణకు సచివాలయ మహిళా పోలీసులు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులకు పింఛన్లు అందేలా కృషి చేయాలన్నారు. సచివాలయాలకు వచ్చే ప్రజలకు వెంటనే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అన్నారు. రాజవొమ్మంగిలో వ్యవసాయశాఖ ద్వారా రైతులకు ఎరువులను ప్రభుత్వం ద్వారా అందించడానికి గోడౌన్ లేదని గొల్లపూడి పెద్ధిరాజు, సచివాలయ వ్యవసాయశాఖ ఉద్యోగులు ఎమ్మెల్యేకు తెలిపారు. సొసైటీలో ఎరువులు నిల్వ చేసి రైతులు ఇవ్వడం జరిగేదన్నారు.ఈవిషయంపై పరిశీలన చేసి ఏర్పాటు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఉపాధిహామీ ప్రగతిని ఏపిఓ సురేష్‌కుమార్ వివరించారు. సచివాలయాల్లోఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని పెద్దిరాజు కోరారు. దోమలు వలన వచ్చే వ్యాధులుపై సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ వివరించారు. గ్రామస్థాయిలో సమస్యలనుయంపిడిఓ యాదగిరేశ్వరరావు దృష్టికి తెచ్చి అధికారులు స్థాయిలో పరిష్కారం అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎమ్మెల్యే అర్జీని ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శిరీషాదేవి, భర్త తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు విజయ్‌బాస్కర్ దంపతులను యుటిఎఫ్ నేతలు, ఉపాద్యాయులు, బడదాంపల్లి సచివాలయ ఉద్యోగులు శాలువాలను కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషాదేవి, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్‌బాస్కర్, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాద్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపియం ఆదిఆనారాయణ, ఏపిఓ సురేష్‌కుమార్, ట్రైబుల్ వెల్ఫేర్ డిఇ గౌతమి, ఏఇ వీరభద్రరావు, పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్, సిడిపిఓ యల్.దేవమణి, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, యంపిటిసి నల్లా సత్యనారాయణ, యంఇఓ రాంబాబు, సూరయ్యారెడ్డి, హౌసింగ్ ఏఇ వెంకటరాజు, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొండలఅగ్రహారంలో పారిశుధ్యకార్మికులకు ప్రత్యేక రక్షణ దుస్తులు

మాకవరపాలెం జూలై 27 ప్రభాతవార్త ః



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామంలో ఎటువంటి రోగాలు ప్రభలకుండా ముందస్తు చర్యలో భాగంగా వ్యాధులకు కారణమైన దోమలు నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందని సర్పంచ్ పోలిరెడ్డి అచ్చియ్యమ్మ తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలోని కొండల అ గ్రహారంలో స్ధానిక సర్పంచ్ అచ్చియ్యమ్మ పంచాయితీ కార్యధర్శి హైమావతితో కలిసి గ్రామంలో పారిశుధ్య మెరుగు పత్ర్యేక చర్యలు చేపట్టారు.దీనిలో భాగంగా గ్రామంలోని డ్రైనేజీలోని పూడికతీతతోపాటు కాలువలు శుభ్రం చేయించారు.సీజన్ వ్యాధులు కారణమైన దోమలు నివాణకు కాలువల్లో ఫోమ్ కొట్టడంతోపాటు దోమలు నివారణ మందులు ఫిచికారి చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ పోలిరెడ్డి రమణ మాట్లాడుతూ ఎడతెరుపు లేకుండా వర్షాలు పడుతున్నప్పటికి పారిశుధ్య కార్మికులు నిరంతరం వారి సేవలు అందించడం పట్ల అయన వారిక ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు.దీంతో అయన స్పంధించి సర్పంచ్ అచ్చియ్యమ్మ చేతులమీదగా పారిశుధ్య కార్మికులకు తలకు హెల్మెట్‌తోపాటు వారికి రక్షణకు అవసరమైన ప్రత్యేక ధుస్తులను అందజేసినట్లు తెలిపారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ల లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

విశాఖసిటీ పరిధిలోని సిరిపురం, సీతమ్మధార, కలెక్టరేట్, కంచెరపాలెం, ఏయు, ఎంవిపి, మర్రిపాలెం, ఎన్ఏడి, అసిల్‌మెట్ట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-07-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

### 'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం : 9848306312, 9394123457, 91774 30534,

## వైభవ్ జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకము



9లో

## గంటా శ్రీనివాస్‌తో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా భేటీ



9లో



6లో

### మళ్లీ ఉగ్రరూపం దాల్చిన...

# గోదావరి,శబరి నదులు

- పునరావాస కేంద్రాలకు క్యూ కడుతున్న బాధితులు
- నిండుకుండలా డ్యామ్‌లు-ఎగువ ప్రాంతాల్లో కుంభవృష్టి
- భయం గుప్పెట్లో చింతూరు ఏజెన్సీ ముంపు గ్రామాల ప్రజలు

# జడ్పీ సమావేశం రసాభాస

- గత, ప్రస్తుత ప్రభుత్వాలపై విమర్శల పర్వం
- వైసిపి సభ్యులు, జనసేన ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం
- అజెండా అంశాలు పక్కదారి
- ఐదేళ్ల అనంతరం సభలో గొడవ ఇదే తొలిసారి




9లో



విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జెట్టిని శనివారం దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం నగరంలోని ప్రస్తుత పరిస్థితులు, తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త



సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారిని మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా కప్పస్తంభం వద్ద ఆలింగనం చేసుకొని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

- సింహాచలం, ప్రభాతవార్త



విశాఖలో శనివారం జరిగిన జడ్పీ సమావేశంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలని, ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు కల్పించాలని అధికారులను కోరారు.

**ఎలమంచిలి, ప్రభాతవార్త**

### అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు..

# స్వయంప్రతిపత్తి హోదా




9లో

## ఏపీ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్‌లో బిజినెస్ అమృద్ధి శిక్షణ సమావేశం




9లో

## వరదలకు ఎవరూ ఇబ్బంది పడకూడదు

- అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- బాధితులను పునరావాసాలకు తరలించాలని ఆదేశం



9లో

# అయ్యో..పాపం

- పొదల్లో పసికందు మృతదేహం
- పిఎంపాలెం పిఎస్ పరిధిలోని మారికవలసలో ఘటన



9లో

## నిండుకుండలా.. డొంకరాయి డ్యామ్

- పరిస్థితిని సమీక్షించిన ఉన్నతాధికారులు



చింతూరు, జూలై 27, ప్రభాతవార్త

డొంకరాయి డ్యామ్ నిండుకుండలా మారింది. డ్యామ్ క్యాచ్‌మెంట్ ఏరియాలో కుంభకృష్టి కారణంగా యఫ్‌ఆర్‌యల్ వరకు అదనంగా వరదనీరు వచ్చి చేరుతుంది. దిగువన వరద ప్రభావం ఉండటంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టిన అధికారులు, ఉన్నతాధికారుల సలహాలు,సూచనలు పాటిస్తూ పరిస్థితిని సమీక్షించారు సిఇ వాసుదేవరావు ఓఎం మోతుగూడెం,ఇఇ పి.విజయ్‌కుమార్ సివిల్ డొంకరాయి,బి.బాలక్రిష్ణ డిఇ మోతుగూడెం,శివశంకర్‌రావు, ఏఇ డొంకరాయి,సిహెచ్ శ్రీనివాసరావు డిఇ డొంకరాయి సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 13వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

### కిడ్నాపర్ల చెర నుంచి..


## చిన్నారులను కాపాడిన పోలీసులు

- మీడియాకు వివరాలు వెల్లడించిన వెస్ట్ జోన్ ఏసిపి నరసింహామూర్తి



9లో

## నేడు తేలికపాటి వర్షాలు




సముద్ర మట్టానికి 5.8 నుంచి 7.6 కి.మీ ఎత్తు మధ్య కొనసాగుతున్న షియర్ జోన్ ఏర్పడిందని, సుమారుగా 18 డిగ్రీల ఉత్తర అక్షాంశం వెంబడి వ్యాపించి ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉన్నషియర్ జోన్. ఉత్తర కోస్తా ,యానాంలలో ఈరోజు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తా రాయల సీమలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షము ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం తీరం వెంబడి గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం వుందని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

# యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

పనులు పర్యవేక్షించిన ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్





9లో

## విజయవంతంగా ముగిసిన 'బ్యాక్-ఎండ్ ట్రైనింగ్" కార్యశాల



మాధవధార, జూలై, 27, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఈనెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు" బ్యాక్-ఎండ్ ట్రైనింగ్" కార్యశాల విజయవంతంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్సాహం, నిమగ్నత నిజంగా ప్రశంసనీయమైనవి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వేణుమాధవ్, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చదనానికి ప్రతిరూపం ఉద్దండపురం హైస్కూలు

### పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

నక్కపల్లి, జూలై, 27, (ప్రభాతవార్త)





హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.సత్యారావు ఆధ్వర్యంలో ఉద్దండ పురం హైస్కూలులో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతీ విద్యార్థీ మొక్కలు నాటే అలవాటు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పొడగట్ల వేంకటేశ్వరరావు అన్నారు అనంతరం అందరూ వివిధ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్,వేంకటేశ్వర రావు,ఉమాదేవి, హరితకుమారి , డైమండ్ పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం



(హెచ్. ఎమ్. చోడిశెట్టి సత్యనారాయణ)

పెదబోదుగల్లం, జూలై, 27, ప్రభాతవార్త

శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో హెచ్.ఎమ్. సి.హెచ్. సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు విద్యార్థులకు మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, కె.రమేష్ బాబు, ఎ.శ్రీదేవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు

## రేఖపల్లి, గొల్లగూడెం గ్రామాలను ముంపు జాబితాలో చేర్చాలి

: రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని



వి.ఆర్.పురం, జూలై, 27, ప్రభాతవార్త

రేఖపల్లి, గొల్లగూడెం గ్రామాలను పోలవరం ప్రాజెక్ట్ ముంపు జాబితాలో చేర్చాల్సిన సమయం ఆసన్నమైందని, స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని పేర్కొన్నారు. శనివారం రేఖపల్లి (గొల్లగూడెం) వాసులకు సర్పంచ్ పూనెం సరోజిని, రేఖపల్లి వి.ఆర్.ఒ మడకం దూలయ్య, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణల చేతుల మీదుగా కూరగాయలు, ఇతర నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.

## వెల్లంకిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



ఆనందపురం, జూలై, 27, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకిలో వృక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్య తో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఆ శిబిరంలో 130 మందికి పరీక్షలు చేయగా 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా చేయాలని నిర్ణయించారు. మిగతా వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు కనకరావు,వృక్షఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్,ఓఎస్జి దలాయి శివ,సభ్యులు సాడి శంకర్, కొర్రాయి తేజ,ప్రతాప్,మెహర్, కిరణ్,నాయుడు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి..

నక్కపల్లి, జూలై, 27, (ప్రభాతవార్త)



పారిశుధ్య నిర్మాణ విషయంలో గ్రామంలో అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని క్లీన్ అండ్ గ్రీన్ గ్రామంగా మండలం లోని గొడిచర్ల గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచి అల్లు పార్వతి కోరారు సచివాలయం పరిధిలో పారిశుద్ధంపై అవగాహన గ్రామసభ ఏర్పాటు చేశారు. కార్యదర్శి సాయి లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అల్లు పార్వతి గ్రామ పెద్దలు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు . ఈ కార్యక్రమంలో గ్రామంలో డ్రైనేజీలు శుభ్రతగా చేయాలని ప్రజలు దీని ప్రజల సహకరించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి హాస్పటల్ సిబ్బంది ,సూపర్వైజర్ శ్రీనివాస్ , అపర్ణ ,నల్లల దొరబాబు , అల్లు రమణ, నల్లల రామకృష్ణ , నిట్లా గోవింద్ , నల్లల రత్నాజీ ,ఆచంట వీరబాబు, గార్లంక దివాణం, చింతరెడ్డి చరణ్ ,సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవటంలో ప్రభుత్వం విఫలం



సర్పంచ్,వైసిపి నేత పిట్టా రామారావు.

వి.ఆర్.పురం, జూలై, 27, ప్రభాతవార్త

గోదావరి వరద బాధితులను ఆదుకోవటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి నేత పిట్టా రామారావు ఆరోపించారు. శనివారం వైసిపి నాయకులు చినమట్టపల్లి, రామవరం గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలకు మరపడవలపై చేరుకుని, ఆయా గ్రామాల వెంబడి గుడారాల్లో తలదాచుకుంటున్న వరద బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షులు చిక్కాల బాలు, ఆ పార్టీ నాయకులు బొడ్డు సత్యనారాయణ, కోటం జయరాజు, చీమల కాంతారావు, మాచర్ల వెంగలరావు, మోడెం నరేష్,రేవు బాలరాజు, గూటల నవీన్, గూటల ముత్యాలరావు, మిల్లు దుర్గరావు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయ సాధనకు కృషి

ఆనందపురం, జూలై, 27, ప్రభాతవార్త



భారతదేశాన్ని విశ్వగురువుగా చేయడానికి దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం తీవ్ర కృషిచేశారని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షుడు మమ్ముల తిరుపతి రావు చెప్పారు. మండలంలోని వేములవలస కార్యాలయంలో శనివారం అబ్దుల్కలాం వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం జోషి , రాష్ట్ర కమిటి సంయుక్త కార్యదర్శి కోన ప్రకాష్, కలాం అవార్డు గ్రహీత పచ్చిపులుసు కనకారావు, సభ్యులు కె. నారాయణ రావు, పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, బెహరా రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం తహసీల్దార్‌గా శ్యాంప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



ఆనందపురం, జూలై, 27, ప్రభాతవార్త

ఆనందపురం తహసీల్దార్ గా పి. శ్యామ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్నికల ముందు పెందుర్తి కార్యాలయంలో పనిచేయగా భోగాపురం బదిలీ చేశారు. ఆయనను ప్రస్తుతం ఆనందపురంలో నియమించారు. ఈ మేరకు డీటీ రాజేష్, ఆర్ ఐ మణికంఠ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## ఎలమంచిలి పట్టణ ఎస్ఐగా కె.సావిత్రి బాధ్యతలు స్వీకరణ...

ఎలమంచిలి,జూలై, 27, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణ ఎస్సైగా సావిత్రి శనివారం బాధ్యతలు చేపట్టారు అనకాపల్లి స్పెషల్ బ్రాంచ్ నుండి బదిలీపై ఎలమంచిలి పట్టణ ఎస్సైగా వచ్చారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పాపి నాయుడు ను అనకాపల్లి ఎస్పీ ఆఫీస్ కి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు. పట్టణ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సావిత్రి విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఫ్రెండ్లీ పోలీస్ వింగ్, శాంతిభద్రతలు కర్తవ్యం అని పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ అదుపులోకి తీసుకొస్తామని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాంతిభద్రతలే ప్రధాన ఉద్దేశం అని తెలిపారు

## అక్రమంగా తరలిస్తున్న రాయి ట్రాక్టర్ సీజ్



ఎలమంచిలి,జూలై, 27, ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న రాయి ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్సై సింహాచలం. రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం ఎలమంచిలి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద ట్రాక్టర్ ద్వారా రాయిని తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నమని వీటిని మైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చామని తెలిపారు ఎవరైనా గ్రావెల్ గాని రాయిని గాని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సింహాచలం తెలియజేశారు.

## మంత్రి అచ్చన్న నాయుడును కలసిన కొప్పిశెట్టి

నక్కపల్లి, జూలై, 27, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్న నాయుడు ను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో అమరావతిలోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కలిశారు. ఈ సందర్భంగా రైతులకు సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేష్ తో పాటు పలువురు పార్టీ నాయకులు మంత్రి అచ్చన్న నాయుడును కలిశారు.




భీమిని పట్నం కొత్తగా చార్జెస్ తీసుకున్న తాసిల్దార్ పి రామారావు.
భీమునిపట్నం, జూలై 27, ప్రభాత వార్త

## కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసిన అధికారులు : వార్త కథనానికి స్పందన



ఆనందపురం, జూలై, 27, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని చందక పంచాయతీ జగన్నాథపురంలో ఒరిగి పోయిన విద్యుత్ స్తంభం స్థానంలో అధికారులు కొత్తది ఏర్పాటు చేసారు. ఒరిగిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. గ్రామం మధ్యలో నుంచి ఉన్న విద్యుత్ లైన్ స్తంభం గత కొన్ని రోజులుగా పక్కకు ఒరిగిపోవడం తో ప్రమాద భరితంగా మారింది. కొత్త స్తంభం ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

గాజువాక, జూలై, 27,ప్రభాతవార్త



విశాఖపట్నం జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతాలలో చిరువ్యాపారమే జీవనాధారంగా జీవిస్తున్న చిరు వ్యాపారులకు గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు.పట్ల లత, రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ లంక లత మాట్లాడుతూ జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ జెడి ఫౌండేషన్ స్థాపించి ఎంతోమంది పేదలకు అండగా నిలబడుతున్నారని, సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆశ,తాడి వరలక్ష్మి, లంక మల్లికా తదితరులు పాల్గొన్నారు.



## విద్యా కానుక కిట్లు పంపిణీ

గాజువాక, జూలై, 27,ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో మల్కాపురం ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు విద్యా కానుక కిట్లును పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి. గణబాబు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 61వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి సోమేశ్, విశాఖ పార్లమెంటరీ టీడీపీ కార్యదర్శి కాకి పోలిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో గొంతెన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

కసింకోట జూలై, 27, ప్రభాతవార్త



శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పల్లపు సోమవారం గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో సమగ్ర శిక్ష నేషనల్ గ్రీన్ కోర్ కమిటీ వారి ఆధ్వర్యంలో పల్లపు సోమవారం గ్రామ సర్పంచ్ మరియు రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతున శ్రీనివాసరావు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పివిఆర్ ప్రసాద్, స్నేహలత కలసి పాఠశాల సమస్యలను గొంతున శ్రీనివాసరావుకు వివరించారు. పాఠశాల సమస్యలను ఎమ్మెల్యే కొంతాల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సత్యనారాయణతో సమీక్షించి పాఠశాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గొంతి న చిరంజీవి, పాల సంఘం అధ్యక్షులు గూడుపు ప్రకాష్, మండపాటి అధికార ప్రతినిధి జేరిపోతుల నూక నాయుడు, ఉప్పులూరి అప్పలనాయుడు, కోర్ కమిటీ సభ్యులు, తేరపల్లి శ్రీను, నార పిన్ని ప్రసాద్, మందపల్లి శివ తదితరులు పాల్గొన్నారు

## 11 మండలాల పరిధిలో పారిశుద్ధ్య పక్షోత్సవాలు



పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త

రాష్ట్ర పంచాయితీ రాజ్ & గ్రామీణాభివృద్ధి సంచాలకులు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు పాడేరు డివిజన్ పరిధిలోని 11 మండలాల పరిధిలో పారిశుధ్య పక్షోత్సవాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెల 25 వ తేదీ నుండి ఆగష్టు 10 వ తేదీ వరకూ గ్రామ పంచాయతీలలో ఒకొక్క రోజు ఒకొక్క కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మొదటి రెండురోజులు పిచ్చి మొక్కలు తొలగింపు మరియు డ్రై డే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. శనివారం పంచాయితీలలో మురుగు నీరు నిల్వ వున్న ప్రదేశాలను గుర్తించి, సదరు నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ జారవిడచి దోమలను లార్వా స్థాయిలో నిర్మూలించే కార్యక్రమం చేపట్టారు. పాడేరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన కార్ర్యమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పాల్గొన్నారు.

## పాడేరు ఆసుపత్రిలో రొట్టెలు పంపిణీ

### రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక :

పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త



భారత దేశ అంతరీక్ష పరిశోధన కు డా,, ఏ పి జే అబ్దుల్ కలాం ఇస్రో శాస్త్ర వేత్తగా విశేష కృషి చేశారని నేటి ఇస్రో అభివృద్ధి డా,, ఏ పి జే అబ్దుల్ కలాం ద్వారానే జరిగింది అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అన్నారు,శనివారం పాడేరు బీజేపీ జిల్లా కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా డా,, ఏ పీ జె అబ్దుల్ కలాం 9 వర్ధంతి సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో నివాళులు అర్పించిన బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాపిటి రాజు, బీజేపీ జిల్లా ప్రదాన కార్యదర్సులు సల్లా రామకృష్ణ, డా, రాఘవేంద్రరావు ,బీజేపీ నాయకులు కుడుముల వెంకట రమణ ,త్రినాథ్ తదితరులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం పాడేరు జిల్లా 200 పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రొట్టెలు పంపిణీ చేశారు,

## తుపానులో కొట్టుకుపోయిన వంతెనలను నిర్మాణం చేపట్టాలి,చింతపల్లి

## సి.హెచ్.సి లో ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ఏర్పాటు చేయాలి:

### పి.ఓ తో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్:



పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పి.ఓ ను మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కలిసారు. ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో తక్షణమే పడిపోయిన వంతెనలను ఎస్టిమేషన్ వేసి వంతెనలను మరమ్మతులు చేసేలా చూడాలన్నారు. అలాగే చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆల్ట్రా సౌండ్ స్కాన్ మిషన్ ఏర్పాటు చేయాలనీ కోరారు. పిఒ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,గుంటగన్నెల మాజీ సర్పంచ్ గెన్ను, ముంచంగిపుట్టు ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, అరకు పార్లమెంట్ టి ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి మండ్యగురు స్వామి,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,మాజీ సర్పంచులు కూడా వెంకటరావు, పెల్లమల రామలింగం,నరంజి ప్రసాద్, టీడీపీ నాయకులు బుక్క జగదీశ్,కిల్లో లైకోన్,రామారావు, కొర్ర శేషు, నాగేష్ మురళి,సాగర్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాలు కారణంగా నష్టపోయిన ప్రతి ఇక్కరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి:

### ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్:

పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త



వర్షాలు కారణంగా నష్ట పోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ డిమాండ్ చేసారు ఆయన మాట్లాడుతూ మొన్న రాత్రి కురిసిన వర్షాలకు పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ కుంతుర్ల గ్రామంలో అంగనైని రాంబాబు అనే గిరిజనుడు వాలా ఇంట్లో కుటుంబం నిద్రిస్తున్న సమయంలో ఇంటి ముందున్న సిల్వర్ చెట్టు ఇంటి పై పడి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయింది అలాగే ఇంట్లో ఉన్న 10 బస్తాలా ధన్యం వర్షానికి తడిచి పాడైపోయింది కుటుంబ సభ్యులకు ఏమి జరగకపోవడంతో కుటుంబ సభ్యులు అందరూ క్షేమంగా బయటపడ్డారు వంట సమగ్రి మొత్తం పాడైపోయింది అని అంగనైని రాంబాబు తెలిపారు అలాగే అంగనైని రాంబాబు కుటుంబానికి అన్నివిధాలుగా ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని అయన కోరారు.

## చెన్నయ్యపాలెంలో డెంగ్యూ పై అవగాహన ర్యాలీ

### డ్రైడే ద్వారా లార్వా నిర్మూలన.. - వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి




గొలుగొండ జూలై, 27, ప్రభాతవార్త

డెంగ్యూ వ్యాధి నిర్మూలనపై వారోత్సవాలు చిన్నయ్యపాలెం లో సర్పంచ్ సింగంపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. డెంగ్యూ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆదేశాలతో ఏఎన్ఎం సత్యవేణి, ఎం ఎల్ హెచ్ పి షికీనా, ఆశ వర్కర్లు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో...

## విద్య, వైద్యం, వ్యవసాయ శాఖ పని తీరుపై జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు ప్రస్తావన...

గొలుగొండ జూలై, 27, ప్రభాతవార్త



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా విభజన హామీలతో పాటు గొలుగొండ మండలంలో వివిధ శాఖల పనితీరుపై జడ్పిటిసి స్వర్ల వెంకటగిరి బాబు చర్చించారు. జిల్లా విభజన అనంతరం హామీలు మిగిలిపోయాయని వీటి అమ్మలకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వరి నారుమళ్ళ మునకకు గురైన నష్ట నివారణ చర్యలు ఏ విధంగా చేపడుతున్నారని అధికారులను ప్రశ్నించారు. దోమతెరల పంపిణీ చేపట్టాలని ఆరోగ్య శాఖను కోరారు. చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో 99 శాతం ఉత్తీర్ణత సాధిస్తుంటే, ప్రభుత్వ పాఠశాలలో 80 శాతం నుంచి ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారని అన్నారు. అలాగే జిల్లా పరిషత్ సమావేశంలో పలు అంశాలపై చర్చించేందుకు సమయం సరిపోలేదని సమయం పెంచాలని ఈ సందర్భంగా కోరారు.

## గాజువాకలో పెంటమాంబ పండగ మహోత్సవం



గాజువాక, జూలై, 27,ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు పరిధి దయాల్ నగర్లో పెంటమాంబ పండగ మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు అమ్మవారి కలశ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలు ఈ గ్రామ ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు చేయమంటే భయం ఎందుకు బాబూ

అరకు ఎమ్మెల్యే - రేగం మత్స్య లింగం



అరకులోయ, జూలై, 27, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయమంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మళ్లీ వచ్చి ఉంటే ఇప్పటికే పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అమ్మ ఒడి కింద ఆర్థిక సాయం అందేదని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో జీవో నెంబర్ 3 అమలు చేస్తామని ప్రత్యేకంగా హామీ ఇచ్చి దాని గురించి కనీసం నోరు ఎత్తకపోవడంతో దుర్మార్గం అన్నారు. పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలను నియమిస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్న నేతలు ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం అప్పిస్తే అదేదో ఉచిత సాయం కింద గొప్పలు చెప్పడం ఏంటని ఆయన విమర్శించారు.

## ఆగస్టు 1, 2 తేదీల్లో పింఛను పంపిణీ: ఇళ్ల వద్ద అందరూ అందుబాటులో ఉండాలి

పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త

సెర్ప్ సీఈవో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగస్టు 1, 2 తేదీల్లో పింఛను పంపిణీ చేపట్టనున్నామని పాడేరు ఎంపీడీఓ సాయి నవీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కావున పాడేరు మండలంలోని పౌరులందరూ పింఛను మొత్తాన్ని కోల్పోకుండా ఈ రెండు రోజుల్లో వారి స్వంత నివాసాలలో అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసారు.

## అరకులోయలో పారిశుద్ధ్య పక్షోత్సవాలు ర్యాలీ

అరకులోయ, జూలై, 27, ప్రభాతవార్త



అరకులోయ లో శనివారం పారిశుద్ధ్య పక్షోత్సవాలు ర్యాలీ జరిగింది. స్థానిక ఎంపీడీవో వెంకటేష్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా కొనసాగింది. పారిశుద్ధ్య పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ప్లాస్టిక్ ను నిషేధించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ , డయేరియా వంటి వ్యాధులు నివారణే లక్ష్యమన్నారు. పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యతని ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేష్, సర్పంచ్ దాసుబాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈవో రాజ్ కుమార్ , పంచాయతీ పాలకవర్గం సభ్యులు , టిడిపి నాయకులు నాగరాజు, చందు పాడి తదితరులు పాల్గొన్నారు .

## గ్రేడ్-5 కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలి



దుప్పులవాడ సర్పంచ్ కేలేబు కుమారి

గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు డివిజన్లో పనిచేస్తున్న గ్రేడ్-5 పంచాయితీ కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలని జీకేవీది మండలం దుప్పులవాడ పంచాయితీ సర్పంచ్ కేలేబు కుమారి ప్రభుత్వాన్ని కోరారు.శ నివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మీడియాతో మాట్లాడారు. అల్లూరి జిల్లాలో గత వైసిపి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి గ్రేడ్ -5 పంచాయితీ కార్యదర్శులను నియమించినప్పటికీ వారికి డిడిఓ అధికారాలు కల్పించకపోవడంతో పంచాయితీల్లో సాధారణ పనుల సమస్య పరిష్కారం, పూర్తిస్థాయిలో తమ విధులు నిర్వర్తించలేకపోతున్నారని తెలిపారు. మారుమూల మండలమైన జీకేవిధి మండలంలోని 16 పంచాయితీల సర్పంచులు గ్రేడ్ 5 కార్యదర్శులకు డి డి వో అధికారాలు కల్పించాలని ఆమె కోరారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి .పద్మారావు పర్యటన

ముంచంగిపుట్టు, జూలై, 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని తుపాను ప్రభావిత ప్రాంతంలో వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు. శనివారంపర్యటించారు. గుర్రాలబయలు గ్రామం బోగడైతు భగీరదీ, కొర్ర లోకినాథ్ ల ఇల్లు వర్షానికి తడిసి కూలిపోవడంతో బాధిత కుటుంబాలను పరామర్శించారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లను గుర్తించి వాటికి ప్రభుత్వం టార్పాలిన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, లోకినాథ్, రాంప్రసాద్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న స్థానిక నాయకులు..



ఎటపాక, జూలై, 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని తోట పల్లి గ్రామంలో గోదావరి వరదల సహాయక చర్యల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ శనివారం తోటంపల్లి గ్రామంలో పర్యటించి గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మోసం రాజులు,టీడిపి సీనియర్ నాయకులు భాచినేని మల్లయ్య, దుద్దుకూరి సతీష్,కొండయ్య,నలజల కోటి,మల్లికార్జున్,తదితరులు ఉన్నారు.

## సీలేరు పెద్ద డ్యాం నీరు విడుదలకు సన్నాహాలు

### డ్యాం పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీలేరు సర్పంచ్ పాంగి దుర్జో



గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త

మండలంలోని సీలేరు పెద్ద డ్యాం లో నీరు ఎక్కువ కావడం వలన రాగల మూడు రోజులలో ఏ సమయంలోనైనా డ్యాం గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం అధికంగా ఉందని సీలేరు పంచాయితీ సర్పంచ్ దుర్జో తెలిపారు. పెద్ద డ్యాం పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించామన్నారు. డ్యాం పరిధిలో ఉన్న సీలేరు చింతపల్లి క్యాంపు లైకోన్నూర్ సింధూరపల్లి పార్వతీ నగర్ టిఆర్సి క్యాంప్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు గాని ఇతర కార్యక్రమాలకు గాని డ్యాం పరిసర ప్రాంతాలకు వెళ్ళరాదని ప్రజలను కోరారు.

## అంగవైకల్యంతో ఉన్న బాధితురాలకు వీల్ చైర్ అందుజేత



భీమునిపట్నం జూలై, 27, ప్రభాతవార్త

వీఎంసీ 1వ వార్డు పరిధిలో పాత 7వ వార్డు సంతపేట లో నివసిస్తున్న గుర్ల యార్ని కుమారికి జనసేన పార్టీ అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి తాతా రవి వీల్ చైర్ అందజేశారు ఈ ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు సుబ్బారావు, వేణుగోపాల్, రమేష్, తారకేష్, సూర్య పాల్గొన్నారు

## జీఓ నెంబర్ 117 పునరాలోచించాలి

భీమునిపట్నం జూలై, 27, ప్రభాతవార్త



జీఓ నెంబర్ 117 పునరాలోచించమని గంటా రవితేజ ని వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా భీమిలి శాసనసభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు కుమారడు గంటా రవితేజ భీమిలి ప్రభుత్వ పాఠశాల విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జీవో 117 సమస్య నేరుగా ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని త్వరలోనే ప్రభుత్వం దీనికి సంబంధించినటువంటి మంచి నిర్ణయాన్ని తీసుకుబోతుందని తెలిపారు. ఈ జీవో వలన వస్తున్న సమస్యలను అర్థం చేసుకుని, జీఓ నెంబర్ 117 విషయమై పునరాలోచించమని కోరుకుంటున్నామని వృక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాకర సురేష్ కుమార్ తెలిపారు.

## పారిశుద్ధ్యం ప్రత్యేక డ్రైవ్.. పరిశుభ్రమవుతున్న పంచాయతీలు..



గొలుగొండ జూలై, 27, ప్రభాతవార్త

పంచాయితీల్లో పారిశుద్ధ్యం పనులు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ద్వారా ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో పాత కృష్ణాదేవిపేట, ఏ ఎల్ పురం తోపాటు అన్ని గ్రామపంచాయతీలో అధికారులు పారిశుధ్యం పనులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య స్థితిగతులు ఉండేలా గ్రామాల్లో పారిశుధ్యం పనులు ముమ్మరంగా చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లు సత్యం నాయుడు,లోచుల సుజాత, పంచాయతీ కార్యదర్శులు కిరణ్మయి, శ్రీనివాసరావు, సచివాలయం కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్లకు ఈ కేవైసీ తప్పనిసరి : గ్యాస్ కేంద్రం మేనేజర్ కృష్ణ

గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త



మండలంలోని గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని గూడెంకొత్తవీధి గ్యాస్ కేంద్రం మేనేజర్ కృష్ణ తెలిపారు. మండలంలో సుమారు 8500 గ్యాస్ కనెక్షన్లు ఉండగా వాటిలో అధిక శాతం ఉపయోగంలో లేనివే ఉన్నాయని వాటిని పునరుద్ధరించుకోవలసిన బాధ్యత ప్రతి గ్యాస్ వినియోగదారులపై ఉందన్నారు. గ్యాస్ ఈ కేవైసీ చేయించుకునే లబ్ధిదారులకు ఆగస్టు 31 వరకు మాత్రమే సమయం ఉందని ఈ సమయంలో గానీ తమ ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## నిజాయితీగా ప్రజాసేవ చేయండి

**క్రైమ్ రివ్యూ సమావేశంలో పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి**



విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త

నిబద్ధతతో నిజాయితీగా పనిచేస్తే రివార్డులతో ప్రోత్సహిస్తానని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. శనివారం ఉదయం పోలీస్ కమిషనరేట్‌లో క్రైమ్ రివ్యూ సమావేశాన్ని సీపీ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిబ్బంది అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులు చేసిన వారిపై, భూకబ్జాదారులపై కేసులు నమోదు చేసి రౌడీషీట్లు తెరుస్తామని హెచ్చరించారు. ప్రతినెల క్రైమ్ మీటింగ్ శనివారం పూట పెడతామని తెలిపారు.అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 91 మంది పోలీసు సిబ్బందికి సీపీ రివార్డులు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీలు అజిత వేజేండ్ల, తుహిన్ సిన్హా, క్రైమ్ డిసిపి వెంకటరత్నం ,ఏడిసిపి సిహెచ్ వివేకానంద, సిఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నాపర్ చెర నుండి చిన్నారులను కాపాడిన పోలీసులు

**మీడియాకు వివరాలు వెల్లడించిన వెస్ట్ జోన్ ఏసిపి అన్నెపు నరసింహమూర్తి**

విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త



కిడ్నాపర్ చెర నుండి పోలీసులు చిన్నారులను కాపాడి హీరోలుగా నిలిచారు. ఈ మేరకు శనివారం వెస్ట్ ఏసిపి కార్యాలయంలో ఏసిపి అన్నెపు నరసింహమూర్తి కేసు వివరాలను మీడియాకు తెలిపారు. ఒడిశా, గంజాం జిల్లా, కొలికోట్ ప్రాంతానికి చెందిన మినతి ప్రధాన్ పిల్లలతో పెందుర్తి నియోజకవర్గం, నరవలో కూలి పనులు చేసుకుంటూ నివాసం ఉంటుంది. అదే రాష్ట్రానికి చెందిన నిందితుడు వాసుదేవ జెల్లీ కూడా నరవలో ఉంటూ కూలీపనులు చేసుకుంటున్నాడు. తల్లి మినతి ప్రధాన్ కు ఒక సోదరి ఉంది. కొద్దిపాటి పరిచయంతో నిందితుడు ఆమె సోదరిని తనకు ఇచ్చి వివాహం చేయమని మినతి ప్రధాన్ ను కోరాడు. అందుకు ఆమె నిరాకరించడంతో ఈ నెల 18న మినతి ప్రధాన్ ఇద్దరి పిల్లలను నిందితుడు కిడ్నాప్ చేసి తరలించుకు పోయాడు. తల్లి అదే రోజు సాయంత్రం కూలి పని అనంతరం ఇంటికి వచ్చి చూసేసరికి ఇద్దరు పిల్లలు కనిపించకపోవడంతో ఒడిశాకు వెళ్లి అక్కడ కాళికోట్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. వెంటనే అక్కడి పోలీసులు జీరో ఎఫ్. ఐ. ఆర్. నమోదు చేసి పెందుర్తి పోలీసులకు కేసును బదిలీ చేశారు. ఇక్కడి పోలీసులు కేసు నమోదు చేసి, ఈ నెల 22న ఎస్.ఐ. సింహాచలం, సిబ్బందిని ఏసిపి ఒడిశా కు పంపారు. నిందితుని ఫోన్ కాల్ ఆధారంగా కిడ్నాపర్ ను అదుపులోకి తీసుకొని, పెందుర్తి పోలీస్ స్టేషన్ కి పోలీసులు తీసుకువచ్చి, పిల్లలను తల్లికి అప్పగించారు. ఈ మేరకు నిందితుడు వాసుదేవ జెల్లిని పోలీసులు అరెస్టు చేసి కోర్టు ద్వారా రిమాండ్ కు తరలించారు. కేసును చేదించిన పెందుర్తి ఎస్. ఐ. సింహాచలం, సిబ్బందిని ఈ మేరకు ఏసిపి అన్నెపు నరసింహామూర్తి అభినందించారు.

## సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా ప్రాధాన్యం

**కరాసా పోలీసు క్వార్టర్స్ ను మరోసారి సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**



విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని కరాసా వద్ద గల పోలీసు క్వార్టర్స్ ను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి శనివారం మరోసారి సందర్శించారు. ఈ నెల 15 వ తేదీన ఆయన పోలీసు క్వార్టర్స్ ను సందర్శించి, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన విషయం విధితమే. ఈ మేరకు పనులు పూర్తయిన తీరును ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది వారి కుటుంబసభ్యుల సంక్షేమానికి ఎల్లవేళలా ప్రాధాన్యం ఇస్తామన్నారు. దీంతో కమిషనర్ కి పోలీస్ క్వార్టర్స్ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

## యువతుల ఇంటిపై పెట్రోల్ పోసి బెదిరించిన నిందితుడు అరెస్ట్

**గంట వ్యవధిలో నేరస్తుడిని పట్టుకొన్న పోలీసులు**

విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త



యువతుల ఇంటిపై పెట్రోల్ పోసి బెదిరించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జ్ఞానాపురం రాసవీధికి చెందిన చుక్క శివ శంకర్ అలియాస్ ఈశ్వర్ అలియాస్ పుచ్చుగుడు అనే యువకుడు తనకి పరిచయమున్న యువతుల వెంట పడుతూ వచ్చాడు . అతని కోరికను యువతులు నిరాకరించడంతో శుక్రవారం ఆశీలమెట్టలో యువతుల ఇంటికి వెళ్లి వారి ఇంటిపై పెట్రోల్ పోసి బెదిరించాడు. ఇంతలో పోలీసులు వస్తున్నట్టు గమనించి పరారయ్యాడు. .ఈ మేరకు బాధితులు ఫిర్యాదు మేరకు ఎయిర్పోర్టు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలు ను నియమించి ఒక గంట లోపు నిందుతుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందుతుడు పై 307 ఐపిసి ( 109 బిఎన్ఎస్ ) చట్టం కింద నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## వరదల వల్ల ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదు : -జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, జూలై, 27, ప్రభాతవార్త



గోదావరి శబరి వరదలు నేపథ్యంలో వరద బాధితులు ఎవరూ ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం వరద నోడల్ అధికారులు, తాసిల్దార్లు ఎంపీడీవోలు జిల్లా అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని, ఎలువంటి ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. గోదావరి నీటిమట్టం కొంచెం పెరుగుతున్న నేపథ్యంలో ఆ పరిసర లోతట్టు ప్రాంతాలలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముందుగా గ్రామస్థాయి కమిటీలను అప్రమత్తం చేయాలని వరద నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్, ఐటీడీఏ పీవోలు, సూరజ్ గనోరే, వి చైతన్య, సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, నాలుగు మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవోలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలి

**విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త



పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ సేవలు అందించాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం పోలీస్ అధికారులతో నెలవారీ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ విభాగాల పనితీరును ఆయన సమీక్షించారు.ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.ఫకీరప్ప, డి.సి.పి-1 అజితా వేజెండ్ల , డి.సి.పి-2 తుహిన్ సిన్హా, డి.సి.పి.(క్రైమ్) పి.వెంకట రత్నం నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు,నగర ఏ.డి.సి.పి లు, సంబంధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దివీస్ ఉద్యోగి మృతి

ఆనందపురం, జూలై, 27, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని దుక్కవానిపాలెం టోల్ ప్లాజా వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దివీస్ ఉద్యోగి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఉప్పల రాధాకృష్ణమూర్తి అనే వ్యక్తి గత 20 ఏళ్లుగా తగరపువలస వద్ద ఉన్న దివీస్ కంపెనీలో ఫిట్టర్ గా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం స్టీల్ లోడ్ తీసుకుని గాజువాక వెళ్లాడు. అక్కడ సరుకును అన్ లోడు చేసి తిరిగి వస్తుండగా అతనికి దాహం వేయడంతో హైవేలో దుక్కవానిపాలెం వద్ద ఉన్న టోల్ ప్లాజా వద్ద వాహనాన్ని ఆపాడు. రోడ్డు మధ్యలో నుంచి నడుచుకుంటూ షాపు వద్దకు రాధాకృష్ణమూర్తి వెళుతుండగా ఆనందపురం వైపు నుంచి పెందుర్తి వెళ్తున్న క్రేన్ బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో రోడ్డుపై పడిపోయిన రాధాకృష్ణమూర్తి పైనుంచి క్రేన్ చక్రాలు వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య ఉప్పల లక్ష్మీపరిమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ టీవీ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇళ్ల చోరీల నేరస్తుడు అరెస్ట్

**- 36.76 గ్రాముల బంగారం ,2604.87 గ్రాముల వెండి ,రూ 31.200 లు స్వాధీనం**

విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇళ్ల చోరీలకు పాల్పడిన పాత నేరస్తుడిని నేర విభాగ పోలీసులు అరెస్ట్ చేసారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డిసిపి వెంకటరత్నం అరెస్ట్ వివరాలను తెలియజేశారు. పెదజాలారిపేట ,గాంధీ సెంటర్ లో నివాసం ఉండే గెంబలి శారద అనే మహిళా ఇంటిలో ఈ నెల 23వ తేదీన తెల్లవారుజాము 4. 30 గంటల సమయంలో చోరీ జరిగింది. దొంగలు ప్రవేశించి బీరువాలో ఉన్న 6 తులాల బంగారం,3 కేజీల వెండి ,రూ. 45 వేల నగదును కాజేశారు .. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంవిపి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం పెదజాలరి పేట ,బాపూజీ నగర్ కు చెందిన పాత నేరస్తుడు గుర్రపు శివ దొంగతనం చేసినట్టు గుర్తించారు. దీంతో మధ్యాహ్నం శనివారం పెదవల్టేర్ డిపో, పెదవల్టేర్ , వద్ద పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. అతని నుండి 36.76 గ్రాముల బంగారం ,2604.87 గ్రాముల వెండి ,రూ 31,200 లు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నేరస్తుడు పై సుమారు 18 కేసులు ఉన్నట్టు డిసిపి తెలిపారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలు చేస్తున్నట్టు తెలియపరు.

## రెండు రోజుల్లో ఫించన్లు పంపిణీ పూర్తి చేయాలి

అనకాపల్లి, జూలై, 27, ప్రభాతవార్త



ఆగస్టు1వ తేదిన పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఎస్ఈఆర్పీ (సేర్ప్) సీఈఓ పలు సూచనలు చేసారని ఎంపిడిఓ పీ వీ వీ మోహన్ కుమార్ అన్నారు. మండల సమావేశ మందిరంలో పింఛన్ల పంపిణి పై పంచాయతీ, సచివాలయం, రెవెన్యూ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదిన పింఛన్ల పంపిణీ కోసం నియమించబడిన అందరు సిబ్బంది ఉదయం 6.00 గంటలకు పంపిణీ ప్రారంభించాలన్నారు. సెక్రటేరియట్ వారీగా పెన్షన్ మొత్తాలు ఇప్పటికే అన్ని సంభందిత కార్యాలయాలకు పంపించారని, 2వ తేదీన చెల్లింపు పూర్తయిన తర్వాత, చెల్లించని మొత్తాన్ని రెండు రోజుల్లోపు సేర్ప్ కి తిరిగి చెల్లించాలి అన్నారు. చెల్లించని పించన్లన్నింటికీ చెల్లించని కారణాలు సంక్షేమ సహాయకులు 5వ తేదీన లేదా అంతకు ముందు ఆన్లైన్ నందు తప్పనిసరిగా పొందుపరచాలి అన్నారు. ప్రతి గంట ప్రాతిపదికన పింఛన్లు పంపిణి కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, మొదటి రోజు పంపిణి పూర్తి చేసేలా చూసుకోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం దరఖాస్తుల గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు

అనకాపల్లి, జూలై, 27, ప్రభాతవార్త

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం 2025 దరఖాస్తుల గడువు ఆగస్టు 31 వరకూ పొడిగించడం జరిగిందని ఏపీ ఎస్సీపీసీఆర్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని జిల్లాలతో పాటు అనకాపల్లి జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 5 సంవత్సరంల పైబడి 18 సంవత్సరాలకు మించని వయస్సు ఉన్న (ఈ సంవత్సరం జులై 31 నాటికి) వయస్సు గల భారతదేశంలో నివసిస్తున్న ఏ చిన్నారి అయినా ఈ అవార్డుకు అర్హులు. కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సారధ్యంలో పురస్కారాలకు దరఖాస్తులను గతంలో జూలై 31 చివరి రోజుగా ప్రభుత్వం గడువు విధించిందని అన్నారు. ఈ గడువు పెంపు చేయాల్సిందిగా దేశ వ్యాప్తంగా అందిన విజ్ఞప్తులను పరిశీలనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు దరఖాస్తుల స్వీకరణకు గడువు కల్పించిందని అన్నారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనపరుస్తున్న భారత దేశ సంతతికి చెందిన బాలలు ఈ వెబ్సైట్, https://awards.gov.in% నందు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకునేందుకు విరివిగా బాలలకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టేలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు ఏపి ఎస్సి పిసిఆర్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

## అయ్యో.. పాపం

### పొదల్లో పసికందు మృతదేహం

### పిఎంపాలెం పీఎస్ పరిధి మారికవలసలో ఘటన



విశాఖ క్రైమ్, జూలై, 27, ప్రభాతవార్త

అమ్మ పొత్తిళ్లలో ఉండాల్సిన పసికందు పొదల్లో మృతదేహంగా ప్రత్యక్షమైంది. విశాఖ నగరంలోని 6 నెలల పసికందును గుర్తుతెలియని వ్యక్తులు పొదల్లో విసిరేసి వెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో అమానుష ఘటన చోటు చేసుకుంది.శనివారం ఉదయం మధురవాడ ,మారికావలస సమీపంలోని పొదల్లో స్థానికులు సుమారు 5 నుండి 6 నెలల పసికందు మృతదేహాన్ని గుర్తించారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు. శిశువు మృతదేహాన్ని కేజీహెచ్ తరలించారు. మారికవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పసికందు అదృశ్యమైన కేసులు నమోదు అయ్యాయా లేదా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు పిఎంపాలెం సిఐ రామకృష్ణ తెలిపారు. కన్న బంధం తీపి లేకుండా శిశువును పొదల్లో ఎలా పడేశారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**దోమ కాటుకు గురికాకండి - అనారోగ్యాన్ని తరిమి కొట్టండి :ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**



గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త

అపరిశుభ్రత కారణంగా దోమకాటుకు గురై అనారోగ్యం బారిన పడతామని పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు.శనివారం మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి నీటి నిల్వ ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్బి పాపారావు,పంచాయితీ సర్పంచ్ కొర్ర సుభద్ర, కార్యదర్శి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బంది ద్వారానే నేరుగా ఇంటింటికే పింఛన్ల పంపిణీ

**ఎంపీడీవో ఉమామహేశ్వరరావు**

గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెల ఒకటవ తేదీన పంపిణీ చేసే సామాజిక పింఛన్లను సిబ్బంది ద్వారానే నేరుగా ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు. మండలానికి సంబంధించి 7714 పింఛన్లకు 3.20 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఒకటో తారీకు ఉదయం ఐదున్నర గంటల నుండి సాయంకాలం వరకు 99 శాతం పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

## జీకేవీధిలో కూలిన మెట్రో లైట్స్ స్తంభం



గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన మెట్రోలైట్ స్తంభం కురుస్తున్న వర్షాలకు నేల కూలింది. గతంలో మాజీ మంత్రి ప్రస్తుత వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు పసుపులేటి బాలరాజు హయాంలో మెట్రో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేశారు. గత కొంతకాలంగా సరైన నిర్వహణ చేపట్టకపోవడంతో నిరుపయోగంగా ఉండేది. కురుస్తున్న భారీ వర్షాలు గాలులతో నేల కూలింది. పంచాయితీ నిధుల వినియోగించే నూతన మెట్రో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి పెదవలస పాఠశాల వసతి సమస్య

గూడెం కొత్తవీధి, జూలై, 27, ప్రభాతవార్త



మండలంలో పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వసతి ఏర్పాటు చేయాలని ఆ పాఠశాల ఛైర్మన్ కే,మహేష్ కోరారు. మంగళగిరిలోని మంత్రి లోకేష్ నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో శనివారం తేదేపా మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారని తెలిపారు. అధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేదని తెలిపారు.ఆ పాఠశాలకు తక్షణమే వసతి ఏర్పాటు చేయాలని కోరారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పుత్తూరు కొండలరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఒడ్డిగూడెం వరద బాధిత కుటుంబాలకు టార్బలిన్లు అందజేత



వి.ఆర్.పురం, జూలై, 27, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లిలోని గ్రామ సచివాలయం పరిసరాల్లో గూడారాలు వేసుకొని తలదాచుకుంటున్న, ఒడ్డిగూడెంకు చెందిన 100 కుటుంబాల వారికి వరద పర్యవేక్షణ విధుల్లో ఉన్న డిప్యూటి కలెక్టర్ వి.వి.ఎస్ శర్మ, రాజోమంగి తహసీల్దార్ డి.వి సత్యనారాయణ, స్దానిక తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు టార్బలిన్లను పంపిణీ చేశారు. సంభందిత ప్రదేశంలో గత 9.రోజులుగా ఒడ్డిగూడెం, ధర్మతాళ్ళగూడెం, పాతరాజుపేట,వి.ఆర్.పురం,రాజుపేట కాలని వాసులు తలదాచుకుంటున్నారు. పరదాల పంపిణీ అనంతరం అధికారులు, నాయకులు పునరావాస కేంద్రాలను సందర్శించి, బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్.ఐ మడకం రామకృష్ణ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవ్ జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకము

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

వైభవ్ జ్యూయలరీ శనివారం, ఆదివారాలలో లార్డ్స్ హాల్, వెల్‌కమ్ హోటల్ డీవీ గ్రాండ్ బే, విశాఖపట్నంలో నిర్వహించుచున్న విశేషప్రివ్యూ సేల్ జ్యూయలరీ ప్రదర్శన, అమ్మకమును విశేష అతిధులు గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారద, ఆశ, డా.సరోజిని, సురేఖ, సావిత్రి కస్టమర్లచే శనివారం 10గంటలకు ప్రారంభించారు. ఈప్రదర్శనలో ఇన్‌స్పైర్డ్, హ్యాండ్, క్రాఫ్టెడ్ , క్యూరేటెడ్ గోల్డ్ డైమండ్, ఏంటిక్, ఫ్యూజన్, ఫైన్ జ్యూయలరీ డిజైనులతో పాటు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా సరిక్రొత్త కలెక్షన్ మహేయ(కోరల్) పగడాలతో పొదిగిన డిజైనర్ డైమండ్ జ్యూయలరీ అందుబాటులో వుంచారు. ఈసందర్భంగా మహేయ అనేది శాస్త్రాల ప్రకారం పగడానికి ఉన్న పేరు అని వివరించారు. ఈ ప్రదర్శనలో సముద్రంలోని వృక్షజలాన్ని అనుకరిస్తూ సహజ ఆకృతులనుంచి ప్రేరణతో తయారు చేయబడినప్రత్యేక పగడాల (కోరల్)కలెక్షన్ కస్టమర్లను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. ఈప్రత్యేక కలెక్షన్స్ లక్ష రూపాయలనుండే ప్రారంభవుతాయిని తెలిపారు. ఈప్రదర్శనలో అమ్మకంలో ఆదివారం 10 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు కొనసాగుతుందని వినియోగదారులు ఈ ప్రదర్శనల వీక్షించి అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వైభవ్ సంస్థ చైర్మన్ గ్రంధి మల్లికా మనోజ్ కోరారు.

## అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

స్థానిక మాకవరంపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) వారు 10 సంవత్సరాలకు స్వయం ప్రతిపత్తి హోదా (అటానమి స్టేటస్) కల్పిస్తూ ఉత్తర్వుల జరీ చేశారని కళాశాల చైర్మన్ మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలియజేశారు.గ్రామీణ ప్రాంతమైన అనకాపల్లి జిల్లా మాకవరపాఎం లో 1999లో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గ్రామీణ ప్రాంత వాసులకు విద్యాభివృద్ధి పెంపొందించే ఉద్దేశంతో ఈ అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలను స్థాపించారు ఈ కళాశాల దినదినాబి వృద్ధి చెందుతూ ఎంతోమంది గ్రామీణ విద్యార్థులకు విద్యాఅవకాశాలు కల్పిస్తుంది బిటెక్, ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, డిప్లొమె కోర్సులలో వందలాది మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తుంది మంచి నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు కార్పొరేట్ సంస్థలతో ఉద్యోగావకాశాలు కల్పిస్తూ రాష్ట్రంలో గుర్తింపు పొందింది. ఈ కళాశాల విద్యాప్రమాణాలు గుర్తించి నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బిఏ) విద్యాప్రామాణిక సంస్థ కళాశాల 2014 లోగల బిటెక్‌ప్రోగ్రామ్స్ కు ఎన్‌బిఏ గుర్తింపునిచ్చింది. అలాగే 2023లో నేషనల్ అసిస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసి) కళాశాలలో విద్యాప్రమాణాలు సౌకర్యాలను పరిశీలించి ఏప్లస్ గ్రేడ్ తో గుర్తించింది. అంచలంచలుగా ఎదిగిన ఈ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) వారు 10ఏళ్ల పాటు స్వయం ప్రతిపత్తి హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈకళాశాలకు యూజీసీ (యుజిసి) స్వయం ప్రతిపత్తి హోదా కల్పించడం మంచి శుభపరిణామం అని కళాశాల ప్రిని స్పాల్ డాక్టర్ సి మోహన్‌రావు తెలియజేశారు. యూజీసీ అటానమస్ గుర్తింపుతో తమ బాధ్యత మరింత పెరిగిందని ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య వ్యాప్తికి కృషిచేస్తామని తెలిపారు. కళాశాల వ్యవస్థాపకులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అవంతి విద్య సంస్థల వైస్ చైర్మన్ నందీష్, సెక్రటరీ డా.ప్రియాంక, సిఈఓ శ్రవణ్ అధ్యాపకులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

విశాఖపట్న, జూలై 27, ప్రభాతవార్త:

ఏపీఈపీడీసీఎల్ జంగారెడ్డి గూడెం డివిజన్ పరిధిలోని లేలేరుపాడు మండలంలో గల పెద్దవాగు డ్యామ్ కింద ముంపునకు గురి అయిన మేడేపల్లి అల్లూరి నగర్, కోయమాధవరం,ఊతరుంపు గోల్లవాయి, గ్రామాలను, గోదావరి వరద ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ఇమ్మడి సందర్శించి యుద్ధ ప్రాతిపదికన జరిగే విద్యుత్తు పునరుద్ధరణ పనులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్ఈపి సాల్మన్‌రాజు, ఈఈపీ రాధాకృష్ణ ఈఈ టెక్నికల్ ఎస్. నాగేశ్వరరావు డిఈఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్‌లో బిజినెస్ అమృధి శిక్షణ సమావేశం

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విశాఖలోని ఎస్‌బిఐ ఎస్ఎంఈ సెంటర్‌తో కలిసి ఏపీ ఛాంబర్స్ ఉమెన్స్ వింగ్ శనివారం ఈస్ట్ పాయింట్ కాలనీలోని హోటల్ ఓషన్ విస్టా బేలో బిజినెస్ అమృధి పేరుతో మహిళా పారిశ్రామిక వేత్తల కోసం ప్రత్యేకంగా శిక్షణ సమావేశాన్ని శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించారు. సెషన్‌కు పారిశ్రామికవేత్త సాంకేతిక నిపుణుడు, యాక్షన్ కోచ్ రవికిషోర్ స్పీకర్ క్రమబద్ధమైన స్థిరమైన అద్భుతమైన వృద్ధిని నిర్ధారించడానికి తీసుకోవలని వరుస దశలపై దృష్టి పెట్టడానికి ప్రోగ్రామ్ కీలకమైన రంగాలపై దృష్టిసారింపు, లక్ష్యాలను నిర్ధేశించడం, సమయపాలన ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు తమ కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు రావాలని కోరారు. సొం తంగా నిర్ణయాలు తీసుకోగల సాధికారత కలిగిన ఉద్యోగులను అభివృద్ధి చేయాలని ఆయన వ్యవస్థా పకులను ప్రోత్సహించారు. ఏజీఎం ఎస్ఎంఈ సెంటర్ ఎస్‌బిఐ జీవిఎస్ ప్రకాష్ రాజు, ఎంఎస్ నిహారిక మేనేజర్ ఎస్ఎంఈ సెక్టార్ కింద ఎస్‌బిఐ యొక్క ముఖ్యమైన రుణ ఉత్పత్తులైన స్టాండప్ ఇండియా స్కీమ్ సిజిటి ఎంఎస్ఈ పిఎం ముద్రా యోజన గురించి వివరించారు. ఈసందర్భంగా ఉపాధ్యక్షురాలు ఏ. లీలారాణి, వాణిబాల, టిఎస్ సత్యశ్రీ, ప్రొఫెసర్ శోభశ్రీ మాట్లాడారు. సభ అందరి ప్రశంసలు అందుకుందని తెలిపారు.

## గంటాశ్రీనివాస్‌తో పల్లా భేటీ..

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో శనివారం కలిసి కొంతసేపు భేటీ అయ్యారు వచ్చే నెలలో జరగనున్న జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల వ్యూహం గురించి భీమిలి నియోజకవర్గం కారొపరేటర్లుతో చర్చించారు. విశాఖలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్డాడారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు ను గంటా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నామినేటెడ్ పదవుల భర్తీలో సీనియర్ కార్యకర్తలకు గుర్తింపునివ్వాలని పల్లాను కోరారు. రాష్ట్రంలో పల్లా శ్రీనివాసరావు గాజువాక నుంచి 95వేల మెజారిటీతో మొదటిస్దానంలో నిలవగా గంటా భీమిలి నుంచి 92వేల మెజారిటీతో రెండో స్దానంలో నిలిచిన విషయం తెలిసిందే భీమిలి టిడిపి నాయకులు కోరాడ రాజబాబు చిక్కాల విజయ్‌బాబు, మొల్లి లక్ష్మణరావు, గంటా నూకరాజు కార్పొరేటర్లు పీవీ నరసింహాం పిల్లా వెంకట్రావు లొడగల అప్పారావు గాడు చిన్ని కుమారి , తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సమావేశం రసాభాస

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లాపరిషత్ హాల్లో శనివారం జరిగిన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. అజెండాలో ఉన్న అంశాలకన్నా ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడంతో వాతావరణం వేడెక్కింది. జెడ్పీ సమావేశ మందిరంలో ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా వ్యవసాయ శాఖపై చర్చ ప్రారంభించారు. కొంత సేపటి తర్వాత యలమంచిలి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తన నియోజకవర్గంలోని క్రోసూరు జెడ్పీ హైస్కూలు స్థలం అన్యాక్రాంతం కావడంపై గతంలో పోరాటం చేసి కాపాడుకున్నామన్నారు. ఇంకా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కృషిచేస్తానని చెప్పారు.దీనిపై స్పందించిన వైసిపికి చెందిన బుచ్చయ్యపేట జెడ్పీటిసి రాంబాబు సభలో రాజకీయాల గురించి ప్రస్తావించవద్దని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. రాంబాబుకు మద్దతుగా వైసిపి సభ్యులు సుందరపు విజయకుమార్‌పై ఆగ్రహం వ్యక్తంచేసారు. దీనిపై మరింత ఆవేశంతో సుందరపు మాట్లాడుతూ వైసిపి నాయకుల భూకబ్జాలను వదలిపెట్టబోమని,అన్ని బయటికి తీస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందనేసరికి మరోసారి సభ ఉద్రిక్తంగా మారింది.సిఎం చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ అమలుపై భయమేస్తోందనడం వల్ల ఆ పథకాలు ఎలా అందుతాయోనన్న భయం ప్రజల్లో ఉందని జెడ్పీ వైస్‌చైర్మన్ గిరిబాబు అన్నారు. ఇరువర్గాల వ్యాఖ్యల నేపథ్యంలో సభ అదుపు తప్పింది.దీంతో వేదికపై నుంచి ఛైర్‌పర్సన్ కిందకు వచ్చి విజయకుమార్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఆమెకుతోడుగా వైసిపి సభ్యులు రాంబాబు, గిరిబాబు మరికొందరు ఎమ్మెల్యే విజయ్‌కమార్‌పైకి దూసుకెళ్ళారు. వైసిపి ప్రభుత్వం హయాంలోఖరీఫ్ ఆరంభంలోనే కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా సొమ్ముౖరైతుల ఖాతాల్లో జమ చేసేదని, టిడిపి రపభుత్వంలో ఇప్పటిదాకా జమ చేయలేదని విమర్శించారు. ఈ సమయంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సర్ధిచెప్పడంతో సభ సద్దుమణిగింది.రైతులకు సరఫరా చేసిన వరి విత్తనాలు మొలకెత్తకుండా పోయాయని, వాటిని కోళ్ళకు మేతగా వేస్తున్నారని, దీంతో గిరి రైతులు తీవ్రంగా నష్టపోయారని కొయ్యూరు జెడ్పీటిసి నూకరాజు సభ దృష్టికి తెచ్చారు. అలాగే పంట నష్టం వాటిల్లిన జీడికి పరిహ్యారం అందలేదన్నారు. ఖరీఫ్‌సీజన్ మొదలైనా ఇప్పటికీ రాజ్మా,రాగుల విత్తనాల సరఫరా జరగలేదని, అనంతగిరి జెడ్పీటిసి గంగరాజు చెప్పారు. అనకాపల్లి జిల్లాలోను వరి విత్తనాలు మొలకెత్తలేదని కొంతమంది సభ్యులు చెప్పారు. అలాంటి 40బస్తాలను వెనక్కి పంపామని అ జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. రైతులకు ఇచ్చేరైతు భరోసా సొమ్ము జమపై ప్రభుత్వం నుంచి ఇంకా మార్గదర్శకాలు రాలేదని విశాఖ జిల్లా వ్యవసాయాధికారి అప్పలస్వామి చెప్పారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఇథనాల్ యూనిట్ ఏర్పాటుచేస్తే ఫ్యాక్టరీ మూతపడదని, రైతులకూ మేలు జరుగుతుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు పేర్కొన్నారు. ఇందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు మాట్లాడుతూ గతంలో గంధవరంలో ఏరా ్పటు చేయతలపెట్టిన విత్తన పరిశోధన కేంద్రం నిలిచిపోయిందని, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ సానుకూలముగా స్పందించారు. ఇటీవల ఉమ్మడి విశాఖ జిల్లాలో వరదలకు నష్టపోయిన పంటలకు పరిహారాన్ని తక్షణమే వరద నష్టాలపై అధికారులు ఏం చర్యలు తీసుకున్నారు, ఎంత నష్టం వాటిల్లింది? ఈక్రాప్ ఎంతమేర జరిగింది? తదితర అంశాలను వివరించాలన్నారు.

**-వేర్వేరుగా సమావేశాలు నిర్వహించాలి...**

పూర్తిస్థాయిలో అజెండా అంశాలు చర్చకు రావడం లేదని, సభ్యులతోపాటు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అభి ప్రాయపడ్డారు. మూడు నాలుగు అంశాలతోనే సమావేశం ముగుస్తుందని, దీనివల్ల ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. దీనిని దృష్టిలోఉంచుకుని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఒకటి , అనకాపల్లి, విశాఖ జిల్లాలకు కలిపి ఒకటి సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని సూచించారు. దీనిపై జడ్పీ సిఇఒ పోలినాయుడు స్పందిస్తు అలా నిర్వహించడం సాంకేతికంగా సాధ్యం కాదని,అయినప్పటికీ పరిశీలించి చర్యలు తీసుకుంటామని సమాధానం చెప్పారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జెడ్పీ స్కూళ్ళలో మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని కోరారు. మొత్తమ్మీద శనివారం నాటి సమావేశం పూర్తిస్థాయిలో అజెండా అంశాలు చర్చకు రాకుండా ముగిసింది. అరకు, పాడేరు ఎమ్మెల్యేలు రేగ మత్స్యలింగం, విశ్వేశ్వరరాజు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, కలెక్టర్లు హారేంధిర ప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను సభ్యులు సత్కరించారు.

## అక్రమ లేఅవుట్‌కు హైకోర్టు స్టేటస్కో షాక్

శృంగవరపుకోట, జూలై 27 ప్రభాతవార్త :



ఎస్.కోట పట్టణంలోని గాయత్రి దేవి ఆలయానికి వెనుక ఉన్న ఏడు ఎకరాల 25 సెంట్లు బాబు చెరువును అక్రమించిన లేవుట్‌కు హైకోర్టు స్టేటస్‌కో విధించిందని పిటిషన్ దారుడు హెచ్ సన్యాసిశెట్టి తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బాబు చెరువులో సర్వే నెంబర్ 844కు బుదులుగా పాత సర్వే నెంబర్లుగా మార్చేసిన కొంతమంది స్థానికులు నాయకులు రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కాసులకు కక్కుర్తి పడే చెరువును కప్పేసి లేఅవుట్ వేసి అమ్మేశారని తెలిపారు. రైతుల సాగుకు పనికి వచ్చే బాబు చెరువును కప్పి ఎటువంటి నబంధనలు ప్రమాణాలు పాటించకుండా లేవుట్‌వేసి అమ్మేయడంతో ఏపీ హైకోర్టును ఆశ్రయించామన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేవ్ ఉననత న్యాయస్థానం స్పంఇంచి స్టేటస్‌కో ఉత్తర్వులు ఇస్తూ లేఅవుట్‌లోని ఎటువంటి అభివృద్ధి పనులు గాని అమ్మకాలుగాని ఏ విధమైన లావాదేవీలు కానీ జరపకూడదని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులను సకాలంలో గుర్తించాలి



కురుపాం, జూలై 27 ప్రభాతవార్త :

సీజనల్ వ్యాధులను సకాలంలో గుర్తించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ పోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాక్టర్ పి.ఎల్.రఘుకుమార్‌లు వైద్య సిబ్బందిని ఆదేశించారు. గిరిశిఖ, మారు మూల గ్రామాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పోగ్రాం అధికారులు డాక్టర్ టి.జగన్మోహనరావు, డాక్టర్ పి.ఎల్.రఘుకుమారలు శనివారం సందర్శించారు. డి కీడబాయి, రాముడుగూడ గ్రామాల్లో జ్వర లక్షణాలతో ఉన్న వారిగృహ సందర్శన చేశారు. మలేరియా వ్యాధిగ్రస్తులకు ఏ విధమైన చికిత్స మందులు వైద్య సిబ్బంది అందజేశారో పరిశీలించి నిర్దేశించిన కోర్సు పూర్తిగా వాడుకునేలా ప్రతీ రోజూ పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాని స్థానికులు సూచిస్తూ తద్వారా డయేరియా లక్షణాలు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. గుంజరాడలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి జ్వర లక్షణాలతో ఉన్న వారికి నిర్వహించిన పరీక్షలు వాటి నివేదికలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారులు డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ అబినవ్, డాక్టర్ అమరసింహరెడ్డి, సూపర్ వైజర్‌లు జయగౌడ్, శ్రీహరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలను సందర్శించిన డిఎస్ఓ

దత్తిరాజేరు, జూలై 27 ప్రభాతవార్త :



మండలంలోని షికారు గంజి ఆదర్శ పాఠ శాలను డిస్ట్రిక్ట్ సైన్ కోఆర్డినేటర్ ఎం కృష్ణారావు శనివారం పరిశీలించారు. విద్యార్థులు ప్రాజెక్టు రికార్డ్ హాజరు రికార్డును పరిశీలించారు. విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించి వారికి సలహ సూచనలు చేశారు. ల్యాబ్ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచి ఆసక్తికర రంగాల్లో నైపుణ్యతో లక్ష్యాన్ని ఏర్పచుకుని బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ఈ సందర్భంగా స్కూలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంపకంతో వాతావరణ సమతుల్యత

గజపతినగరం, జూలై 27 ప్రభాతవార్త :

మొక్కలు పెంపకం వాతావరణం సమతుల్యతకు దోహదపడుతుందని గజపతినగరంక ఓర్టు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కనకలక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని పాఠశాలలో ఈ నెల 22 నుంచి చేపడుతున్న శిక్ష సప్తహు కార్యక్రమంలో భాగంగా శనివారం అన్ని పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా సాగింది. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్ కనకలక్ష్మి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కఊ సామాజిక బాధ్యతగా బావించి మొక్కలు నాటాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు మీసా వెంకటేశ్వరరావు, న్యావాదులు సంఘం జాయింట్ సెక్రటరీ జర్రిపోతుల జగదీష్, వైస్ ప్రెసిడెంట్ రాపాక సాయి సురేష్ పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కారం చేయండి



గరుగుబిల్లి, జూలై 27 ప్రభాతవార్త :

మండలంలోని శివ్వాం గ్రామ దళితుల భూ సమస్య పరిష్కారం చేయండంటూ బలిజిపేట మండలం పలగర గ్రామస్తులు దళితులు నిరసన తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరట సంఘం అంబేడ్కర్ సంఘం నాకులు యమ్మల మన్మధరావు, బుడి,డ అప్పయ్య మాట్లాడుతూ 1970లో దళితులకు 22 ఎకరాలు 80 సెంట్లు భూమి ప్రభుత్వం ఇచ్చిందని అప్పటి నుంచి దళితులు సాగు చేస్తుంటే శివ్వాం రగామ పెత్తందారులు సర్వేనెంబర్ 102కి ఇంజక్షన్ తెచ్చి ప్రభుత్వం ఇచ్చినటువంటి 20 నుంచి 30 సర్వే నెంబర్లుగల ప్రభుత్వ భూమికి ఇజంక్షన్ ఉందని దళితులను భయపెట్టి రెవెన్యూ పోలీసు సహకారంతో భూమి నుంచి దళితులను వెళ్లగొట్టారని దళితులకు ఆరోపిస్తున్నారు. రెవెనూ అధికారులు పెత్తందారులకు కొమ్ము కాస్తున్నారని కాబట్టి దళితుల న్యాయమైన సమస్యను పరిష్కారం చేసి వారి భూమి వారికి ఇవ్వాలని ప్రజా సంఘాలు నాయకులు దళితులు కోరారు.

## భేటిబచావో భేటీ హటావో అవగాహన సదస్సు

బలిజిపేట, జూలై 27 ప్రభాతవార్త :



యండలంలోని వెంగాపురం గ్రామంలో శని వారం అంగన్వాడీ కేంద్రం ఒకటి రెండు సెంటర్లు ఈ నెల 24 నుంచి అక్టోబర్ 4వ తేదీకి వంద రోజులు అవెర్నేస్ పోగ్రాంలో భాగంగా నేడు గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించిన పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మన్ రాణి ఈ కార్యక్రమం బాలబాలికలపై జరుగుతున్నవంటి అత్యాచారాలు, రక్తహీనత లోపించిన బాలబాలికలకు బరువు తక్కువ బాలింతలకు గర్బిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఏ విధంగా తీసుకోవాలనే జాగ్రత్తలు పరిసరాలు శుభ్రతలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు డాక్టర్ సలహాలు పాటించాలని చెప్పారు. బేటి బచావో బేటి హటావా నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో స్థానిక పిఒ ఎప్ఎసీస సులరేఖ, సూపర్‌వైజర్ పద్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## జూట్ కార్మికులను మంత్రి సంధ్యారాణి ఆదుకోవాలి



సాలూరు, జూలై 27 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న జీగీరం ఏపీ ఫైబర్ జ్యూట్ మిల్లును యాజమాన్యం అక్రమంగా లాకౌట్ చేసిందని వెంటనే తెరపించాని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత వైసీపి ప్రభుత్వంలో కార్మికులు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని ఇప్పుడు టీడీపీ కొత్త ప్రభుత్వంలో ఉన్న మంత్రి సంద్యారాణి ఫ్యాక్టరీని తెరిపిస్తారేమో అని రోడ్డును పడ్డ కార్మిక కుటుంబాలు ఎదురు చూస్తున్నాయన్నారు. అంతేకాకుండా రెండు ఏళ్ళుగా జూట్‌మిల్లుపై ఆదార పడ్డ కార్మికులు చిన్న చిన్న పనులు చేసుకుని అర్ధాకలితో ఉంటున్నారని అందువల్ల మంత్రి కలెక్టర్, పి.వో ఫ్యాక్టరీ తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కమిటీ సభ్యుడు ప్రసాద్, సీతారాం, రాము, ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మొక్కలు నాటితే జీవజాతుల మనుగడకు మేలు

రామభద్రపురం, జూలై 27 ప్రభాతవార్త :



పర్యావరణ సమతుల్యతకు వృక్ష సంపద మూలం. శిక్షా సప్తాహ్ అరవ రోజు కార్యక్ర మంలో భాగంగా పాఠశాల ఏకో క్లబ్ సభ్యుడు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠవాలలో మొక్కులు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ కేసుల్లో

## బాధితులకు న్యాయం చేసేందుకు కృషి

విజయనగరం, జూలై 27 ప్రభాతవార్త ప్రతినిధి :



జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన గుర్తు తెలియని వాహనాల కేసుల్లో బాదిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు విజయనగరం పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జూలై 30న ఉదయం 11 గంటలకు అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ, నోడల్ అధికారి డి.విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లలో వివిధ పోలీస్టేషన్ పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాద కేసులో ప్రమాదానికి కారణమైన వాహనం తెలియకపోయినా, బాధితులకు న్యాయం చేసేందుకు కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా న్యాయ సేవా సంస్థ వారి ఆదేశాలతో బాధతులకు అవగాహన కల్పించేందుకు సమావేశాన్ని ఈ నెల 30న ట్రాపిక్ పోలీస్టేషన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదానికి గురైనప్పటికీ ప్రమాదానికి కారణమైన వాహనం తెలియకపోయినప్పటికీ (హిట్ అండ్ రన్) ఆయా కేసుల్లో బాదిత కుటుంబాలకు సంస్థ పరిహారాన్ని చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింన్నారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమంలో బాదిత కుటుంబాలు పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ డిఎస్పీ డి.విశ్వనాథ్ కోరారు.

## గరివిడి తహశీల్దార్‌గా చింతలపూడి



గరివిడి, జూలై 27 ప్రభాతవార్త :

గరివిడి మండల తహశీల్దార్‌గా చింతలపూడి బంగార్రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికల్లో పెందుర్తి తహశీల్దార్‌గా విధులు నిర్వర్తించారు. పెందుర్తి నుంచి గరివిడి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. మండ అభివృద్ధిలో బాగస్వామ్యం అవుతానని, ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ విజయనగరం ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారగా నియమించారు. గరివిడి తహశీల్దార్‌గా బాద్యతలు చపట్టిన చింతలపూడి బంగర్రాజుని జిల్లా జై బీమం ఎస్.సి, ఎస్.టి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కంటుబారిక లక్ష్మణ్, కార్యదర్శి దూసి అప్పన్న, వాకాడ రాంబాబు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రోగులకు, సహాయకులకు అన్నదానం

పాచిపెంట, జూలై 27 ప్రభాతవార్త :



మండలంలోని పాంచాలి వాస్తువ్యులు గూడెపు యుగందర్, ఈశ్వరమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె చిరంజీవి లక్ష్మి డిల్లేశ్వరి పుట్టిన రోజు సందర్భంగా శనివారం సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి 80 మంది రోగులకు సహాయకులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డిల్లేశ్వరికి అందరూ ఆశీస్సులు అందజేశారు.



## గ్రామాన్ని పట్టించుకోరా!

మెంటాడ, జూలై 27 ప్రభాతవార్త :

మండలం జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉనన చంపావతి ని పొర్లి గడ్డ చినుకు పడితే ఏటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుందని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఆసుపత్రికైనా, స్కూల్‌కైనా, కళాశాలకైనా ఎటూ వెళ్ళలేని దుస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు. ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. కష్టసుఖాలకైన ఈ చంపావతి నది పొర్లిగెడ్డ దాటి వెళ్ళాలి అయితే పంచాయతీ ప్రజలు ఈ నది ప్రమాదకర స్థాయిలో అప్పుడప్పుడు ప్రవహిస్తుంది. అక్కడ ఒక గ్రామం ఉందని అధికారులు పట్టించుకోరా అని అక్కడు ప్రజలు అడుగుతున్నారు. పాలక పక్ష నేతలు చూసిచూడనట్లు వెళుతున్నారని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా లాభం లేకపోయిందని వారంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జగన్నాథపురం ఆర్ఎంబి రోడ్డు నుంచి గ్రామం వరకు కనీసం గ్రావెల్ రోడ్డు అయినా ఏర్పాటు చేసి గుంతలో గొయ్యిలు కప్పుతారని ఆయా గ్రామాలు ఆశపడుతున్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

లక్కవరపుకోట, జూలై 27 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శ్రీ భద్ర మహంకాళి అమ్మ వారి గుడి పక్కన గల వెంకటేశ్వర డిపార్ట్ మెంట్ స్టోర్స్ ఆవరణలో అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వరరావు పాల్గొని అబ్దుల్ కలాంకి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం ఒకరని ఈయన శాస్త్రవేత్తగా దిన రక్షణకు అవసరమైన మిసైల్స్ తారీ చేసి ప్రపంచ దేశాలకు మన సత్తా చాటిచెప్పి మిసైల్ మాన్ ఆప్ ఇండియాగా బిరుదు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ మదీన రేగ ఎంపిటిసి గణపతి పాల్గొని నివాళులు అర్పించారు. ట్రస్టు కార్యదర్శి గోవందరావు, జామి సురేష్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్పం ఉంటే విజయం దాసోహం

పార్వతీపురం, జూలై 27 ప్రభాతవార్త :



యువతకు లక్ష్యాన్ని సాధిస్తానన్న దృఢ సంకల్పం ఉంటే విజయం దాసోహం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక వెంకటేశ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేరీర్ గైడెన్స్‌పై ఒక రోజు ఓరింటేషన్ కార్యక్రమాన్ని స్టూడెంట్స్ సక్సెస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కారక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కళాశాల ఆవరణలోని భారత మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర ఎపిజే అబ్దుల్ కలామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ముర్రు సత్యనారాయణ, ప్రొఫెసర్ కె.శంకరరావు, అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ కె.అచారి ఆదినారాయణ, అద్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ముమ్మరంగా పోలీసు తనిఖీలు



గుమ్మలక్ష్మీపురం, జూలై 27 ప్రభాతవార్త :

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలోని పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆంధ్ర ఒడిశా సరిహద్దుల్లో పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అనుమానితులను ప్రశ్నలు వేసి జవాబులు రాబడుతున్నారు. మన్యంలోని మరోవైపు ఎస్టీఎఫ్ బలగాలు, బాంబు డిస్పోజల్ టీం ఎల్విన్ పేట సి.ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలను చేపడుతున్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

మక్కువ, జూలై 27 ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని స్థానిక పద్మశ్రీ థియేటర్ ఆవరణలో మావుడి రంగునాయుడు జన్మదిన వేడుకలను రంగునాయుడు ఎంఆర్ఎస్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రంగునాయుడు పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురు అభిమానులు రక్తదానాన్ని చేశారు. వైఎస్సార్‌సిపి మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు అంతా కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు. అనంతరం రైస్‌మిల్లు దగ్గర పెద్ద ఎత్తున భోజన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. రంగునాయుడు పుట్టినరోజు వేడుకలలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొని కేక్‌కటింగ్ చేశారు. అనంతరం బాణాసంచాలు కాల్చి, డప్పువాయిద్యాలు తమ నాయకుని మీద అభిమానాన్ని కార్యకర్తలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ దండి శ్రీనివాసరావు, పాచిపెంట వైసిపి నాయకులు పాలకొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఎరువులు కొరత లేకుండా చూడాలి : మంత్రి

విజయనగరం, జూలై 27 ప్రభాతవార్త ప్రతినిధి :



జిల్లాలో ఎరువులు కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ఎం.ఎస్.ఎం ఈ సెర్ప్ మంత్రి కె.శ్రీనివాస రావు తెలిపారు. ఆ మేరకు వ్యవసాయధికారులంతా సన్నద్ధంగా ఉండాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌తో కలిసి వ్యవసాయం, అనుబంద శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఎరువులు పేద రైతులకే అందేలా చూడాలన్నారు. ఈ సీజన్‌లో వేసిన అన్ని పంటలకు సహయం అందేలా అధికారులు చూడాలన్నారు. ఈ మూడు నెలలు రైతుకు కీలకమని, రైతు వెంటే ఉంటూ వారికి అవసరమగు ఇన్పుట్స్ అందజేయాలని తెలిపారు. సోమవారం నాటికి అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అంబేడ్కర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఉద్యానశాఖాధికారి జమదగ్ని, మార్కెడ్ డి.ఎం విమలు, ఎపిసీడ్స్ డిఎంఎ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇలాంటి థర్డ్ కల్చర్‌ను ప్రోత్సహించ వద్దు



విజయనగరం, జూలై 27 ప్రభాతవార్త ప్రతినిధి :

ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలపై మాజీ మంత్రి వైసిపి సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీలో లాండ్ ఆర్డర్ అదుపు తప్పిందని రాష్ట్రంలో రోజుకో విద్వంసం జరుగుతోందని అన్నారు. ఆర్మీ మాజీ ఉద్యోగ ఇంటిని కూల్చి వేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి చెడు సంస్కృతిని ప్రోత్సహించోద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతీకార దాడులు, రాజకీయాలు మించివి కావని హితవు పలికారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని ఏపీలో రాష్ట్రపతి పాలన విదించాని డిమాండ్ చేశారు.

## ఒలింపిక్స్‌లో విజయాలు సాధించాలి




విజయనగరం, జూలై 27 ప్రభాతవార్త ప్రతినిధి :

భారత క్రీడాకారులు ఒలింపిక్స్ క్రీడల్లో ఘన విజయాలు సాధించాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఐ చీర్ ఫర్ భారత్ నివాసంతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఆయన శని వారం సెల్ఫీ దిగారు. భారత క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సామాజిక మరుగుదొడ్లు

విజయనగరం, జూలై 27 ప్రభాతవార్త ప్రతినిధి :

జిఆ కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబందంగా ఉనన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సామాజిక మరుగుదొడ్ల నిర్మానానికి రూ.30 లక్ష రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర బి.ఆర.అంబేడ్కర్ తెలిపారు. ఈ మేరకు పురుషులకు పది, మహిళలకు పది వంతున 20 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేస్తూ రాష్ట్ర స్వర్ణంధ్ర కార్పొరేషన్ ఎం.డి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిలా కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన అధికారులు

- దన్నానపేటలో ఉద్రిక్తత
- ప్రభుత్వ స్థలంలో నిర్మించడం వల్లే కూల్చివేశాం : తహశీల్దార్



నెల్లిమర్ల, జూలై 27 ప్రభాతవార్త :

మండలంలోని దన్నానపేటలో ఆ గ్రామానికి చెందిన పైడిచిట్టి అనే వ్యక్తి ప్రభుత్వ కొండపోరంబోకు భూమిలో నిర్మించిన ప్రహారీగోడను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చివేశారు. కూల్చివేత సమయంలో బాధిత కుటుంబీకులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో కొద్ది సేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. గ్రామంలోని సర్వే నం.88 పిలో సుమారు నాలుగు సెంట్ల ఖాళీ కొండ పోరంబోకు స్థలంలో సదరువ్యక్తి గతంలో ప్రహారీ గోడను నిర్మించారు. ఈ గోడ అక్రమ నిర్మాణం అంటూ గత వైసిపి ప్రభుత్వంలోనే గత ఏడాది డిసెంబరు 26న తహసీల్దార్ ధర్మరాజు సదరు వ్యక్తికి నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా శాశ్వత భవనాలు, ప్రహారీ గోడలు నిర్మించడం అక్రమమని, ఎందుకు మీపై చర్య తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆ నోటీసులు పేర్కొన్నారు. ఇందుకు సదరు నిర్మాణ కర్త స్పందించకపోవడంతో నెల్లిమర్ల తహసీల్దార్ ధర్మరాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం పోలీసు బందోబస్తు మధ్య జెసిబి యంత్రాలతో ప్రహారీగోడను కూల్చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన బాదితులతో పాటు వారి మద్దతు దారులు నిరసన తెలిపారు. తమను రాజకీయ కక్షలతోనే ఇబ్బందులకు గురిచేస్తున్నా రని ఆరోపించారు. గ్రామంలోని అన్ని ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు డిప్యూటీ తహసీల్దార్ డి.ధర్మరాజు, విఆర్ఓలు, విఆర్ఎలు పాల్గొన్నారు. అలాగే భోగాపురం రూరల్ సిఐ బివి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు, సుమారు 50 మంది పోలీస్ సిబ్బంది మొహరించారు.

**గతంలో కూడా ఇదే మాదిరిగా... :**

దన్నానపేటలో గతంలో కూడా ఇదే మాదిరిగా వైసిపి ప్రభుత్వం ఆక్రమణలను తొలగించింది. గ్రామంలోని కొండపోరంబోకు స్థలంలో సుమారు 30 ఏళ్ల నుంచి ఉన్న పలువురు రైతులు తమ కళ్లాలను ఏర్పాటుచేసుకుని స్థలాన్ని వినియోగిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆ స్థలంలోనే జగనన్న కాలనీ నిర్మాణానికి నిర్ణయించామని గ్రామ పెద్దలు చెప్పడంతో ఇదే మాదిరిగా భారీపోలీస్ బందోబస్తు మధ్య సుమారు పది మంది రైతులకు సంబంధించి కళ్లాలను ,పశువుల శాలలను, టేకు చెట్లను,పూరి పాకలను సైతం తొలగించారు.

**ఆక్రమణల తొలగింపునకు టిడిపికి సంబంధం లేదు : ఆనంద్‌కుమార్**

దన్నానపేటలో జరిగిన ఆక్రమణల తొలగింపునకు చర్యలకు తమ తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధంలేదని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ప్రహారీ గోడ నిర్మించారంటూ అధికారులు గుర్తించి గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే ఏడు నెలల క్రితం నోటీసు జారీచేశారన్నారు. ఆ నోటీసు క్రమంలోనే అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారన్నారు. ఈ సంఘటనకు రాజకీయ కోణంలో జరిగిందంటూ వైసిపి నాయకులు తమపై చేస్తున్న ఆరోపణల్లో ఎంత మాత్రం వాస్తవంలేదన్నారు. వైసిపి నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆనంద్‌కుమార్ తెలిపారు. వాస్తవాలను ప్రజలు,బాధితులు, రాజకీయ నాయకులు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## అప్పుడు జిల్లాకు ఆదర్శం.. ఇప్పుడు చెత్తకు నిలయం

సాలూరు, జూలై 26 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రత్యేక పారిశుద్ధ్య పక్షోత్సవాలు సాలూరు మున్సిపల్ అధికారులు ఎంత బాగా నిర్వహిస్తున్నారో వారం రోజులుగా పట్టణ 28, 29 వార్డుల్లో నిల్వ ఉన్న చెత్త సాక్ష్యంగా నిలుస్తుంది. వర్షాలు పడటంతో దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో ఎక్కడ విషజ్వరాలు బారిన పడతామని వార్డు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అప్పుడు జిల్లాకు ఆదర్శంగా నిలిచిన పట్టణం ఇప్పుడు చెత్తకు నిలయంగా మారడం పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం తలా పాపం తిలా పిడికుడు అని విమర్శలు వినిపిస్తున్నాయి.

## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎంపిడిఓ ప్రేమలీల



- వార్త ప్రభావం

సంతబొమ్మాళి, జూలై 27 ప్రభాతవార్త :

గ్రామ సచివాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని నరసాపురం సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ ప్రేమలీల ఆదేశించారు. శనివారం వార్త దినపత్రికలో 'విధులకు డుమ్మా కొడుతున్న సచివాలయం సిబ్బంది' అన్న శీర్షికతో వెలువడిన కథనంపై ఎంపీడీఓ ఎంపీడీఓ వెంటనే స్పందించారు. ఈ మేరకు శనివారం నరసాపురం సచివాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిష్టర్ పరిశీలించి సిబ్బందిని అడిగారు. సమయానికి విధులకు హాజరు కావాలి కదా అంటూ ప్రశ్నించారు. ఇదేవిధంగా కొనసాగితే చర్యలు తప్పవని ఎంపీడీఓ హెచ్చరించారు. విధులు నిర్వహణ ఎవరు నిర్లక్ష్యం చేసినా సహించబోమని హెచ్చరించారు. వర్షాకాలం కావడంతో పారిశుధ్యంపై దృష్టి సారించాలని సూచించారు. మీకోసంలో వచ్చే వినతులను నమోదు చేసేందుకు ప్రత్యేక రికార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి గోపాలరావు, ఏఓ ఉమాసుందరి ఉన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు వితరణ

పాతపట్నం, జూలై 27 ప్రభాతవార్త :



మండలం పెద్దలోగిడి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు బైపోతు రాజేశ్వర రావు 90వేలు రూపాయలు విలువ చేసే 150 బ్యాగులను పంపిణీ చేశారు. మనవడు యజ్ఞ పుట్టినరోజు కానుకగా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## లంపీ వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి



పశువైద్యాధికారి కిరణ్ కుమార్

కోటబొమ్మాళి, జూలై 27 ప్రభాతవార్త :

వర్షాకాలంలో పశువులకు సోకే లంపీ వ్యాధి పశువులకు సోకకుండా వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఆయన శనివారం మండలంలో మెండపేట, పొన్నానపేట, పాకివలస, గంగరాం, పట్టుపురం, దుర్గంపేట, పాకివలస, గంగరాం, పట్టుపురం, దుర్గంపేట, నీలంపేట, జగన్నాధపురం, కూర్మనాధపురం, కిత్తయ్యపేట, వెంకన్నపేట, కొత్తపల్లి గ్రామాల్లో 1174 పశువులకు ఉచితంగా లంపీ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాలు 4 మాసాలు వయసు పైబడిన దూడలు నుంచి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చని, చూడితో ఉన్న పశువులకు కూడా వేసుకోవచ్చన్నారు. ఇవి వేయడం వలన పశువులలో వచ్చే ముద్ద చర్మవ్యాధి రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ చైతన్య, పశుసంవర్ధక సమాయక సిబ్బంది కె.ముకుందరావు, కె.లక్ష్మినరసమ్మ, సిహెచ్.బాలమ్మ, జె.శంకర్, ఎన్.శోభ, కె.అప్పలనాయుడు, ఎం.తరుణమ్మ, బి.రాంబాబు, కె.వెంకటరమణ, కె.మహేష్, జి.భాస్కరరావు, ఎం.భాస్కరరావు, కె.ధర్మారావు, గ్రామపెద్దలు, పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ప్రైవేటు పాఠశాలలు

పాతపట్నం, జూలై 27 ప్రభాతవార్త :



పాతపట్నం విక్టరీ పాఠశాలలో నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాలల పిల్లలతో పాటు ప్రైవేటు పాఠశాలల పిల్లలకు కూడా వర్తిస్తుందని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో తెలియజేయడంపై పాతపట్నం నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కాకుండా ఇద్దరు పిల్లలున్నా కూడా వారికి ఈ పథకం వర్తిస్తుందని ప్రకటించడం చాలా ఆనందదాయకమని అధ్యక్షులు శంకరనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నడిచే బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని అందుకోసం బిఎస్ వంటి స్కీంలను మరలా పునరుద్ధరించి ప్రభుత్వం ఆదుకోవాలని సోమేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడు, స్థానిక ఎమ్మెల్యే గోవిందరావులకు సభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో విజ్ఞాన్ గంగాధర్, అరుణోదయ విజయ్‌కుమార్, కోటి, రవి, ఈశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.

## ఈస్ట్‌కోస్టు రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి వంతెన సమస్య




ఇచ్ఛాపురం, జూలై 27 ప్రభాతవార్త :

రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద అండర్ పాసెజ్ మరియు రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ జనసేన నాయకులు దాసరి రాజు ఈస్ట్ కోస్ట్ జనరల్ మేనేజర్ పరమేశ్వర్ సన్సవాల్‌ను కోరారు. ఈ మేరకు జిఎం ఇచ్ఛాపురంలో పర్యటిం చారు. స్థానిక రైల్వేస్టేషన్‌ను పరిశీలించారు. అండర్ పాసెజ్ లేదా వంతెన నిర్మాణం చేపట్టాలని సమస్య వివరించారు. ఖుర్దా డిఆర్‌ఎంకు కూడా ఈ సమస్యపై నివేదిక అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, రమణారావు, సాలిన జగదీష్, మేఘనాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రైమ్ వీడియో ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్

## ది రింగ్స్ ఆఫ్ పవర్ రాబోయే రెండో సీజన్ కోసం కొత్త ట్రయిలర్

గార, జూలై 27 ప్రభాతవార్త :

ఐతిహాసిక సిరీస్ దిలార్డ్ ఆఫ్ ది రింగ్స్ ది రింగ్స్ ఆఫ్ పవర్ ఎంతగానో ఎదురు చూడబడుతున్న రెండవ సీజన్‌ను ప్రైమ్ వీడియో ప్రదర్శించిన వేళ శాన్ డియాగో శుక్రవారం మిడిల్ ఎర్త్‌గా మారింది. షో నిర్వాహకులు జేడి పేనే, పాట్రిక్ మాక్కే ఐకానిక్ హాల్ హెచ్ వేదికపై ఎమ్మి నామినేట్ చేయబడిన నటి, ప్రముఖ ఫ్యాన్ యెట్టె నికోలె బ్రౌన్ (అవెంజర్స్: ఎండ్ గేమ్, కమ్యూనిటీ)చే మోడరేట్ చేయబడిన ఒక సజీవ, అంతర్ దృష్టి కలిగిన సంభాషణ కోసం డజనుకు పైగా నటీనటులను కలిశారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి



కంచిలి, జూలై 27 ప్రభాతవార్త :

పర్యావరణం పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని జాడపూడి మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిలక చిన్నబాబు అన్నారు. శనివారం ఆయన స్వగ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బృందంతో కలిసి మొక్కలు నాటారు. కాలుష్య నివారణకి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్క నాటాలన్నారు. అలాగే సోమవారం పాఠశాలలో జరుగుతున్న పౌష్టికాహారోత్సవానికి ఆరోజే ఖర్చు మొత్తం భరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిలక నీలాంబరం, పిలక కూర్మారావు, బోయినశెట్టి జగన్, నాయకులు గేదెల జగ్గారావు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి : ఎస్‌డిపిఓ



ఆముదాలవలస, జూలై 27 ప్రభాతవార్త :

ఆముదాలవలస పోలీస్‌స్టేషన్ సర్కిల్ పరిధిలో రికార్డులను పక్కాగా ఉండాలని శ్రీకాకుళం ఎస్డీపీఓ వై.శృతి అన్నారు. శుక్రవారం ఆముదాలవలస పోలీస్‌స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆముదాలవలసలో రైల్వేస్టేషన్ ఉండడం వల్ల భద్రతపై నిఘా పెంచాలని సూచించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేసి అనుమానతులపై నిఘా పెంచాలని అన్నారు. ఖైనీ, గుట్కా, మాదక ద్రవ్యాలపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ దినాకర్ యాదవ్, ఎస్సై కె.వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో అమ్మ వనం కార్యక్రమం

సంతకవిటి, జూలై 27 ప్రభాతవార్త :



మండలంలో కొండగూడెం, కృష్ణవలస, శ్రీహరి నాయుడుపేట, సంతకవిటి తదితర పాఠశాలల్లో ప్రభుత్వం చేపట్టిన అమ్మ వనం కార్యక్రమంలో భాగంగా 6వ రోజు నేరేడు, అశోక, సపోటా, సీతాఫలం తదితర మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థితో టీం ఏర్పాటు చేసి ఆ మొక్కకి ముగ్గురు విద్యార్థుల చొప్పున వాటి రక్షణ బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, సహోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫామ్ ఆయిల్ సాగు చేస్తే అధిక దిగుబడి

- ఉద్యానవన శాఖాధికారి సునీత



కోటబొమ్మాళి, జూలై 27 ప్రభాతవార్త :

ప్రస్తుత పరిస్థితిలో ఏ పంట సాగు చేయాలన్నా అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టిన తగిన ప్రతిఫలం లభించడం లేదని అందుకే రైతులు ముందుకు వచ్చి ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తే పంటకు అధిక దిగుబడి, అధిక లాభంతో పాటు ఈ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసుందని ఉద్యానవన శాఖాధికారి కె.సునీత తెలిపారు. శనివారం మండలంలో గల నీలంపేట గ్రామంలో మెగా ప్లాంటేషన్ మేళాను స్థానిక రైతు రొక్కం తులసీదాస్ క్షేత్రంలో రైతులు చిట్టి సింహాచలం, బి.రమేష్, పి.గోవిందరావు, ఎం.శ్రీను, టి.గిరి గ్రామస్తులతో కలిసి ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ మేళా కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆయిల్ ఫామ్ పంట యొక్క ప్రాముఖ్యత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉద్యానవనశాఖ ఆయిల్‌ఫామ్ సాగు నిమిత్తం అందిస్తున్న పథకములను వివరించారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే విధానం, వచ్చే దిగుబడి, సాగు విధానం మరియు మార్కెటింగ్ విధానం వివరిస్తూ అంతర్ పంటలుగా కూరగాయలు, కోకో వేసు కోవడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. అలాగే అర్హత గల చిన్న, సన్నకారు రైతులకు ఎకరానికి మూడు సంవత్సరాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా కూలి ఖర్చులు, సాగు చేసే ఖర్చులను మూడు సంవత్సరాల్లో రాయితీని పొందవచ్చునని తెలిపారు. ఆసక్తిగల రైతులు తమ సమీపంలో రైతు సేవా కేంద్రంలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణాధికారి జి.సంధ్య, శాంతి ఇండస్ట్రీస్ సిబ్బంది, ఎన్‌శ్రీనివాసరావు, జనార్ధనరావు, సచివాలయ సిబ్బంది కళ్యాణి, శశికుమార్ పాల్గొన్నారు.

## డీలర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన డీలర్లు

సంతబొమ్మాళి, జూలై 27 ప్రభాతవార్త :



ఇటీవల మృతి చెందిన మండలంలోని ఆకాశ లక్కవరం డీలర్ సింహాచలం కుటుంబానికి పలువురు డీలర్లు శనివారం ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన డీలర్లు మృతి చెందిన డీలర్ కుటుంబానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. ఈమేరకు సేకరించిన 62300 రూపాయలు పలువురు డీలర్లు బాధిత కుటుంబ సభ్యులకు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరింగి రామారావు, కొండాల చిట్టయ్య, పి.వి.రమణ, బుడ్డుపు దాలయ్యరెడ్డి, భోగి రాజు, ఊట్ల లక్ష్మి, తంగి అన్నపూర్ణ, ఎస్.రామారావు, యు.శ్రీరాములు, అలాగే కోటబొమ్మాళి మండలం డి.రామారావు, పి.అప్పారావు, వై.వెంకటరావు, కె.వెంకటరమణ, డి.చిన్నారావు, కె.రాజన్న, సిహెచ్.గౌరినాయుడు పాల్గొన్నారు.

## అతిపెద్ద డ్రైడేగా అమెజాన్ ప్రైమ్‌డే 2024

అరసవిల్లి, జూలై 24 ప్రభాతవార్త :

ప్రైమ్‌డే 2024 ఇంతకు ముందు లేనంత అతిపెద్ద ప్రైమ్‌డే షాపింగ్ కార్యక్రమం అని అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఇంతకు ముందు జరిగిన ప్రైమ్‌డే కార్యక్రమం కంటే అత్యధిక సంఖ్యలో ఉత్పత్తులు విక్రయించబడ్డాయి మరియు రికార్డ్ స్థాయిలో సేల్స్ జరిగాయి. ప్రైమ్‌డేకి దారి తీసిన రెండున్నర వారాల్లో అత్యధికంగా ప్రైమ్ సభ్యత్వం సైన్‌అప్స్‌ను నమోదు చేసింది. ప్రైమ్ సభ్యులు ఇంతకు ముందు ప్రైమ్ షాపింగ్ కార్యక్రమం కంటే ఎక్కువగా వస్తువులను కొనుగోలు చేశారు మరియు మేము అత్యధిక సంఖ్యలో అదే రోజు డెలివరీలను నమోదు చేశాము. భారతదేశం వ్యాప్తంగా ఉన్న ప్రైమ్ సభ్యులు షూస్, దుస్తులు, స్మార్ట్ ఫోన్లు, టాప్ లోడ్ వాషింగ్ మెషిన్లు, పెట్ ఆహారాలు, కిరాణా సరుకులు మొదలైన క్లాస్ కేటగిరి ఉత్పత్తుల కోసం షాపింగ్ చేశారు. ఆసక్తికరంగా 3 ప్రైమ్ సబ్యులలో 2 నాన్ మెట్రో పట్టణాల నుంచి షాపింగ్ చేశారు.

## వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త పాటించాలి



- జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి

ఆముదాలవలస, జూలై 27 ప్రభాతవార్త :

విద్యార్థులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలు పాటించక పోవడం వల్ల చాలా మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. హెల్మెట్ బరువుగా భావించవద్దని బాధ్యతగా భావించాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ సీపాన గోవిందరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కింతలి త్రినాధరావు, తమ్మినేని అన్నమనాయుడు, సనపల ప్రసాదరావు, బొడ్డేపల్లి మోహనరావు, హెచ్.అచ్చంనాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే లోకం మాధవి

పూసపాటిరేగ, జూలై 27 ప్రభాతవార్త :

విద్యార్థులు ప్రజారోగ్యమే తమ ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని ఎస్‌ఎంఎస్ పరిశ్రమ వ్యర్థ జలాలను వర్షపునీటితో కలిసి వదిలేస్తున్నారని గోవిందపురం రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వ్యర్థ జలాలు వల్ల పంట కాలువల్లో ఉన్న మొక్కలు చచ్చిపోవడం చూసి ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే కాలుష్య నియంత్రణ అధికారులకు ఫోన్ చేసి పంట కాలువలో పరిశ్రమల వ్యర్థాలలు వదిలేస్తున్నారని మీరు పరిశీలించాలని తెలిపారు. దీంతో ఆమె స్పందించి సముద్రంలోకి పంపుతున్నారో, పంట కాలువ ద్వారా వ్యర్థ జలాలతో కొణతాలు చెరువు నిండిపోయిందని ఉప సర్పంచ్ బాలా అప్పలరాజు, రైతులు తెలిపారు. ఈ నీటితో సాగు చేయడం వల్ల పంటంతా కాలుష్యంగా మారిపోయిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాంతమంతా గాలీ, నీరు కాలుష్యమైపోయిందన్నారు. సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని ఈ సందర్భంగా ఆమె రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం సర్పంచ్ బాలా రామలక్ష్మి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి శివ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావొద్దు

ఇచ్ఛాపురం, జూలై 27 ప్రభాతవార్త :



మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావద్దని జూనియర్ సివిల్ జడ్జి పి.హరీష్‌కుమార్ అన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, ఓరింటేషన్ తరగతులు నిర్వహించారు. ప్రముఖ వైద్యురాలు వాణి మాదక ద్రవ్యాలపట్ల జరిగే నష్టాలను వివరించారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు, డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్యరెడ్డి, ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, గిన్ని సీతయ్యరెడ్డి, నారాయణరావు, ఎస్‌ఎల్‌నారాయణ, జగ్గారావురెడ్డి, ప్రహల్లాద్‌రెడ్డి, బైరాగిరెడ్డి, సత్యనారాయణ పాడి, నాగరాజుపాత్రో, రంగారావు, మనోజ్‌కుమార్ సామంతో, ప్రేమలత దేవి, ప్రసాద్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిద్దాం




కంచిలి, జూలై 27 ప్రభాతవార్త :

మొక్కతోనే మనుగడ సాధ్యమని, భావితరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా ఒక మొక్క నాటి తనతో పాటుగా మొక్క ఆరోగ్యవంతంగా పెరిగేటట్లు చర్యలు చేపట్టాలని సోంపేట మండలం బారువ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ దుద్ది శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంద మొక్కలను అందజేస్తూ కొన్ని మొక్కలను కళాశాల ఆవరణలో నాటి ప్రతి మొక్కను కొంత మంది విద్యార్థులకు దత్తత తీసుకునేలా చర్యలు చేపట్టి తమతో పాటుగా మొక్క ఆరోగ్యంగా పెరిగేటట్లు బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ దిద్ది శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కల ఆవశ్యకత భావితరాలకు వాటి ప్రయోజనాలు తమ తమ గ్రామాల్లో ప్రజలకు తెలియజేసి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి అవి ఆరోగ్యవంతంగా పెరిగేటట్లు ప్రజలను చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ సేవ ఫౌండేషన్ సభ్యులతో పాటు డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రామారావు, వైస్ ప్రిన్సిపాల్ పి.రామకృష్ణ, అధ్యాపక సిబ్బంది కె.హేమసుందర్, టి.రాజేంద్రప్రసాద్, పి.స్నేహలత, టి.నీలకంటం, ఎస్.వెంకట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలపై అవగాహన కార్యక్రమం



ఆముదాలవలస, జూలై 27 ప్రభాతవార్త :

మానవ విలువలతో కూడిన విద్యాబోధన అభ్యసనం నేటి విద్యార్థులకు అత్యంత ఆవశ్యకమైనదని వ్యక్తిత్వ వికాస నిపుణులు రాజాం పాఠశాల ఆంగ్లభాష ఉపాధ్యాయులు కొల్లి సాయి మురళి అన్నారు. నైతికత పెంపొందించే నీతి కథలు విద్యార్థుల మనసును ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు అధ్యక్షతన ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కొల్లి సాయి మురళి నిజాయితీ, మానవ విలువలు అనే అంశంపై మాట్లాడారు. ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు మాట్లాడుతూ నిజాయితీ కలిగిన అధికారులు ఉద్యోగులు ఏ కార్యాలయంలో ఉన్నా వారు ప్రత్యేకమైన వ్యక్తులుగా గుర్తింపు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాజేష్ సాహు అధ్యాపకులు నాగేంద్ర, ఆకెళ్ల రామారావు, శ్రీనివాసరావు, సంగీత, విజయ వినోద్‌రాజు, విజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పాతపట్నం, జూలై 27 ప్రభాతవార్త :



ఎల్.ఎన్.పేట మండలంలోని కొమ్మువలస సర్పంచ్ రెడ్డి సీతారాం, రెడ్డి వాసుల తల్లి కాలం చేసినందున మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకులతో కలిసి కొమ్మువలసలోని వారి నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ముంగెన్నపాడు సర్పంచ్ యారబాటి గణపతిరావు భార్య అప్పమ్మ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎదుర్కొనే దమ్ములేక ఆర్థిక మూలాలను దెబ్బకొడుతున్నారు



చీపురుపల్లి, జూలై 27 ప్రభాతవార్త :

నన్ను దైర్యంగా ఎదురుపడి ఎదుర్కొనే దైర్యం లేక నా ప్రత్యర్థులైన వైసిపి నాయకులు నాకు పథకం ప్రకారం ద్రోహం చేస్తూ, నా ఆర్థిక మూలాల మీద దెబ్బకొడుతున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ విప్ గద్దేబాబూరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదుర్కొలేక చట్టానికి వ్యతిరేకంగా నా ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని గద్దెబాబూరావు అన్నారు. బాతు రెవెన్యూ గ్రామం వ్ద 1985లో వేలం పాట ద్వారా కొనుక్కున్న సుమారు 37 ఎకరాల భమిని కొనుగోలు చేసి నాటి నుంచి 37 సంవత్సరాలుగా తన అనుభవంలో ఉన్న భూమిని ప్రస్తుతం గాయాలుగా రికార్డుల్లో చూపిస్తూ తనను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని గద్దె అన్నారు. 2016 అప్పటి జిల్లా స్థాయి అధికారులు సర్వేలు జరిపి తన భూమిగా నిర్ధారించినప్పటికీ గత పాలకులు కావాలనే తన భూమిని 22ఏలో చేర్చాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా 1981-82 లో విజయనగరం సెంట్ర్ బ్యాంకు జరిపిన వేలం పాటల ద్వారా విజయనగరం ఎస్పీ నివాసం వద్ద గల గ్రీన్ ల్యాండ్ పార్క్, తాను కొనుగోలు చేసిన స్థలాన్ని ప్రస్తుతం రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా చూపిస్తున్న అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారని గద్దె అన్నారు. ఆ స్థలంలో చెరువే ఉంటే ఆ స్థలం గత రుణదాతలకు వేలం పాట ద్వారా సెంట్రల్ బ్యాంకు వారు ఇచ్చిన డబ్బులను తీసుకుని ఏ విధంగా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కేవలం నాపైన జరుగుతున్న కక్ష సాధింపులకు తగిన గుణపాఠం చెబుతానన్నారు. తనకు జరుగుతున్న అన్యాయాన్ని రికార్డులతో సహ సాక్ష్యాధారాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేష్, మంత్రి నారాయణ కలిసి త్వరలోనే తన గడు వినిపించి తగిన పరిష్కారం కోరనున్నట్లుల గద్దె తెలిపారు. తన భూములపై తప్పుడు రికార్డులు సృష్టించి వారిపై చర్యలు తీసుకోమని కోరనున్నట్లు గద్దె వివరించారు.

28-7pg10fV.qxd:28-7pg10fV.qxd 1/1/02 5:50 AM Page 1






పారిస్‌లో అట్టాహసంగా ఒలింపిక్స్ క్రీడలు ప్రారంభోత్స దృశ్యం

# ఒలింపిక్స్‌లో గురి తప్పిన తూటా

## పతక రేసు నుండి భారత్ జోడీ షూటర్లు ఔట్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో తొలి రోజు భారత్ షూటర్లకు శుభారంభం లంభించ లేదు. క్వాలిఫికేషన్ రౌండ్‌లోనే భారత్ షూటర్ జోడీలు విఫలం కావడంతో ఒలింపిక్స్ పతకాల రేస్ నుండి వైదొలగాల్సి వచ్చింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ విభాగాంలో పోటీపడే అర్హత సాధిస్తాయి. అయితే భారత్ షూటింగ్ జోడీలు ఈ అడ్డంకిని దాటలేకపోయారు. చైనా, కొరియా, కజకిస్థాన్, జర్మనీ టాప్ 4లో నిలిచాయి. ఈ నేపథ్యంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ మెడల్ ఈవెంట్ గోల్డ్ మెడల్ రౌండ్‌లో చైనా-కొరియా అమీతుమీ తేల్చుకోనుండగా, కాంస్య పతక పోరులో కజకిస్తాన్ జర్మనీతో



భారత్ షూటర్లు పూర్తిగా నిరాశపరిచారు. రమిత-అర్జున్ బబుతా, ఎలవెనిల్ వలరివన్-సందీప్ సింగ్ జోడీలు ఫైనల్స్‌కు వెళ్లడంలో విఫలమయ్యారు. ఫలితంగా ఈ ఈవెంట్లలో భారత్ పతక రేసు నుండి నిష్క్రమించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో రమిత-అర్జున్ బబుతా జోడీ ఓవరాల్‌గా 628.7 స్కోర్‌తో ఆరో స్థానంలో నిలిచింది. మరో జోడీ వలరివన్-సందీప్ సింగ్ ద్వయం 626.3 పాయింట్లతో 12వ స్థానానికి పడిపోయింది. దీంతో టాప్-4లో ఉన్నన వారు ఫైనల్‌కు అర్హత సాధిస్తారు. నిబంధనల ప్రకారం క్వాలిఫయింగ్ రౌండ్‌లో టాప్-4లో నిలిచిన నాలుగు జోడీలు మాత్రమే పసిడి, రజత, కాంస్య పతకాల కోసం తలపడనుంది. మరోపక్క 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ పురుషుల విభాగంలో సరబ్‌జోత్ సింగ్, అర్జున్ చీమాలు కూడా ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించా లేకపోయారు. ఒక్క పాయింట్ తేడాతో సరబ్‌జోత్ సింగ్ ఫైనల్‌కు క్వాలిఫై కాలేకపోయాడు. ఇక రోయింగ్ మెన్స్ సింగిల్ స్కల్స్ హీట్స్‌లో భారత్ అథ్లెట్ బాలరాజ్ పన్వర్ నాలుగో స్థానంలో నిలిచాడు. హీట్ 1లో అతడు 7:07.11 నిముషాల్లో రేసును కంప్లీట్ చేశాడు. దీంతో నాలుగో స్థానంలో ఉండటం వల్ల రెపిచేజెస్ రౌండ్‌కు చేరుకున్నాడు. అంటే సెమీ ఫైనల్ లేదా ఫైనల్‌కు వెళ్లేందుకు అతడికి మరో ఛాన్స్ దక్కింది.

# శుభ్‌మన్‌కు మళ్లీ ప్రమోషన్

## ఈ సారి బుమ్రాకు షాక్!

**ఢిల్లీ:** ప్రస్తుతం భారత్ జుట్టు శ్రీలంక పర్యటనలో ఉంది. దీని తర్వాత టీమిండియా బంగ్లాదేశ్‌కు టూర్ వెళ్లనుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిథి బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. అయితే ఈ సిరీస్‌కు ముందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఓ కీలక నిర్ణయం తీసుకుంటోంది. టెస్టు క్రికెట్‌లో టీమిండియా వైస్ కెప్టెన్‌గా స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను నియమించాలని క్రికెట్ బోర్డు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే టీ 20



లు, వన్డేల్లో భారత్ జట్టు వైస్ కెప్టెన్సీ పగ్గాలను గిల్‌కు క్రికెట్ బోర్డుకు ఇప్పటికే అప్పగించింది. అయితే ఆల్‌ఫార్మాట్లలో టీమిండియా వైస్ కెప్టెన్సీ బాధ్యతలను గిల్‌కు అప్పగించే దిశగా భారత్ క్రికెట్ బోరుడ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే టెస్టుల్లో భారత్ వైస్ కెప్టెన్‌గా ఉన్న స్పీడ్ స్టార్ జస్ప్రీత్ బుమ్రాను తప్పించి, గిల్‌ను రోహిత్ శర్మ డిప్యూటీగా నియమించాలని బోర్డు నిర్ణయించినట్లు సమాచారం. ఇక శ్రీలంకతో టీ 20 సిరీస్ నుండి భారత్ వైట్‌బాల్ వైస్ కెప్టెన్‌గా గిల్ ప్రయాణం శనివారం మొదలైంది. స్టార్ ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యాపై వేటు వేసి మరీ వైఎస్ కెప్టెన్సీ బాధ్యతలను క్రికెట్ బోర్డు శుభ్‌మన్‌కు అప్పగించింది. ఇక కెప్టెన్‌గా కూడా గిల్ ఆకట్టు కున్నాడు. అతడి సారథ్యంలోనే జింబాబ్వేతో టీ 20 సిరీస్‌ను భారత్ 4-1తో సొంతం చేసుకుంది. కాగా శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్‌కు సారథ్యం వహిస్తున్నాడు.



# భారత్, శ్రీలంక మధ్య బిగ్ ఫైట్

## నేడే ఆసియా కప్ తుది పోరు

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024 ముగింపు దశకు చేరుకుంది. ఈ నెల 28వ తేదీ ఆదివారం భారత్, శ్రీలంక మధ్య తుది పోరు జరగనుంది. భారత్, పాకిస్థాన్ మహిళా జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ ఉంటుందని భావించినా, అనూహ్యంగా శ్రీలంక తెరపైకి వచ్చింది. పాకిస్థాన్‌తో ఉత్కంఠ భరితంగా జరిగిన సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లో సొంత గడ్డ మీద శ్రీలంక 3 వికెట్ల తేడాతో నెగ్గింది. పాకిస్థాన్ నిర్దేశించిన 141 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక 19.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లంక విజయంలో కెప్టెన్ చమరీ ఆటపట్టు 63 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి విజయంలో ప్రధానపాత్ర పోషించింది. మరోవైపు పాక్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగనచేయడంతో లక్ష్య ఛేదనలో శ్రీలంక తొలుత తడబడింది. దీని నుండి కోలుకోవడంతో మ్యాచ్ చివరి ఓవర్‌కు చేరింది. ఫలితంగా ఒక బంతి ఉండగానే శ్రీలంక అనూహ్యంగా విజయం సాధించింది. గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఇప్పుడు మహిళల ఆసియా కప్‌లో భారత్ శ్రీలంకతో టైటిల్ పోరులో తలపడనుంది.

# ఇంగ్లండ్ చివరి టెస్టులో రాణించిన వెస్టిండీస్

## 282 పరుగులతో ఆలౌట్



**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరుగుతునన చివరిదైన మూడో టెస్టులో వెస్టిండీస్ బ్యాటర్లు అర్ధ సెంచరీలతో ఆదుకున్నారు. విండీస్ బ్యాటర్లు బ్రాత్‌వైట్ 61 పరుగులు, 8 ఫోర్లు, హోల్డర్ 59 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో అర్థ సెంచరీలతో ఆదుకున్నారు. దీంతో శనివారం టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన కరీబియన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 75.1 ఓవర్లలో 282 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. మిడిలార్డర్‌లో జోషువా సిల్వా 49 పరుగులు, 3 ఫోర్లుతో రాణించాడు. ఒక దశలో 76/1గా ఉన్న విండీస్ 115/5 స్కోరు వద్ద కష్టాల్లో పడింది. అనంతరం జోషువా, హోల్డర్లు ఆరో వికెట్‌కు 109 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దారు వోక్స్ (3/69) ఈ జోడీని విడగొట్టి విండీస్ పతనానికి శ్రీకారం చుట్టాడు. అట్కిన్సన్ (4/67) కీలకమైన వికెట్లు తీసి విండీస్ ఆట కట్టించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 38 పరుగులు చేసింది. కాగా మూడు టెస్టులు ఆడేందుకు వెస్టిండీస్ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ?ఇందులో భాగంగా తొలిరెండు టెస్టుల్లో ఆతిథ్య ఇంగ్లండ విజయ భేరి మోగించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో మూడో టెస్టులోనైనా గెలిచి క్లీన్ స్వీప్ గండం నుండి తప్పించుకోవాలని వెస్టిండీస్ పట్టుదలగా ఉంది. అందుకు అనుగుణంగా బర్మింగ్‌హాంలో అడుగులు వేస్తోంది.

# క్వాలిఫయర్స్‌లో మనూ అదుర్స్

## సింగిల్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లిన షూటర్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అందరూ ఆదిలోనే వెనక్కి తిరగ్గా, ఎట్టకేలకు ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో ఒకరు ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. భారత్ షూటర్ మనూ బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంటలో క్వాలిఫయర్స్‌లో అద్భుతమైన ప్రదర్శతో అదరగొట్టి ఫైనల్‌కు అర్హత సాధించింది. 580.27 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు దూసుకెళ్లింది. దీంతో ఎయిర్ పిస్టల్ సింగిల్స్‌లో 20 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేరిన భారత్ షూటరూ మను రికార్డు సృష్టించింది. మనూ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆరు సిరీస్‌లకు సంబంధించి మొదటి సిరీస్‌లో 97 పాయింట్లు, రెండో సిరీస్‌లో 97 పాయింట్లు, మూడో సిరీస్‌లో 98 పాయింట్లు, నాల్గో సిరీస్‌లో 96 పాయింట్లు, ఐదో సిరీస్‌లో 96 పాయింట్లు, ఆరవ సిరీస్‌లో 96 పాయింట్లు సాధించింది. మొదటి మూడు సిరీస్‌లలో సాధించిన పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో చేరింది. అనంతరం అదే జోరు కొనసాగించిన మనూ మూడో స్థానం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో క్వాలిఫికేషన్ రౌండ్‌లో మను బాకర్ సాధించిన 27 బుల్‌సీలే అత్యధికం, ఇతర షూటర్లు ఈ స్థాయిలో బుల్‌సీలు సాధించ లేకపోవడం గమనార్హం. కాగా 2004 ఒలింపిక్స్‌లో ఇదే విభాగంలో సుమా శిరూర్ ఫైనల్‌కు చేరింది.

# గోల్డ్ బాండ్స్‌తో లాభాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 27:** భారతదేశంలో బంగారం వినియోగం తారాస్థాయిలో ఉంటుంది. ముఖ్యంగా ప్రపంచ దేశాలతో పోటీపడేలా భారత్‌లో బంగారం వినియోగం ఉంటుంది. ఇతర దేశాల్లో ఆభరణాల కింద తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి మార్గం గానే వినియోగిస్తూఉంటారు. కానీ భారతదేశంలో తరతరాలు ఆభరణాల బంగా రం వినియోగం మాత్రమే అధికంగాఉంది. దీంతో కేంద్రప్రభుత్వం భౌతిక బంగారానికి ప్రత్యామ్నా యంగా పెట్టుబడి మార్గంగా ఉపయోగపడేలా సావరిన్ గోల్డ్ బాండ్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ బాండ్స్ బంగారం ధర ఆధారంగా కొనుగో లు చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ బాండ్స్ కొనుగోలు చేస్తే వార్షిక రాబడి వస్తుంది. అలాగే బంగారం ఆభరణాలు చేయించుకుంటే తరుగు, మజూరీ ఛార్జీలను కూడా ఆదా చేసుకోవచ్చు.



ఈ నేపథ్యంలో తక్కువ కాలంలో ఈ బాండ్లు అధిక ప్రజాదరణ పొందా యి. అయితే కేంద్ర బడ్జెట్ ప్రభా వంతో బంగారం ధర 10 గ్రాము లకు దాదాపు మూడు వేలు తగ్గిం ది. అయితే ఈబాండ్లు కొనుగోలు చేసిన వారికి ధర తగ్గడం వల్ల నష్టం లేదని నిపుణులు చెబుతు న్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌జిబిల వల్ల వచ్చే రాబడితోపాటు ప్రయోజనాలను తెలుసుకుందాం. ఎస్‌జిబికి సంబంధించిన యూనిట్ ఒకగ్రాము బంగారాన్ని సూచిస్తుంది. అలాగే ఇవి పెట్టుబడిదారులకు అంతర్లీన బంగారం విలువపై ఆదాయాన్ని పొందే అవకాశాన్ని అందిస్తాయి. ఎస్‌జిబిలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. అలాగే పెట్టుబడిదారులకుజారీచేసిన బాండ్ ముఖ విలువలో 2.5శాతం వడ్డీ ఆదా యాన్ని అందిస్తాయి. అందువల్ల భౌతిక బంగారంపై పెట్టుబడితో పోలిస్తే ఎస్‌జిబిలు మెరుగైన లాభాన్ని అందిస్తాయి. ఈ నేపథ్యంలో 10గ్రాముల ఫిజికల్ గోల్డ్ రాబడితో 10యూనిట్ల ఎస్‌జిబిల కొనుగోలుతో వచ్చే లాభనష్టాలను పరిగణలోకి తీసుకుంటూ నాలుగేళ్ల క్రితం పది గ్రాముల బంగారం విలువ జిఎస్‌టితో కలిపి రూ.56,450గా ఉంది. మనం అప్పుడు బంగారం ధరను ఇప్పటి ధరను పోలిస్తే ప్రస్తుతం బంగారం ధర రూ.75,280గా ఉంది. అంటే నాలుగేళ్లలో రూ.18,830 రాబడిని అందించింది. ఇక బాండ్ల విషయానికి వస్తే బంగారం ధర పెరుగుదలకు అనుగుణంగా రాబడిని అందించినా బంగారం పెట్టుబడిపై పెట్టుబడిదారులకు 2.5శాతం సొమ్ము వడ్డీగా లభించింది.

# ఆగస్టు 1న ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ!

**ముంబై, జులై 27:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 1న ఇది ఐపిఒకు వచ్చేందుకు సిద్ధమైందని తెలుస్తోంది. ఈ ఇష్యూ ఆగస్టు 2 నుంచి ఆగస్టు 6వరకు పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే అవకాశం ఉందని, అలాగే మార్కెట్లో లిస్టింగ్ ఆగస్టు 9న జరగవచ్చని సంబంధిత వర్గాల వారు తెలిపారు. అయితే ఈ విషయంపై ఓలా ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు రావాలని విస్తృతంగా ఎదురుచూస్తుంది. దీని కోసం తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ని డిసెంబర్ 22, 2023న మార్కెట్ రెగ్యులేటర్ సెబీకి దాఖలు చేసింది. అప్పటి నుంచి వివిధ కారణాలతో ఐపిఒ వాయిదా పడుతూ రాగా, తాజాగా ఆగస్టు 1న వస్తుందని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేశాయి. ఈఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది. ఐపిఒ ద్వారా మొత్తం రూ.7,250 కోట్లు సమీకరించాలని ఓలా ఎలక్ట్రిక్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. కొత్త షేర్ల జారీ ద్వారా రూ.5,500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 9.52 కోట్ల షేర్లను విక్రయించనుంది. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్ 47.3 మిలియన్ షేర్లను, సంస్థ ప్రారంభంలో పెట్టుబడులు పెట్టిన ఆల్ఫైన్, మ్యాట్రిక్స్ 47.89 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారావచ్చిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, పరిశోధన-అభివృద్ధి సహా కంపెనీ విస్తరణ, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు.




# విజయ్ మాల్యాకు సెబి కఠిన ఆంక్షలు

**ముంబై, జులై 27:** ప్రస్తుతం పరారీలో ఉన్న బిలియనీర్ విజయ్ మాల్యాపై భారత స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి కఠిన చర్యలు తీసుకుంది. ఆయన దేశాన్ని విడిచిపెట్టిన దాదాపు 8యేళ్ల తర్వాత ప్రస్తుత చర్యలు వచ్చాయి. తాజా ఆంక్షల ప్రకారం విజయ్ మాల్యా తప్పుడు లావాదేవీలకు పాల్పడినందుకు మూడేళ్లపాటు స్టాక్ మార్కెట్లలో ఎటువంటి లావాదేవీలు చేయకుండా నిషేధం విధించినట్లు సెబి స్పష్టమైన ఆదేశాలు జారీచేసిం ది. విదేశీ సంస్థలు, బ్యాంకుల ద్వారా అక్రమ లావాదేవీలు జరిపి లాభాలు ఆర్జించడం ద్వారా విజయ్ మాల్యా తన కంపెనీల షేర్ల ధరలను పెంచా రని సెబి పేర్కొంది.

మాల్యాపై నిషేధం విధించడంతో పాటు భారతదేశం లోని షేర్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో విజయ్ మాల్యా వాటాలను సెబి స్తంభింపచేసింది. దీనికి తోడు ఇప్పుడు మాల్యా దేశంలోని ఏ లిస్టెడ్ భారతీయ కంపెనీకి డైరెక్టర్‌గా చేరటం కుదరదని సెబి నిషేధించింది. సెబి నిబంధనల ప్రకారం భారత దేశం వెలుపల నివాసం ఉన్న వ్యక్తులు మాత్రమే ఎఫ్ఐఐ ద్వారా భారత మార్కెట్లో పెట్టుబడి పెట్టవచ్చు. అయితే విజయ్ మాల్యా ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు సెబి గుర్తించింది. విజయ్ మాల్యా రిజిస్టర్డ్ సంస్థల ద్వారా తన పేరు, గుర్తింపును దాచిపెట్టి విదేశీ సంస్థాగత పెట్టుబడులను దుర్వినియోగం చేశారని సెబి తన విచారణలో గుర్తించింది. జనవరి 2006 నుంచి డిసెంబర్ 2008 వరకు మాల్యా మోస పూరిత లావాదేవీల ద్వారా 5.7 మిలియన్ డాలర్లు సంపాదించి నట్లు సెబి తన దర్యాప్తులో కనుగొంది. దేశంలో కింగ్‌ఫిషర్ బీర్ల తయారీ కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్‌లో 68యేళ్ల విజయ్ మాల్యాకు 8.1శాతం వాటాను కలిగి ఉన్నారు. అలాగే స్మిర్నాఫ్ వోడ్కా తయారీ సంస్థ యునైటెడ్ స్పిరిట్స్‌లో 0.01శాతం వాటాను కలిగి ఉంది.

విజయ్ మాల్యా బ్యాంకులకు దాదాపు రూ.9వేల కోట్లు బకాయిపడగా వీటిని చెల్లించకుండా 2016 మార్చిలో దేశం విడిచి యూకే వెళ్లిపోయారు. ప్రస్తుతం రూ.180 కోట్ల రుణ ఎగవేత కేసులో విజయ్ మాల్యాపై ప్రత్యేక సిబిఐ కోర్టు జులై 1న నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసిందని తెలిసింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.